RNI/APTEL/2017/77041

# హ్యూమన్ రైట్స్

## మానవ హక్కుల పరిరక్షణ (మాస పత్రిక)

సంపుటి:1 సంచిక : 6 జూలై 2019 ఎడిటర్ : తాళ్ళూరి ప్రసన్న కుమార్ పేజీలు : 36 వెల : 10/-




- రేపిస్టులకు మరణ దండన సరికాదు
- మానవహక్కుల కమిషన్ ఏర్పాటుచేయాలి
- బిగ్ బాస్ 'షో' అనేది ఒక రియాల్టి అండ్ గేమ్ షో
- మానవ హక్కుల కోర్టులంటే ఏమిటి..? ఎలా ఏర్పడతాయి...?
- మహిళలపైనా గృహ హింస కేసు పెట్టచ్చు
- పంచ్ డైలాగులు మీ పిల్లల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తుందా...?
- మానవ హక్కుల కమీషన్ విచారణ పద్ధతి పిర్యాదుల గురించి విచారణ

# HUMAN RIGHTS PROTECTION COUNCIL OF INDIA

website : www.hrpc of india.org
E.mail : hrpcof india@gmail.com
Toll Free for information : 9505554666

**సంస్థ కార్యక్రమాలు :**

1.Human Rights Education 2.Blood Donation Programme
3.Orphan Home 4.H.R.Awareness Programme 5.Medical Camps
6.Human Rights Issues 7.Legal support 8. Family council center






సంపాదకీయం

# రేపిస్టులకు మరణ దండన సరికాదు



అంతేకాకుండా చట్టాలను కఠినంగా అమలుచేయాలి. పౌరులలో చట్టాలపై పూర్తి అవగాహన కల్పించినప్పుడు మరణశిక్షలు వేసే అవకాశం ఉండదు. ఆ పరిస్థితి లేనప్పుడు,చట్టాలను సరిగా అమలుచేసే అధికారం ప్రభుత్వం అధికారులకు ఇవ్వలేనప్పుడు,అధికార దుర్వినియోగం,లంచగొండితనం అధికమైనప్పుడు, రాజకీయ ఒత్తిడులకు అధికారులు లొంగి ఉన్నప్పుడు మాత్రమే మరణశిక్షలకు తావు ఉంటుంది. అలాకాని పక్షంలో భారతదేశ రాజ్యాంగం, భారతదేశ చట్టాలకు విలువెక్కడుంటుంది..? ప్రపంచంలో గొప్ప రాజ్యాంగం ఉందని డప్పుకొట్టుకొని చెప్పుకుంటున్నమనం దానిని అమలుచేసే విషయంలో వైఫల్యం చెందినట్లు ప్రపంచం గుర్తిస్తే ప్రపంచం ముక్కున వేలు వేసుకుంటుంది. గొప్ప గొప్ప నాయకులు అని పేరు తెచ్చుకోవడంలో చూపిన బాధ్యత చట్టాల అమలుకు సపోర్ట్‌చేసి పోలీసు వ్యవస్థను దాని అధికారాలను పటిష్టపరచి చట్టాల అమలులో పోలీసు వ్యవస్థకు అధికార స్వతంత్ర్యం ఇస్తే మరణశిక్షలు వేసే పరిస్థితి ఉంటుందా..? నిజానికి మరణశిక్ష అనేది శాశ్వత పరిష్కారం కానేకాదు. కొత్త చట్టం చేసి, ప్రభుత్వంలో భాగమైన యున్న రాజకీయనాయకులు, అధికారులు అదే తప్పు చేస్తే వారికి ఆ చట్టం అమలౌతుందా..? ఎవరికీ చట్టాలు. చట్టాల అమలులో పారదర్శకత ఏది..? 120కోట్ల ప్రజానీకానికి ఆ చట్టం అమలు విషయంలో ఎంతమందికి అవగాహన కలిగిఉంటుంది...? మరణశిక్షకు బదులు రేపిస్టు జీవితకాలం మగాడిగా ఉండకుండా చేస్తే సరిపోతుంది కదా...?మానభంగం చేసిన ప్రతీ ఒక్కరికి ఇదే శిక్షవిధిస్తే ఎవడు మానభంగం చేస్తాడు..? ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం అవసరమా...? ఒక రేపిస్టు తన మగతనాన్ని తీసేయ్యడం వల్ల అది ఎంత మందిని ప్రభావితం చెయ్యగలుగుతుంది...?అతను జీవించిన కాలంలో ఎంతమందిని ప్రభావితం చేయగలగుతాడు..ఊహించగలమా ? కాలం గడిచే కొలది అతనిలో ఉద్రేకమే లేనప్పుడు,సృష్టి ధర్మమునకు అతను పనిచేయనప్పుడు ఎంతమందికి అతను మాదిరిగా నిలిచిపోగలుగుతాడో ఒక్కసారి ఆలోచిస్తే మరణశిక్ష అమలుకు ప్రభుత్వం ఖచ్చితంగా యుటర్న్ తీసుకోవలసిందే..! భారతదేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ఒకవ్యక్తిపై ఒక కుటుంబమే ఆధారపడి ఉంటుంది కదా...? ఒకవ్యక్తి తన బలహీనతలో,తెలియని స్థితిలో చేసిన తప్పిదమును తాను తెలుసుకొనేలా చెయ్యడానికి మించిన శిక్ష ప్రపంచంలో ఎక్కడ ఉండదేమో....? మానవత్వానికి విలువనిచ్చే భారతదేశంలోనే,మానవహక్కులను కాపాడే ప్రపంచ దేశాలలో 3వ మానవతా దృక్పథం కలిగిన దేశంగా పేరు తెచ్చుకున్న మన దేశంలోనే ఇలాంటి కఠిన శిక్షలు ఉంటే ప్రపంచానికి మనమేం సందేశాన్ని ప్రజలకు ఇస్తున్నామనేది 1000డాలర్ల ప్రశ్న..?తప్పుకు శిక్ష మరణమైతే, రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలు పనిచేయలేనప్పుడు కోర్టులెందుకు...? న్యాయస్థానాలు ఎందుకు..?మానవత్వంమనేది భారతదేశంలో చచ్చిపోయినప్పుడు మాత్రమే మరణశిక్ష అమలు కావాలి. ఉదా:- దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయంలో యాసిడ్ దాడి చేసారనే నేపంతో 5గురు యువకులను నిర్ధాక్షిణ్యంగా చంపేసారు...? తల్లితండ్రుల ఉసురు, వారి కుటుంబాలు వీధిని పడటం....?సరే దానివల్ల తర్వాత యాసిడ్ దాడులు జరగలేదా..? నిర్భయ చట్టాలు తీసుకొనివచ్చి జైల్లో పెట్టారు...? నిర్భయ చట్టాలు పేదలకు అమలౌతున్నాయా...? నిర్భయ చట్టం వచ్చిన దగ్గరనుండి ఇప్పటి వరకు ఎన్ని వేల కేసులు నమోదు కాబడ్డాయి...? ఎందుకు కాబడలేదు...? ఎంత మందికి శిక్షలు పడ్డాయి....?తెలిసినవి ఎన్ని...? లెక్కలోనికి రానివెన్ని...? చట్టాలు పెద్దవారికి చుట్టాలైపోయినంత వరకు ఎన్ని చట్టాలు వచ్చిన ప్రయోజనం ఏమిటి...? మానవహక్కులు ఎక్కడ ఉన్నాయి...?ఎవరు వాటిని అమలు చేస్తున్నారు...? చేయిస్తున్నారు..?చేయించిన,ప్రశ్నించిన వారిని వదిలిపెడతారా...?ఇలాంటి పరిస్థితులలో మరణశిక్షలు వేయుట ధర్మమా...?న్యాయమా..? మానభంగాలు ఆగిపోయాయా...?మరణశిక్షలు వేస్తే ఆగిపోతాయా..? చట్టాల అమలులో లోపాలు ఉన్నాయి. చట్టాలు అమలుచేసే అధికారులకు స్వాతంత్ర్యం లేకపోవడం,రాజకీయ ఒత్తిడుల కారణాలే దీనికి కారణం. మూలాలను గ్రహించి, తప్పిదాలను కప్పిపుచ్చుకోకుండా చట్టాలను అమలు చేసేటప్పుడు మానవత్వంతో ఆలోచించి దేశానికి మంచి పేరు తీసుకొనివచ్చేలా చర్యలు తీసుకుంటే ప్రజలకు మంచి సందేశాన్ని ఇవ్వచ్చు.

కాని మానవత్వాన్ని చంపేసే కార్యక్రమాలను చేసి దేశ ప్రతిష్టను దెబ్బతీసే చట్టాలు అమలుచేయకుండా ఉంటే బాగుంటుందని మానవత్వవాదుల ఆకాంక్ష.

ఎడిటర్,
**తాళ్ళూరి ప్రసన్న కుమార్**
B.Com., B.L., MLisc., PGWMMT., PGDY.,
Cell : 88866 14444

# త్రివర్ణ పతాకం అధికారిక ఆమోదం




కాకినాడ, హ్యూమన్ రైట్స్,జూలై :గాంధీజీ అభిప్రాయాన్ననుసరించి విజయవాడలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశాల సమయంలో ఆంధ్రుడు పింగళి వెంకయ్య ఒక పతాకాన్ని రూపొందించి ఆయనకు సమర్పించారు. ఆ జెండాలో ఎరుపు,ఆకుపచ్చ, చరఖా ఉన్నాయి. గాంధీజీ సూచనల ననుసరించి తెలుపు రంగును చేర్చి,నాటి నుంచి కాంగ్రెస్ సమావేశాల్లో జెండాను ఎగురవేసే వారు. 22-7-1947న రాజ్యాంగ సభ స్వతంత్ర భారత జాతీయ పతాకగా త్రివర్ణ పతాకాన్ని ఆమోదించింది. తీర్మానంలో పతాకాన్ని గురించి ఈ క్రింది అంశాలు పేర్కొనబడినాయి. జాతీయ పతాకంలో తెలుపు, కాషాయం,ఆకుపచ్చ సమాన నిష్పత్తిలో ఉండాలి. తెలుపు రంగు మధ్యలో చరఖాను సూచించే విధంగా నీలిరంగులో ధర్మ చక్రముండాలి. ఈ చక్రంలో 22 ఆకులు(స్పోక్సు)ఉంటాయి.సారనాథ్‌లో గల చక్రం మాదిరి చక్రాన్ని తెలుపురంగు భాగంగా చిత్రించాలి. తెలుపు రంగు వెడల్పును బట్టి ధర్మచక్రం ఉండాలి. వెడల్పు,పొడవు 3:2నిష్పత్తిలో ఉండాలి.

**పింగళి వెంకయ్య జయంతి:-** (2-7-1878, 4-7-1963)స్వస్థలం కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రు,బొంబాయిలో సైనికుడిగా తర్ఫీదు పొందిన ఆఫ్రికా వెళ్ళారు. బోయరు యుద్ధంలో పాల్గొని తిరగి వస్తూ అరేబియా,ఆఫ్ఘనిస్తాన్‌లు పర్యటించారు. 1911-1919 మధ్య బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూగర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమో పొందారు.1924నుండి 1944 వరకు నెల్లూరు ఉండి మైకా గురించి పరిశోదనలు చేశారు.బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గూర్చి ' తల్లిరాయి'అనే పుస్తకం రాశారు.1916లో 'భారతదేశమునకు ఒక జాతీయ పతాకము' అనే గ్రంధాన్ని రచించారు. ఈ గ్రంధంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారు. 1921లో బెజవాడలో అఖిల భారత కాంగ్రెసు మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తును చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో అశోకచక్రం చేర్చబడింది. 13-4-1921నాటి 'యంగ్ ఇండియా'పత్రికలో గాంధీజీ పింగళి వెంకయ్యాగారిని ప్రత్యేకంగా ప్రశంసించారు.



**సిహెచ్ శ్రీనివాస్ విజయవాడ**


# లోన్లు తీసుకునే వ్యక్తులపై దాడి చేసే హక్కు బ్యాంకు రికవరి ఏజెంట్లకు లేదు :కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

1). రికవరీ ఏజెంట్లకు పోలీస్ వెరిఫికేషన్ ఉంటుంది.

2). హింసాత్మక ధోరణితో లోన్లు రికవరీ చేయరాదు.

3). లోన్ల రికవరీకి బ్యాంకులు బౌన్సర్లను నియమించుకోరాదు.


కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :బ్యాంకుల నుంచి ఏదైనా లోన్ తీసుకుని సరైన సమయంలో చెల్లించని వారికి రికవరీ ఏజెంట్లు చుక్కలు చూపిస్తుంటారు. పలు సందర్భాల్లో భౌతిక దాడులకు కూడా పాల్పడుతుంటారు. ఇదే అంశంపై కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ లోక్‌సభలో క్లారిటి ఇచ్చారు. కండపుష్టి కలిగినవారిని లోన్ల రికవరీకి నియమించుకోరాదని, నియనిబంధనలకు అనుగుణంగానే రికవరీ ఏజెంట్లను నియమించుకోవాలని చెప్పారు. ఇతర ఎంపిలు అడిగిన ప్రశ్నలకు ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానమిస్తూ రికవరీ ఏజెంట్లుగా నియమించుకునేవారికి పోలీస్ వెరిఫికేషన్ కూడా ఉంటుందని ఠాకూర్ చెప్పారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ రూపొందించిన ప్రక్రియను కూడా రికవరీ ఏజెంట్లు పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. రికవరీ ఏజెంట్లు చట్ట విరుద్ధంగా,అనాగరికంగా,హింసాత్మక ధోరణులతో రికవరీ చేయకూడదనే విషయాన్ని అన్ని బ్యాంకులకు ఆర్బీఐ స్పష్టంగా చెప్పిందని వెల్లడించారు. కండపుష్టి కలిగినవారు లోన్లు తీసుకునే వ్యక్తులపై దాడి చేసేందుకు ఎవరికీ హక్కులేదని స్పష్టంచేశారు.



# 'తెలుగు అకాడమీ స్థాపన'

కాకినాడ, హ్యూమన్ రైట్స్,జూలై: 6-8-1968 'తెలుగు అకాడమీ' పనిచేయుటం ప్రారంభించింది. తెలుగు భాషను , అధికార భాషగా అభివృద్ధి పరచటానికి సూచనలిచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జె.పి.యల్.గ్విన్ అధ్యక్షతన ఒక నిపుణల సంఘాన్ని ఏర్పరచింది. రాష్ట్ర భాషా సంస్థ నొకదానిని నెలకొల్పాలని ఈ నిపుణుల సంఘం సూచించింది. ఉన్నత విద్యాస్థాయిలో ప్రాంతీయ భాషలను బోధనా మాధ్యమాలుగా ప్రవేశపెట్టేందుకు ప్రాంతీయ భాషా సంస్థలను స్థాపించటానికి భారత ప్రభుత్వం ఒక ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వాలకు 1967లో అందించింది. ఈ నేపథ్యంలో తెలుగు అకాడమీ స్థాపించబడింది.పారిభాషిక పదకోశాలూ, నిఘంటువులు,మోనోగ్రాపులు, ఇంటర్,డిగ్రీ తరగతులకు పాఠ్యగ్రంధాలు, ఇతర గ్రంధాలు అన్నీ కలిపి వెయ్యికిపైగా గ్రంథాలను ఈ అకాడమీ ప్రచురించింది.

# నాటి ప్రతిపక్షనేత ఉద్ధేశ్యాన్ని గ్రహించని నేటి ప్రతిపక్షనేత



1. ప్రతిపక్షనేతను అంచనా వేయ్యడంలో వైఫల్యం..
2. విమర్శించడం,అణగత్రొక్కడమే ఎజెండా..
3. అధికార దుర్వినియోగంతో అబాసుపాలు..
4. ప్రజాధనం నీటిపాలు..

కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :నాటి ప్రతిపక్షనేత వై.ఎస్.జగన్ ఉద్ధేశ్యాన్ని, ఆయన మాటలను గ్రహించక, అర్ధంచేసుకోక కేవలం విమర్శించడం,అణగత్రోక్కడమే ఎజెండాగా గత ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడి అబాసుపాలైంది. అవ్వడమే కాక ప్రజాధనం నీటిపాలు చేసిందని క్రొత్త ప్రభుత్వం ఆరోపిస్తుంది. దీనికి కారణం ఒక్కటే నేటి ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రతిపక్షనేత మాట్లాడుతున్న ప్రతి అంశాన్ని పరిగణలోనికి తీసుకొకపోవడంలో, ప్రతిపక్షనాయకుని అంచనా వేయడంలో వైఫల్యమే ఈనాటి ప్రతిపక్షనేత అబాసుపాలుకు,ప్రజాధనం నీటిపాలు కారణం. ఒకవేళ అప్పుడే కనుక మంచిపాలన అందించేవిధంగా నాటి ప్రతిపక్షనేత మాటలను అంచనావేసి ఉండిఉంటే లేక కొంతైన మంచికోసం కృషిచేసి వుంటే ఈనాడు రాష్ట్రం మరియు ప్రతిపక్షం హోదాతో నిలబడగలిగేది. కలచేదిరింది.... రోజులు మారాయి, ఓడలు భళ్ళు అయ్యాయి. భళ్ళు ఓడలైనాయి ఇది లోక సామెతే కాని ఇది చరిత్ర సత్యం. అవకాశం ఉందని,అధికారం ఉందని ఎలా బడితే అలా ఏది చేసిన చెల్లుతుందని అనుకోవడం పొరపాటే. ఏది విత్తుతామో ఆ పంట కోస్తామన్నది జగమెరిగిన దైవికమైన సత్యం. ఇది ప్రతి ఒక్కరికి వర్తిస్తుంది. ఎవరైనా ఎప్పుడైన,ఎక్కడైన స్వార్ధంతో,పగతో,దేష్వంతో,పనిచేస్తే ఖచ్చితంగా తిరిగి వేరొక మార్గంలో దానిని అనుభవించకుండా తప్పించుకోలేమనేది జీవిత సత్యం. ఒకప్పుడు ఏదైనా కీడు చేస్తే అది ఊరు తిరిగివచ్చేది. కాని ఇప్పుడు కుంచం తిరిగివస్తుందట.కాబట్టి నీతి,న్యాయం,చట్టం అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకుంటే ఖచ్చితంగా చరిత్రలో మనకు ఒక స్ధానం తెచ్చిపెడుతుంది.

# సమాచార హక్కు మరియు ప్రజా సంస్ధల బాధ్యతలు

సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరపు 22వ చట్టం. సమాచార హక్కు:- ఈ చట్టంలోని నియమాల ప్రకారం పౌరులందరికి సమాచార హక్కు ఉంటుంది. దాదాపు 70దేశాల్లో సమాచార హక్కు చట్టాలున్నాయి. అందులో 27 దేశాల్లో సమాచార హక్కు ప్రాథమిక హక్కు. వాటి రాజ్యాంగాలలోనే సమాచార హక్కును పొందుపర్చారు. దాదాపు అన్ని రాజ్యాంగాలలో 'భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ'తోపాటే 'సమాచార స్వేచ్ఛ' కూడా చేర్చబడి ఉంటుంది. అయితే ఈ విషయం స్పష్టంగా వ్రాయబడి ఉంటుంది. ఉదా:- ఫిన్లాండ్ రాజ్యాంగంలోని 12వ సెక్షన్ ఇలా ఉంటుంది. "ప్రతి పౌరునికి భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉంటుంది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ అంటే ఏ ఆటంకం లేకుండా సమాచారం చెప్పే హక్కు, పంచుకొనే హక్కు తీసుకొనే హక్కు". భారత రాజ్యాంగంలోని 19వ అధికారణం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ప్రసాదించింది. కానీ 'సమాచారం తీసుకొనే హక్కు' అనే పదాలు స్పష్టంగా వ్రాయబడలేదు. దాంతో 55 సంవత్సరాలు మనం సమాచార హక్కును ఉపయోగించలేకపోయాము. నిజానికి అలా వ్రాసినా, వ్రాయకపోయినా ప్రపంచంలోని రాజ్యాంగాలలో "భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ"అంటే అర్ధం సమాచారం తీసుకొనే హక్కు అని కూడా భావించబడింది. దురదృష్టవశాత్తు నిరక్షరాస్యులైన ప్రజలు కాగితాలపై వ్రాయబడిన చట్టాలనే ఉపయోగించలేకపోయారు. ఇక వ్రాయని హక్కును ఇతర దేశాల, రాజ్యాంగాలతో పోల్చుకొని ఉపయోగించడం కలలోని మాట. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని "సమాచార హక్కు రాజ్యాంగం ఇచ్చిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలోని ముఖ్యమైన భాగం అని తెలిపింది.

**నరేళ్ల సుధాకర్ హైదరాబాద్**

# జనగణమన గేయం సృష్టికర్త రవీంద్రనాథ్ టాగూరు వర్ధంతి



కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :(7-5-1945, 7-8-1941)మొదటి నుంచీ ప్రకృతి ఆరాధకుడు. 15ఏళ్ళ వయస్సులోనే 'కవిగాథ' అనే రచన చేశాడు. 1913లో 'గీతాంజలి' అనే వీరి కవితా సంపుటికి నోబెల్ బహుమతి లభించింది. 1919లో జలియన్ వాలాబాగ్ దురంతానికి నిరసనగా బ్రిటిష్ వారు ఇచ్చిన 'సర్'బిరుదాన్ని త్యజించారు. నౌకాభంగం,గోరా మొదలైన నవలలను పోస్టాఫీసు,విసర్జన,చిత్రాంగద, చండాలిక మొదలైన నాటకాలను రచించారు. ఇంకా అనేక కావ్యాలను రచించారు. 'మై రెమినిసెన్సెస్' పేరుతో అత్మకథ రాసుకున్నారు. రవీంద్రుడు స్ధాపించిన శాంతినికేతన్ నేడు 'విశ్వభారతి యూనివర్శిటి'గా ప్రసిద్ధి పొందింది. గాంధీజీ వీరిని 'గురుదేవ్' అని సంబోధించారు. కలకత్తాలో కాంగ్రెస్ సభలో పాడేందుకు వీరిచే రచించబడిన 'జనగణమన' గేయం మన జాతీయగీతమైంది. 'విశ్వకవి'గాపేరుపొందిన టాగోల్ చిత్రకారుడు,కథకుడు,నవలాకారుడు,కళావిమర్శకుడు,విద్యావేత్త కూడా. తండ్రి దేవేంద్రనాథ్,తాత ద్వారకానాథ్ బ్రహ్మ సమాజంలో ప్రధాన పాత్ర పోషించారు.

# మగాళ్ళు...! మీ భార్యల విషయంలో జాగ్రత్త వహించండి....!



కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :మగాళ్ళు మీ భార్యల విషయంలో వారిని అర్ధంచేసుకొని వారిపట్ల ప్రేమతో వ్యవహరించండి. మన భారతదేశంలో స్త్రీని ఆరాధ్య దైవంగా ఎందుకు ఆరాధిస్తారో తెలుసా..? స్త్రీ నిజంగా దేవతే. ఆర్ధికపరమైన విషయంలో(కొంతమంది) తప్ప మిగిలిన కుటుంబ భాధ్యత,భారం వహించి అన్ని తనై భర్త, పిల్లలకు ఏ విషయంలో తక్కువ కాకుండా తన ఆనందాన్ని,తన కోర్కెలను చంపుకొని భర్త ఆనందం కోసం బ్రతుకుతుంది. ఒక కొవ్వొత్తులా తను వెలుగుతూ కరిగిపోతూ ఉంటుంది. అందుకే పెద్దలు అంటారు ఇంటికి దీపం ఇల్లాలు అని. మీరు చూపే ప్రేమవల్ల తన జీవితంలో ఎన్ని కష్టలు,ఒత్తుడులు ఎదురైన సమర్ధవంతంగా ఎదుర్కొని, సంతోషంగా భరించేస్తుంది. మీ కోసం అన్ని వదులుకోని సర్వస్వం తను మీకు అర్పించుకొని అన్ని మీరే అని మీపై ఆధారపడి మీ సంతోషమే తన సంతోషంగా జీవించే మీ భార్య కోసం ఖచ్చితంగా కొన్ని నిజాలు మీరు తెలుసుకోవాలి. ప్రతి పురుషుడు తను ఎంతో కష్టపడిపోతున్నానని అలసటగా ఉందని,పని ఒత్తిడి ఎక్కువైందని టెన్షగా ఉన్నానని చిరాకుపడి భార్యను కొట్టే మగాళ్ళు, తిట్టే మగాళ్ళు,బాధపెట్టే మగాళ్ళు ఎంతమంది లేరు...? నిజానికి భార్య చేసే పని ఏమిటి..?తను చేసే పనివల్ల తను ఎంత చిరాకు పడాలో తను చేసే పని గూర్చి తెలుసుకుంటే మీ భార్యముందు మీరు ఎంత అణిగిమణిగి ఉండాలో మీకు అర్ధం అవుతుంది. ఒకరోజు మీ భార్యను సర్వేచేసే ఒకాయన మీ ఇంటికి వచ్చి అడుగుతున్నాడు. మీరు వర్కింగ్ ఉమేనా..? లేదా హౌస్ వైఫా...?అని అప్పుడు మీ భార్య ఇలా చెప్తుంది....!హా.... నేను కేవలం హౌస్‌వైఫే కాని 24 గంటలు వర్క్ చేసే హౌస్ వైఫ్‌ని. అర్ధం కాలేదు ఎలా..? అనిఅడిగితే....! నాకున్న బాధ్యత.... నేను ఒక అమ్మని, అలానే నా భర్తకు మంచి భార్యని,నేను ఒక కుమార్తెని,నేను ఒక కోడలుని,నేను ఒక అల్లరాం గడియారాన్ని,నేను ఒక వంటామెని, నేను ఒక ఇంట్లో అంట్లుతోమే పని మనిషిని, నేను ఒక టీచర్‌ని,నేను ఒక అకౌంటెంట్‌ని, నేను ఒక గుమస్తాని, నేను ఒక వడ్డించే వేయిటర్‌ని,నేను ఒక ఆయాని,నేను ఒక నర్సుని, నేను ఒక గార్డనర్‌ని,నేను ఒక ఒక గూర్ఖని, నేను ఒక కౌన్సిలర్‌ని, నేను నా భర్తకి శయనభాగస్వామిని, అయినా చూడండి నాకు సి.ఎల్. లేదు, ఈ.ఎల్. లేదు, సండేలేదు శెలవు లేదు, పండుగ శెలవులేదు, అంతేకాదు నాకు జీతం లేదు. కాని ఎందుకో అందరూ అడుగుతారు ఇంట్లో కూర్చొని ఎం చేస్తావని...? ఫలానా ఆవిడ ఇలా పనిచేస్తుంది, ఫలానా ఆవిడా అక్కడ ఉద్యోగం చేస్తుంది, ఫలానా ఆవిడ వ్యాపారం చేస్తుంది అని, దయచేసి ఒకరిని మరొకరితో పోల్చకండి. అందరి ఆడవారి పరిస్థితులు ఒకేలా ఉండవు. వాషింగ్ మెషిన్,మిక్సీలు,వచ్చాక కూడా ఇంకేమి పని ఉంటుంది అంటారేమో....! మీ ఇంటి ఇల్లాలిని ఒక్కనెల రోజులు పుట్టింటికి పంపించి అదే వస్తువులతో మీ ఇల్లాలి పని ఒక్కసారి మీరు చేసి చూడండి. మీ వంటగది చెప్తుంది మీ గృహిణి (అమ్మ) చేతి పని,మీ పూజ గది చెప్తుంది మీ ఇల్లాలి చేతి పవిత్రత, మీ బాత్రూం,మీ వాకిలి చెప్తుంది, హౌస్ వైఫ్ వ్యాల్యూ ఏమిటో...!అని మేము చేసే పనికి జీతాలు,సన్మానాలు,సత్కారాలు,మేం కోరుకోవటం లేదు. మా పనిని గుర్తించకపోయినా పర్వలేదు,కాని తక్కువ చేసి మాత్రం చూడొద్దు. గుర్తుంచుకోండి. ఒక గృహిణి ఇంటిపని నుంచి పార్లమెంట్ మెంబర్ వరకు ఏ పనైనా చేయగలదు కానీ ఒక గృహిణి పని ఎవరు చేయలేరు. వాస్తవాన్ని తెలుసుకొని మీ భార్యలు మీకోసం, మీ కుటుంబం కోసం తను చేస్తున్న త్యాగాన్ని గ్రహించి, ప్రేమతో మీ భార్యలను గౌరవించి వారి సంతోషాలను గుర్తించి వారిని ప్రేమించండి.

# మానవ హక్కుల కమీషన్ విచారణ పద్ధతి

## పిర్యాదుల గురించి విచారణ

కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై : మానవహక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులను కమీషన్ విచారించినప్పుడు దానికి సంబంధించిన సమాచారాన్ని గాని రిపోర్టును గాని అందచేయమని కేంద్ర ప్రభుత్వాన్ని గాని ఏదైన రాష్ట్ర ప్రభుత్వాన్ని గాని వాటి క్రింద పనిచేస్తున్న ఆధారిటీలను గాని సంస్థలను గాని కమీషన్ కోరవచ్చు. ఆ సమాచారాన్ని రిపోర్టుని అందచేయడానికి కావలసిన సమయాన్ని కూడ కమీషన్ తెలియజేయవచ్చు. 1).ఒకవేళ కమిషన్ నిర్దేశించిన ఆ రిపోర్టునిగాని, సమాచారం గాని రానప్పుడు కమీషన్ ఆ ఫిర్యాదులపై విచారణ కొనసాగించవచ్చు. 2).ఒకవేళ కమిషన్ కోరినట్టుగా సమాచారాన్ని గాని రిపోర్టుని గాని నిర్ణీత సమయంలో అందచేసినప్పుడు దానిపై విచారణ అవసరంలేదని కమీషన్ సంతృప్తి చెందినప్పుడు గాని లేక అవసరమైన చర్యల్ని సంబంధిత ప్రభుత్వంగానీ అంధికారులు గాని చేపట్టినారని కమిషన్ భావించినప్పుడు ఆ ఫిర్యాదులపై కమీషన్ విచారణ జరపాల్సిన అవసరంలేదు. కానీ ఈ విషయం గురించి మాత్రం ఫిర్యాదుదారునికి తెలియజేయాల్సి ఉంటుంది. రిపోర్టుగాని, సమాచారం గాని అందినప్పటికి కమీషన్ అవసరమని భావించినప్పుడు విచారణ ప్రారంభించవచ్చు.

**మానవహక్కుల ఉల్లంఘన** :- మానవహక్కుల ఉల్లంఘనకి పాల్పడిన వ్యక్తులను గుర్తించడానికి ఇంకా ఇతర విషయాలని ధ్రువపరచడానికి సి.బి.ఐ. దర్యాప్తుని ఆదేశించడం జరిగుతుంది. మిగతా విషయాలు జాతీయ కమీషన్ పరిశీలనకి పంపించడం జరుగుతుంది. అవికూడ మానవహక్కుల ఉల్లంఘనకు సంబంధించిన విషయాలే. కమీషన్ జారీ చేద్దామనుకున్న ప్రకటనని సి.బి.ఐ. జారీ చేస్తుంది. ఆ ప్రకటన ఆధారంగా ఫిర్యాదులు కమీషన్ ముందుకు వస్తాయి. కమీషన్ వాటిని సెక్షన్ 17 ప్రకారం పరిశీలించి సెక్షన్ 18 ప్రకారం చర్యలు తీసుకోవచ్చు.





# ప్రాథమిక హక్కుకు మిగిలిన హక్కులకు తేడా ఏమిటి..?

ప్రాథమిక హక్కులు రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపంలో భాగంగా పరిగణింపబడతాయి. ఈ స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు కూడా లేదు. ప్రాథమిక హక్కులు అంత శక్తివంతమైనవి. వీటికి ఇతర చట్టాలన్నిపైన అధికృత ఉంటుంది. ఏ చట్టమైన వీటికి భంగం కలిగించేట్లుంటే – న్యాయ సమీక్షలో 'అధికార పరిధుల అతిక్రమణ' (అల్ట్రావైరీజ్ అనే లాటిన్ పదం వాడతారు.)గా సుప్రీంకోర్టు నిర్ధారించి కొట్టివేసింది. మిగిలిన హక్కులను పార్లమెంటు ఇష్టానుసారం రద్దు చేయవచ్చుగానీ ప్రాథమిక హక్కులను అంత సులభంగా తాకలేదు. వీటికి సుప్రీంకోర్టు,హైకోర్టు రక్షకులుగా ఉంటాయి. పౌరులు నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించి తన ప్రాథమిక హక్కులు కాపాడుకోవచ్చు. ఉదాహరణకు ఎవరైనా వ్యక్తిని అక్రమంగా నిర్బంధిస్తే, వారి సన్నిహితులు ఉన్నత న్యాయస్థానాన్ని అడిగితే 'హెబియస్ కార్పస్'(వ్యక్తిని హాజరుపర్చండి') అనే ఆదేశం జారీ చేస్తుంది. అలాగే సమాచార హక్కు ప్రాథమిక హక్కుగా ఉన& దేశాల్లో రహస్యంగా దాచిన సమాచారాన్ని న్యాయస్థానాలు 'హెబియస్ డేటా' అనే ఆదేశంతో వెలికి తీయగలవు. ఇప్పుడు కూడా 'సమాచార హక్కు' అనే మాట వాడారు. వివరణ ఇవ్వలేదు. ఇతర దేశాల్లో సమాచార హక్కును "సమాచారం పొందే హక్కు ఇతరులకు చెప్పే హక్కు, ఇతరులతో పంచుకునే హక్కు" అనే అర్థంలోనే ఉపయోగిస్తున్నారు. మనం కూడా ఇదే అర్థంలో సమాచార హక్కును ఉపయోగిద్దాం..! మనం తీసుకొనే సమాచారం బీరువాలో దాచిపెట్టడానికి కాదు గదా...! అది పదిమందికి చెప్పాల్సిన అవసరం ఉండవచ్చు. భారీ రుసుము,సమయం వెచ్చించి ప్రతీపౌరుడు సమాచారం పొందలేడు. అవినీతి జరిగినట్లయితే సమాచారం ప్రజలకు వార్తా సాధనాల ద్వారా తెలుపవలసి ఉంటుంది. ఉపయుక్త సమాచారం ప్రజలకు విరివిగా అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది. కనుక సమాచారం పొందే హక్కులోనే సమాచారం పంచే హక్కు ఇమిడి ఉండాలి. ఇది విలేఖరులకు, పత్రికా రచయితలకు కీలకమైన విషయం. అమెరికాలో సమాచార స్వేచ్ఛా చట్టం అమల్లోకి వచ్చిన మొదట్లో అక్కడి పత్రికలకి ప్రభుత్వం భారీగా ఇస్తున్న సమాచారం ఎలా ఉపయోగించాలో అర్థంగాని పరిస్థితి ఏర్పడింది. సమాచారం రహస్యంగా ఉంచబడిన కాలంలోనే ఎన్నో కష్టాలకోర్చి సమాచారం సంపాదించినప్పుడే తాము అట్టి సమాచారాన్ని సమర్థవంతంగా ఉపయోగించగలిగామని, ప్రభుత్వం తనకు తానుగా సమాచారం ఇస్తున్నప్పుడు అంత సమర్థవంతంగా ఉపయోగించలేకపోతున్నామని కొందరు విలేఖరులు ఛలోక్తులు విసిరేవారు.


# పాము కరిస్తే నజ-200 వాడండి....ఎలా...?

కాకినాడ, హ్యూమన్ రైట్స్,జూలై : వర్షాకాలం వచ్చేసింది. పాములు ఇళ్ళలోనికి వచ్చే అవకాశం ఎక్కువ. పొలాలకు వెళ్ళేవారు, పొలం గట్టులపై తిరిగేవారు, ఇంటిలో గార్డెన్ ఉన్నవాళ్ళు, ఇంటి చుట్టూ తుప్పలు,చెట్లు,రాళ్ళు ఉన్నవాళ్ళు ఈ వర్షాకాలంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే పాముల రూపంలో ప్రమాదం పొంచివుంటుంది. కాబట్టి ప్రతీ ఒక్కరూ మీ పరిసరాలను శుభ్రముగా ఉంచుకొండి. మీ చుట్టు ప్రక్కల ఉన్న పరిసరాలను గమనించి శుభ్రపరచుకొండి. ఎవరిదో మనకెందుకులే అని నిర్లక్ష్యం చేస్తే అది మీకు, మీ కుటుంబానికి శాపముగా మారే ప్రమాదము ఉంది. మా ఏరియాలో పాములు ఉండవు. ఇబ్బంది ఏమిలేదు అని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అది మీకు నష్టమే. దురదృష్టవసాత్తు మీ చుట్టూ ఉన్న వారికి పాము కరిచి అట్టివారు ప్రాణాపాయ స్థితిలో ఉంటే మీరు వారికి ప్రాణదాతలు కావచ్చు. రేపు ఏమి జరుగుతుందో ఎవరికి తెలుసు...? అవకాశము ఉన్నప్పుడే ఆ మందు దొరికినప్పుడే మందు వాడటానికి వీలుగా ప్రతీ ఒక్కరూ ఆమందు తెచ్చి ఇంట్లో పెట్టుకోవడం మంచిది. ఒక్కవిషయం జ్ఞాపకం ఉంచుకొండి ప్రపంచ వ్యాప్తంగా 50లక్షల మంది పాము కాటుకు గురౌతున్నారు. ప్రత్యేకంగా భారతదేశంలో ఈ సంఖ్య రెండు లక్షలని అంచనా. మన దేశంలో దాదాపు 250 జాతుల పాములన్నప్పటికి వాటిలో 52 విషసర్పాలు ఉన్నాయి. మన ప్రాంతంలో మాత్రం 5పాములు అత్యంత విషాన్ని కల్గిఉన్నవి. అవి కరిస్తే మ్యాగ్జిమమ్ 3గంటల్లో మనిషి చనిపోతాడు. ఏదైనా ప్రథమ చికిత్స చేస్తే ఆ 3 గంటల వ్యవధిలోనే చేయాలి. లేకపోతే పాము కరిచిన ఆ వ్యక్తి మనకు దక్కడు. గమనిక:-కరిచిన పాము విషపుదా...? మామూలుదా...? అని తెల్సుకోవాలంటే అది కరిచిన చోట ఎన్ని గాట్లున్నాయో చూడాలి. ఒకటి లేదా రెండు గాట్లు ఉంటే కరిచింది విషపు పాము అని, మూడు అంతకంటే ఎక్కువ గాట్లు ఉంటే అది విషరహిత పాము అని గుర్తించాలి. విషపు పాము కరిస్తే కరిచిన చోట పాము విషం శరీరంలోకి వెళుతుంది. అక్కడి నుండి గుండెకు గుండె నుండి అన్ని శరీరభాగాలకు చేరే వరకు 3గంటల సమయం పడుతుంది. ఆలోపు చికిత్స చేయకుంటే మనిషి బ్రతికే అవకాశాలు దాదాపు శూన్యం. విషపు పాము కరిచిన వెంటనే కాటుకు పైన అంటే గుండె వైపుగా బలంగా తాడుతో కట్టాలి. సూదిలేని సిరంజిని తీసుకొని ఆ గాట్లలో ఓ గాటు దగ్గర పెట్టి రక్తాన్ని పిండి లాగాలి. మొదటిగా రక్తం కాస్త నలపు రంగులో ఉంటుంది. అంటే అది విషతుల్యమైన రక్తం అని అర్థం. ఇలా రెండు మూడు సార్లు రెండు గాట్ల వద్ద చేయాలి. ఇలా చేశాక మనిషి స్పృహలోనికి వస్తాడు. వాస్తవానికి పాము తన కోరల్లో ఉంచుకునే విషం 0.5 ఎం.ఎల్ నుండి 2 ఎం.ఎల్ వరకు మాత్రమే. ప్రతి ఒక్కరి ఇంట్లో హోమియోపతి మెడిసిన్ అయిన నజా-200ను 5 ఎం.ఎల్. బాటిల్ ఉంచుకోవాలి. దీని ఖరీదు కేవలం 15 రూపాయలు మాత్రమే. ఆ మందు పేరు నజ-200. ఈ మందు వాడే విధానం:- పాము కరిచిన వ్యక్తి నాలుకపై 10నిమిషాలకొకసారి 3సార్లు వెస్తే పాము కరిచిన వ్యక్తి కొలుకుంటుండగా డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాలి. ఇంత వివరణ మీ కోసం ఇచ్చాము. మరి వెంటనే వెళ్ళి ఆ మందు కొని ఇంట్లో అందరికి తెలిసే ప్రాంతంలో అందుబాటులో ఉంచుకోండి.



– బి బాలరాజు గౌడ్ హైదరాబాద్

# భారత రత్న నెల్సన్ మండేలా జన్మదినోత్సవం...?



కాకినాడ, హ్యూమన్ రైట్స్,జూలై :నెల్సన్ మండేలా భారత రత్న అవార్డు గ్రహీత. భారతదేశం (ప్రభుత్వం) ఈ అవార్డును 1990లో ప్రధానం చేసింది. ఈ అవార్డు నందుకున్న రెండవ విదేశీయుడు నెల్సన్ మండేలా. ఈయన 18-జూలై-1918న జన్మించారు.డచ్,ఇంగ్లండ్‌లు కలిపి 31-5-1910న 'యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా' ఏర్పడి దక్షిణ ఆఫ్రికాలో పాలన సాగించారు. నల్లజాతి వారికి ఓటు హక్కును నిషేదించడం, నైపుణ్యంతో కూడిన పనులలో నియమించకపోవడం,కొన్ని పట్టణాల్లో వారిని ప్రవేశించనీయకపోవడం లాంటి వివక్షతలకు గురిచేశారు. నల్లజాతి వారి హక్కుల కోసం పోరాడేందుకు ఆఫ్రికా నేషనల్ కాంగ్రెసు (ఏ.ఎన్.సి.) ఏర్పడింది. 1952లోఏ.ఎన్.సి.జాతీయ ఉపాధ్యక్షుడయ్యాడు. కమ్యూనిజాన్ని ప్రచారం చేస్తున్నాడన్న ఆరోపణపై అరెస్టయి9నెలలు జైలు శిక్షననుభవించాడు.26-6-1955 జోహన్స్ బర్గ్‌లో జరిగిన మహాసభలో మండేలా తయారు చేసిన హక్కుల పత్రాన్ని (ఫ్రీడం చార్టర్)ఆమోదించారు. 1944లో వివాహం చేసుకున్న ఎల్లిన్‌కు 1956లో విడాకులిచ్చాడు. 1958లో విన్నీని వివాహంమాడాడు. ఇతర పార్టీలతోను సన్నిహితంగా మెలగాలనే మండేలా వాదన 1958లో ఏ.ఎన్.సిలో చీలికకు దారితీసింది. అనేక అభియోగాలపై 1962లో మండేలాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించబడింది. 18-7-1988న ప్రపంచ వ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అంతర్జాతీయ వత్తిడుల వల్ల దక్షిణ ఆఫ్రికా అధ్యక్షుడు ఎఫ్.డబ్ల్యూ.క్లార్క్ 1990లో మండేలాను విడుదల చేశాడు. దక్షిణ ఆఫ్రికాలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడింది. ఆయన అధ్యక్షుడయ్యాడు. విన్నీకి విడాకులిచ్చి జాంబియా మాజీ అధ్యక్షుడి మాజీ భార్యను వివాహమాడాడు. ' లాంగ్ వాక్ టు ఫ్రీడం' పేరుతో ఆత్మకథ రాసుకున్నారు.

# అట్రాసిటీ యాక్ట్ అంటే

కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై : ఎస్.సి., ఎస్.స్టి అట్రాసిటి యాక్ట్ 2018 ద్వారా ఏవిధముగా కేసు నమోదు చేయ్యవచ్చు...?ఈ యాక్ట్ అణగారిన(తక్కువ కులాల) ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతుంది...?ఈ యాక్ట్ ద్వారా అణగారిన(తక్కువ కులాల) ప్రజలు తమ హక్కుల ద్వారా తమ్మును తాము కాపాడుకుంటూ తమ మనుగడ సాగించడానికి తమ హక్కులను పొందుకొవడానికి ఉపయోగపడే యాక్ట్ ఈ అట్రాసిటి యాక్ట్ 2018. ఈ ఎస్.సి.,ఎస్.స్టిలను "కులం"పేరుతోనే తిట్టాలని లేదు. మాటలతో,చూపులతో వేధించినా,ఫోన్‌లలో దూషించినా, మీ తిండి, సంస్కృతి,మతంపై ఆంక్షలు విధించినా ప్రత్యక్షంగా,పరోక్షంగా వివక్ష,సోషల్ మీడియాలో కించపరిచనా, ద్రోహం,కుట్ర చేసినా ఈ చట్టం ద్వారా అట్టివారు శిక్షార్హులు

**ఎస్.సి., ఎస్.స్టి అట్రాసిటి యాక్ట్ 2018 ప్రకారం:-**

1.ఎస్.సి, ఎస్.స్టి అట్రాసిటి ఫిర్యాదు అందిన వెంటనే ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు లేకుండానే ఎఫ్.ఐ.ఆర్.నమోదు చేయవచ్చు.

2.పై అధికారుల అనుమతితో నిమిత్తము లేకుండానే అరెస్ట్ చెయ్యోచ్చు

3.సెక్షన్438సి.ఆర్.పి.సి. క్రింద నిందితులు బెయిల్ పొందే అవకాశం ఉండదు.

**ఎస్.సి., ఎస్.స్టి అట్రాసిటి యాక్ట్ 2018ప్రకారం శిక్షలు:-**

**1.నేరం** బహిరంగ ప్రదేశాల్లో కులం పేరుతో పిలవడం,ఇంటి ముందు చెత్త వేసినా,ఉమ్మినా ఈ కేసు పెట్టవచ్చు

**శిక్ష:-** 6నెలలు నుంచి 5 సంవత్సరాలు వరకు జైలు శిక్ష. **జరిమానా:-** 1,00,000రూ॥

**2.నేరం:-** హత్య, **శిక్ష:-**మరణశిక్ష లేక యావజ్జీవ కారాగారశిక్ష. **జరిమానా :-**8,25,000రూ॥

**3.నేరం:-** బలంగా గాయపర్చడం, శిక్ష :- 5నుంచి 7 సంవత్సరం వరకు జైలు శిక్షా (నాన్‌బెయిలబుల్) **జరిమానా:-** 25,000రూ॥

**4.నేరం:-** బెదిరింపులు, **శిక్షా :-** 7సంవత్సరాలు, జైలు శిక్ష మరియు **జరిమానా:-** 1,00,000రూ॥

కాబట్టి తక్కువ కులమని, తక్కువ వాళ్లని చిన్న చూపు చూడకుండా మానవత్వముతో అందరూ ఒక్కటే, అందరిలో ప్రవహించే రక్తం ఒక్కటే అని గుర్తించి ప్రతి ఒక్కరిని గౌరవిద్ధాం. వారి హక్కులను కాపాడుదాం..జైహింద్

# అమ్మాయిల ఫోటోలు మార్ఫింగ్,పోర్న్ వెబ్‌సైట్లలో అప్ లోడ్ చేస్తున్న నిందుతుడు అరెస్ట్

హైదరాబాద్,హ్యూమన్ రైట్స్,జూలై :సోషల్ మీడియా అతనికి అడ్డగా మారింది. సోషల్ మీడియాలో యువతుల ఫోటోలను సేకరించి వాటిని మార్ఫింగ్ చేసి పోర్న్ వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేయడం అలవాటుగా చేసుకున్నాడు. పోర్న్ వెబ్ సైట్లో ఉన్న ఆ ఫోటోలను ఆ యువతలకు పంపించి వేధించేవాడు.పోర్న్ సైట్లలో ఉన్న తన ఫోటోలను తొలగించాలని అడిగిన యువతుల నుంచి భారీగా డబ్బులు గుంజేవాడు, అలా సుమారు 300 మందిని ఈ ఉచ్చులోకి దించి చివరకు అడ్డంగా బుక్కై కటకటా లపాలయ్యాడు. వివరాల్లోకి వెళ్తే విశాఖకు చెందిన వినోద్ అనే వ్యక్తి సోషల్ మీడియా ద్వారా అమ్మాయిల ఫోటోలను సేకరించేవాడు. ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి అనంతరం పోర్న్ వెబ్ సైట్లలో వాటిని అప్‌లోడ్ చేసేవాడు. అశ్లీల వెబ్‌సైట్ల నుంచి తొలగించాలంటే డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేసేవాడు. అలా 300మంది యువతులు ఈ నిందితుడు బారిన పడ్డారు. అయితే ఓ యువతిని ఇలాగే బెదిరించాడు వినోద్. ఆ యువతి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేశారు.నిందుతుడు బారిపడిన వారి వివరాలను సైతం పోలీసులు సేకరించారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారం ఉంచొద్దని సైబర్ క్రైం అదనపు డిసిపి రఘువీర్ స్పష్టం చేశారు. పరిచయం లేని వ్యక్తులతో స్నేహం,మీ వ్యక్తిగత సమాచారాలు ఇవ్వద్దని హితవు పలికారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాలని కోరారు.

ఇతరుల భావాలతో ఆటలాడకూడదు..అలా చేస్తే, నీవు గెలవచ్చు..కాని, ఓ మంచి వ్యక్తిని నువ్వు జీవితాంతం కోల్పోవచ్చు..



# చరిత్ర చెప్పిన సత్యాలు

## సంజ్ఞల భాషను రూపొందించింది ఎవరు...?

చెవిటి,మూగ వారి కోసం 18వ శతాబ్ధంలో ఫ్రాన్స్‌కు చెందిన 'ఆబెఛార్లెస్ మైకెల్ అపీ' సంజ్ఞలతో కూడిన ఒక బాషను తయారుచేశాడు. చేతుల తోనూ, వేళ్ళతోనూ వివిధ రకాలుగా సంజ్ఞలు చేయడమే ఈ పద్ధతి. అంతకు ముందు ఇటలీ దేశానికి చెందిన 'జిరోనిమో కార్డనో' అనే వైద్యుడు మూగ,చెవిటి వారికి రాత ద్వారా విద్యాబోధన చేయడానికి ఒక విద్యావిధానాన్ని కనుగొన్నాడు. ఎనిమిది, తొమ్మిది దశాబ్ధాల కిందటి వరకూ మూగ,చెవిటి వారు సంజ్ఞల ద్వారా,ముఖంలో భావ వ్యక్తీకరణ ద్వారా సంభాషించుకునే పద్ధతి వుండేది.వీళ్ళు నిముషానికి వందకు పైగా పదాలను వ్యక్తీకరిచ గలిగేవారు. ఆ తరువాత జర్మన్ దేశస్థుడైన 'మోరిజ్‌హిల్' సంజ్ఞలతో గాక పెదవుల కదలికతో మూగ, చెవిటి వారు సంభాషించే విధానాన్ని కనిపెట్టాడు. అయితే ఇది అంత సంతృప్తికరంగా లేకపోవడంతో చేతివేళ్ళ సంజ్ఞలు,పెదవుల కదలిక రెండిటినీ కలిపి సంభాషించడం ప్రారంభించారు. ఇప్పుడు వారికోసం ప్రత్యేకంగా వార్తలు కూడా ప్రసారమవుతున్నాయి.

## మారే పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మలచుకోలేని జీవులు

'మారే పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మలచుకోలేని ' జీవులు అంతరించిపోతాయని డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పేర్కొంటోంది. ప్రకృతిలోని పరిస్థితులు గాని, వాతావరణం గాని, పర్యావరణ వ్యవస్థగాని(సహజంగా) ఉన్న పళంగా మారిపోదు. అది క్రమక్రమంగా మారుతూ వస్తుంది. అంటే ప్రకృతి అన్ని జీవులకీ,పరిస్థితులకు తగినట్లుగా తమను తాము మలచుకునేందుకు తగినంత సమయాన్ని ఇస్తుందన్న మాట. ఇప్పుడు మనం చేసే పనుల మూలంగా పర్యావరణంలో చాలా వేగంగా మార్పులు వస్తున్నాయి. ఇవి జీవరాశులకు ప్రతికూలమైన అంశాలు. అందుకే అనేక వందల జీవజాతులు ఇప్పటికే అంతరించిపోగా, మరెన్నో వేల రకాలకు చెందినవి కనుమరుగయ్యేందుకు సిద్ధంగా ఉన్నాయి. మనుషులకు కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. మారే వాతావరనానికి అనుగుణంగా మనుషుల శరీర వ్యవస్థలో మార్పురావాలంటే కనీసం కొన్ని పదుల తరాలైన గడవాలి. కాని మనుషులు ప్రకృతిని నాశనం చేయడం, వాతావరణాన్ని అన్ని విధాలా పాడు చేయడం అనే పనులు ఒక విధంగా కాంతి వేగం కన్నా వేగంగా కొనసాగుతున్నాయి. ప్రకృతిని నాశనం చేయడంలో ఈ వేగానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం మనందరికీ ఉంది. లేకపోతే మొదటికే మోసం రావచ్చు,.

# నమ్మలేని నిజం

1.ప్రాచీన కాలములో రోమ్‌లో ఉప్పు ఎంతో విలువైంది.జులియస్ సీసర్ తన సైనికులకు, జీతాలకు ధనానికి ఉప్పు ఇచ్చేవాడు. ఇంగ్లీషులో జీతమును సాలరీ అంటారు. ఇది లాటిన్ బాషా పదము శైల్ నుండి ఏర్పడింది. లాటిన్‌లో దీని అర్ధం ఉప్పు.

2.ఒక మమోలు తెనెటీగ తన మధుపాత్రను నింపడానికి సుమారు1500 పువ్వుల మకరందాన్ని పీల్చవలసి ఉంటుంది. మంచి వాతావరణంలో ప్రతిరోజు ఒక తెనే పట్టులో సుమారు ఒక కిలో తెనే సేకరింపబడుతుంది. దీని కోసం తెనెటీగకు 50లక్షల సార్లు భ్రమణం చెయ్యవలసి వస్తుంది.

3.ఫిలిప్పీన్స్‌లో 7,100 ద్వీపముల సముదాయంలో ఏర్పాడింది. దీని మొత్తం భూ వైశాల్యము అమెరికాలో హిరిజోన రాష్ట్రంతో సమానం రెండవ ప్రపంచయుద్ధంలో జోసఫ్ స్టెలిన్ పుత్రుడైన జెకబ్ జర్మనీలకు బందీగా చిక్కాడు. యుద్ధఖైదీల మార్పిడికి స్టాలిన్ అంగీకరించలేదు. ఫలితంగా జకాబ్ జర్మన్ జైలో మరణించాడు.

4.అమెరికాలో రోమ్ అనే పేరున్న నగరాలు 8 ఉన్నవి. ఇంగ్లీష బాషలో"ఈ" అక్షరము మిక్కిలి ఎక్కువగాను "క్యూ"చాలా తక్కువగాను ఉపయోగపడతాయి,..

# సూక్తులు :

1.అందరూ గొప్పవాడు అను వ్యక్తిలో అన్నీ గొప్ప గుణాలే చూడలేను. అందరూ నిరర్ధకుడు అనే అసమర్ధతనే చూడలేను. ఆ యిద్దరినీ విడగొడ్తూ గీత గీయలేను. భగవంతుడు కూడ అలా విడగొడ్డాడనుకోను. -సోక్రటీస్

2.సామాన్యులు,విజ్ఞులు ఇద్దరూ సమస్యలతో పోరాడుతారు. సామాన్యుల కన్నా విజ్ఞుల మరో 5ని॥లు ఎక్కవ పోరాడతారు– హెలన్ కిల్లర్

3.చీకటికి మాటలు రావు. వచ్చివుంటే అది వెలుగుతో అని వుండేది. "ఓ వెలుగా ! మనుషులందరూ కళ్ళముందు నిన్ను కోరుకుంటున్నారని మిడిసిపడకు. వాళ్ళ మనస్సుల్లోనేను నిరంతరం ఉంటూనే ఉంటాను కదా..!

– నెపోలియన్ హిల్

4.ఓడిపోయేవాడు ఒక్కసారే ఓడిపోతాడు. గెలిచేవాడు తొంభైతొమ్మిది సార్లు ఓడిపోతాడు. వందసార్లు ప్రయత్నిస్తాడు కాబట్టి. –పీలే.


# గుర్తింపు కార్డుగా ఆధార్ - అదే కావాలని డిమాండ్ చేస్తే జైలుకే...?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :- ఆధార్,ఇతర చట్టాల (సవరణ)బిల్లు-2019కు ఇవాళ (జులై-2019)రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది మార్చిలో ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును రూపొందించారు. గురువారం (జులై-4,2019)లోక్‌సభలోపాసైన ఈ బిల్లు రాజ్యసభలో పాస్ అయింది. బిలిగేట్స్,థామస్‌ఫ్రైడ్‌మాన్ వంటి వాళ్ళు ఆధార్ గురించి అభినందించారని,ఆధార్ ఆర్కిటెక్చర్‌ని తాము టచ్ చేయడం లేదని,తాము కేవలం సంబంధిత చట్టంలో మార్పులు మాత్రమే చేశామని రాజ్యసభలో బిల్లుపై చర్చ సందర్భముగా ఐటిశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. సమగ్ర డేటా రక్షణ చట్టాన్ని త్వరలోనే తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఈ సవరణ బిల్లు ప్రకారం ప్రజలు బ్యాంక్ ఖాతా తెరిచేందుకు,మొబైల్ ఫోన్ కనెక్షన్‌పొందేందుకు ఆధార్‌ను గుర్తింపు పత్రంగా స్వచ్ఛంధంగా ఉపయోగించుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఆధార్‌కు గుర్తింపు కార్డుగా అవకాశం కల్పిస్తునే...ఆధార్ కార్డు మాత్రమే కావాలని ఎవరైనా అంటే మాత్రం జైలు శిక్ష పడుతుందని కూడా హెచ్చరిస్తోంది చట్టం. ఆధార్ చట్టానికి రాజ్యసభ ఆమోదం లభించటంతో ఇక మిగిలింది రాష్ట్రపతి సంతకం మాత్రమే. ఇష్టం ఉంటేనే ఆధార్‌ను గుర్తింపుకార్డుగా సమర్పించుకోవచ్చు. ఆధార్ ఇవ్వాలని ఏ వ్యక్తి అయినా సంస్థ అయినా ఒత్తిడి చేస్తే కఠిన శిక్షపడుతుంది. ఆధార్‌ను ఉపయోగించే విషయంలో నిర్దేశించిన నిబంధనల్ని,గోప్యత నియమాల్ని ఉల్లంఘించేవారిపై కఠిన జరిమానాలు,విధిస్తూనే18ఏండ్లు నిండిన వ్యక్తులకు ఆధార్ నుంచి నిష్క్రమించే అవకాశాన్ని కూడా ఈ బిల్లు కల్పిస్తుంది. ఏవైనా ప్రైవేటు సంస్థలు ఆధార్ డేటాను సేకరించి నిల్వ చేసుకున్నట్లయితే సవరణ బిల్లు ప్రకారం కోటి రూపాయల జరిమానా పడుతుంది. దీనితోపాటు మూడేండ్లు వరకు జైలు శిక్ష కూడా విధించవచ్చు. ఆధార్ (సవరణ)బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. సరైన కసరత్తు లేకుండా బిల్లును రూపొందిచారని ఆరోపించారు. ఆధార్ సవరణ బిల్లు రాజ్యసభలో కూడా ఆమోదం పొందటంతో ఇక రాష్ట్రపతి సంతకం తర్వాత ఈ బిల్లు చట్టంగా మారనుంది.

# జర్నలిస్టుల భీమా, ఆరోగ్య కార్డులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఏ.పి. మంత్రి పేర్నినాని వెల్లడి

కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :-ఆంధ్రప్రదేశ్ మంత్రి పేర్నినాని అధికారులను ఆదేశించారు. పాత్రికేయుల సంక్షేమ నిధిని పెంచాలని,ఎవరైనా జర్నలిస్టు మరణిస్తే అతని భార్యకు ఇచ్చే పింఛను మొత్తాన్ని రూ॥3వేల నుండి 5వేలకు పెంచే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. విజయవాడలోని పౌరసంబంధాలశాఖ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. జర్నలిస్టులకు అవార్డులు ఇచ్చే విషయంలో అన్ని రంగాలను ప్రాధాన్యంలోనికి తీసుకోవాలని సూచించారు. విలేకరుల భీమా ప్రీమియంరూ॥203లను ప్రభుత్వమే చెల్లించే అంశాన్ని పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. హైపవర్ కమిటీని పునరుద్ధరించాలని సోషల్ మీడియా నిర్వహణకు బృందాలు ఏర్పాటుచేయాలని మంత్రి పేర్నినాని అధికారులను ఆదేశించారు.

# సాయంత్రం 6గం॥ దాటితే మందు బంద్ : ఏ.పి. సి.ఎం.



అమరావతి,హ్యూమన్ రైట్స్,జూలై :ఏపి సి.ఎం. సంచలన నిర్ణయం మందు బాబులకు భారీ షాక్...!! దశలవారీ మద్యపాన నిషేదంలో భాగంగా కీలక అడుగులు. వేలకోట్ల ఆదాయాన్ని తెచ్చిపెట్టే మద్యం అమ్మకాలపై నియంత్రణ. సాయంత్రం అయితే చాలు ....బార్లు...వైన్ షాపుల ముందు కిక్కిరిసే మందుబాబులు ఆ అవకాశం కోల్పోతున్నారు. సాయంత్రం 6గంటలు దాటితే ఏపిలో మద్యం అమ్మకాలు బంద్ చేసే ప్రతిపాదన సిద్ధం అయింది. ప్రభుత్వ కార్యాలయాల తరహాలోనే ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మకాలు జరగనున్నాయి. అదే సమయంలో కీలకమైన బ్రాండ్లు సైతం తగ్గించాలని ఏపి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వీటికి అధికారికంగా ఆమోదం లభిస్తే ఇక మద్యం బాబులు సాయంత్రం ఏం చేయాలో...?

**సాయంత్రం 6 దాటితే మందు క్లోజ్...!**

తాను అధికారంలోనికి వస్తే ఏపిలో మద్యపాన నిషేదం అమలు చేస్తానని ఎన్నికల వేళ జగన్ హామీ ఇచ్చారు. నవరత్నాల్లోనూ ప్రకటించారు. అయిదేళ్ళ కాలంలో దశల వారీగా మద్య నిషేదం అమలు చేస్తూ...కేవలం స్టార్ హోటళ్ళు మాత్రమే అందుబాటులో ఉండేలా చేస్తానని స్పష్టం చేశారు. దీనిలో భాగంగా ఏపిలో మద్యం వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు కీలక ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. ముఖ్యమంత్రి సూచనల మేరకు వీటిని అధికారులు సిద్ధం చేశారు. అందులో భాగంగా ఇక నుండి ఏపిలో మద్యం విక్రయాలు ప్రస్తుతం ఉదయం 10గం॥లనుండి 10గంటల వరకే పరిమితం చేయనున్నారు. అక్టోబరు నుండి అమల్లోకి వచ్చే కొత్త ఎక్సైజ్ పాలసీలో ఈ ప్రతిపాదనల తెర మీదకు వచ్చింది. మందు ప్రియులు అధికంగా రాత్రే మద్యం తాగుతారు. ఆ సమయంలో షాపులు మూసేస్తే చాలా వరకు అమ్మకాలు తగ్గుతాయనేది ప్రభుత్వం అంచనా..

**ప్రభుత్వ నిర్వహణలోనే దుకాణాలు...**

ఇదే సమయంలో అక్టోబర్ నుండి అమల్లోకి రానున్న కొత్త ఎక్సైజ్ పాలసీలో మర్ని కొత్త ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. అందులో భాగంగా..ఇక నుండి మద్యం షాపులను ప్రభుత్వమే నిర్వహించాలని ఇప్పటికే దాదాపు నిర్ణయానికి వచ్చిరు. షాపుల నిర్వహణ కోసం సిబ్బందిని నియమించుకోనుంది. సమయాన్ని తగ్గిస్తే సిబ్బంది పని విధానం కూడా సులభతరం అవుతుందనేది మరో ఆలోచన. ఉదయం 10గం॥నుండి రాత్రి 10 గంటల వరకు అంటే రెండు షిప్టుల్లో సిబ్బంది పనిచేయాల్సి వస్తుంది. కానీ అది ప్రభుత్వానికి అదనపు భారం అవుతుంది. అందువల్ల సాయంత్రం 6గంటల వరకు అమ్మకాలను కుదస్తే ఒకే షిఫ్టుతో సిబ్బందితో పనిచేయించుకోవచ్చుని..అదే సమయంలో ప్రభుత్వ దశ వారీ మద్య నిషేదంలో భాగంగా ఈ నిర్ణయం ప్రభుత్వానికి ఇమేజ్ తెచ్చి పెడుతుందని భావిస్తున్నారు. దీనిపైన అధికారులు మరింత లోతుగా అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని నిర్ణయించారు.

# కమిషన్‌లు మరియు కోర్టు లు అంటే ఏమిటి...?

**కమీషన్ అంటే ఏమిటి..(1.సి) ? :-**ఈ చట్టంలోని సెక్షన్ 3 ప్రకారం ఏర్పాటు చేయబడిన కమిషన్ని జాతీయ మానవహక్కుల కమిషన్ అంటారు.

**మానవహక్కులంటే ఏమిటి..(1.డి) ?:** -భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పొందుపరచి అభయమీయబడిన వ్యక్తి జీవితం, స్వేచ్ఛ,స్వాతంత్ర్యం, సమానత్వం గౌరవం లేక యింకా అంతర్జాతీయ ఒప్పందాలలో పొందుపరచి భారతదేశ కోర్టులలో అమలుపరిచే అవకాశం ఉన్న ఈ హక్కులన్నీ మానవహక్కులే. మానవహక్కులంటే....!వ్యక్తి జీవితం, స్వాతంత్ర్యం, సమానత్వం, గౌరవం భారతరాజ్యాంగంచే అభయం ఈయబడి, అంతర్జా తీయంగా పొందుపరచబడి, ఒప్పందాలలో భారతదేశ కోర్టులలో అమలుపరిచే అవకాశం ఉన్న హక్కులు.

**,మానవహక్కుల కోర్టులంటే ఏమిటి...(1.ఇ) ?:-** మానవహక్కుల కోర్టులంటే ఈచట్టంలోని సెక్షన్.30 ప్రకారం ఏర్పాటు చేయబడిన కోర్టులని మానవహక్కుల కోర్టులంటారు.

**మైనారిటీ కమీషన్ అంటే ఏమిటి...(1.హెచ్) ?,**మైనారిటీ జాతీయ కమిషన్ చట్టం, 1992లోని సెక్షన్ 3 ప్రకారం ఏర్పాటైన సంస్థని మైనార్టి జాతీయ కమిషన్ అంటారు.

**షెడ్యూల్డ్ కులాల, జాతుల జాతీయ కమిషన్ అంటే ఏమిటి..(1.ఐ):-**రాజ్యాంగంలోని ఆర్టికల్ 338లో పేర్కొన్న కమిషన్ షెడ్యూల్డు కులాల, జాతుల జాతీయ కమిషన్ అని అర్థం.

**మహిళా జాతీయ కమిషన్ అంటే ఏమిటి..(1.జె).?:-** మహిళా జాతీయ కమిషన్ చట్టం. 1990లోని సెక్షన్3 ప్రకారం ఏర్పాటు చేయబడిన మహిళా జాతీయ కమిషన్ అని అర్థం.

**రాష్ట్ర కమిషన్ అంటే ఏమిటి..(1ఎన్)?** :- ఈ చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం ఏర్పాటు చేయబడిన కమిషన్ని రాష్ట్ర మానవహక్కుల కమిషన్ అంటారు.

**షేక్ నజీర్ భాషా నెల్లూరు.**




# సైమన్ గో బ్యాక్

స్వాతంత్ర్య పోరాట సమయంలో భారతదేశంలో రాజకీయ పరిస్థితులను పరిశీలించి నివేదిక పంపించమని బ్రిటీష్ ప్రభుత్వం సర్‌జాన్ సైమన్ అనే అధికారిని నియమించింది. ఆ అధికారి నేతృత్వంలోని బృందమే సైమన్ కమిషన్. వీరి రాక పట్ల భారతదేశంలో అన్ని వర్గాలలో నిరసన వ్యక్తమైంది.'సైమన్ గో బ్యాక్' అనే నినాదంతో భారతదేశం మొత్తం హోరెత్తిపోయింది. 1928అక్టోబర్ తేదీన సైమన్ కమిషన్ లాహోర్‌కు వచ్చింది. కమిషన్‌కు నిరసనగా తలపెట్టిన ఊరేగింపుకు లాలా లజపతిరాయ్ సారధ్యం వహించారు. ఆయనకు బాసటగా నిలవాలని హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్ నిర్ణయించింది. నిరసన ఊరేగింపు చేస్తున్న అందోళనకారులపై పోలీసు అధికారులు లాఠీఛార్జి చేశారు. ఆ దెబ్బలకు లజపతిరాయ్ కొద్ది రోజుల తరువాత మరణించారు. ఆ సంఘటనకు ప్రత్యక్షసాక్షి భగత్‌సింగ్. లజపతిరాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. లజపతిరాయ్‌ను గుండెల మీద కొట్టిన పోలీసు అధికారి జె.ఎ.స్కాట్‌ను హత్యచేయడానికి పథకాన్ని రచించాడు. అతనికి శివరామ్ రాజ్‌గురు. జైగోపాల్,సుఖ్‌దేవ్ తాపర్ అనే యువకుల తోడయ్యారు. ఈనలుగురు1928 డిశంబర్17వ తేదీన జె.ఏ.స్కాట్ కార్యాలయం బయట వేచి ఉన్నారు. ఒక పోలీసు అధికారి బయటికి వచ్చాడు. అతడిని జె.ఎ.స్కాట్‌గా భావించి రాజగురు అతని మీద కాల్పులు జరిపాడు. అతను మరణించకపోవడంతో భగత్‌సింగ్ పిస్తోలతో కాల్చాడు. అయితే భగత్‌సింగ్ బృందం అనుకున్నట్లు అతను జె.ఏ.స్కాట్‌కాదు. మరొక అధికారి జె.పి.సౌండర్స్.

# మానవ హక్కుల కోర్టులను ఏర్పాటు చేయాలి :గంగుల హరిబాబు



ఒంగోలు,హ్యూమన్ రైట్స్,జూలై :సుప్రీంకోర్టు సూచనలను అనుసరించి దేశంలోని అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో మానవహక్కుల కోర్టులను ప్రొటక్షన్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ చట్టం1993 ప్రకారం ఏర్పాటుచేయాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా ప్రెసిడెంట్ గంగుల హరిబాబు డిమాండ్ చేశారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ జాతీయ మానవహక్కుల కమిషన్ లెక్కల ప్రకారం 2001 నుండి2010 వరకు అత్యధిక కేసులు,షెడ్యూలు కులాలు, తెగలు, మైనారిటీలపై జరిగాయన్నారు.14231మంది పోలీసు కస్టడీలో,12727 మంది జ్యుడీషియల్ కస్టడీలో మరణించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో మానవహక్కుల కోర్టులను ఏర్పాటుచేసేలా కృషి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని అంతేకాకుండా బాధితులకు సత్వర న్యాయం అందేవిధంగా చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి కోరారు.

# నదులలో కలుస్తున్న 350కోట్ల మురుగు నీరు, 1400 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, వ్యర్థజలాలు

భారతదేశం నుంచి ప్రతీరోజూ 2లక్షల టన్నులకు పైగా వ్యర్థజలాలు ఉత్పన్నమౌతున్నాయి. విషాదకరమైన విషయం ఏమిటంటే ఇందులో350 కోట్ల లీటర్ల మురుగు నీరు నేరుగా నదుల్లో కలుస్తోంది. దేశ వ్యాప్తంగా ప్రతీరోజూ 1400టన్ను ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ఉత్పన్నమౌతున్నాయి. భారీ ఎత్తున విడుదలవుతున్న మురుగు నీరు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో సహా అన్ని రకాల చెత్త కలిసి గాలిని, నీటిని నేలను పాడుచేస్తున్నాయి. ఈ అన్ని రకాల కాలుష్యాలు తగ్గాలన్నా, అదుపులో ఉండాలన్నా ముందుగా మనం ఏ వస్తువుని పడితే ఆ వస్తువుని కొనే పద్ధతిని మానుకోవాలి. ఒక చిన్న బిస్కెట్టు మొదలుకొని ఓ పెద్ద విమానం దాకా - ఎవరైనా సరే - ఆ వస్తువు చాలా అవసరమైతే తప్పించి కొనకూడదు. అలాగే నీటిని చాలా పొదుపుగా వాడుకోవడం, తెలివిగా వాడుకోవడం అలవాటు చేసుకోవాలి. వనరుల్ని మన ం ఎంత పొదుపుగా వాడుకుంటే పర్యావరణానికి అంత మంచి జరుగుతుంది. అన్ని వనరులని, అన్ని వస్తువులని పొదుపుగా, సమర్థవంతంగా వాడుకోవడం వల్ల చెత్త పరిమాణం తగ్గి, ఆ విధంగా కూడా పర్యావరణానికి మేలు జరుగుతుంది.

# పద్మశ్రీ పిలవుల్ల కండి తెక్క పిరంబిల్ (పి.టి.ఉష)



కాకినాడ, హ్యూమన్ రైట్స్,జూలై :పిలవుల్ల కండి తెక్క పిరంబిల్ (పి.టి.ఉష) కేరళలోని ఒక చిన్న గ్రామమైన పయోలిలో జన్మించింది. ఈ పరుగుల రాణి 1984లో లాస్ ఏంజెల్స్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్‌లో నాలుగో స్థానంలో నిలిచింది.1983లో కువైట్‌లో జరిగిన ఎ.టి.ఎఫ్.మీట్‌లో 200,400 మీటర్ల పరుగులో రజత పతకాలను సాధించింది. 1985లో జకార్తాలో జరిగిన ఆసియన్ మీట్‌లో100,200,400 మీటర్ల హర్డిల్స్,4 400మీటర్ల రిలే పరుగు పందాల్లో మొత్తం ఐదు స్వర్ణపతకాలను గెలుచుకున్నది. "పయోలిఎక్స్‌ప్రెస్'గా పేరు పొందిన ఉష అర్జున(1983),పద్మశ్రీ(1985)అవార్డులను అందుకున్నది.1986లో బెస్ట్ ఆసియన్‌ఫిమేల్ అథ్లెట్‌గా ఆదిదాస్ గోల్డెన్ షూ బహూకరించింది. 'గోల్డెన్‌గర్ల్'పేరుతో ఆత్మకథ రాసింది.

# ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు చిరునామా సి.ఐ గోపి ....

**బాధితులకు సేవలు అందించడమే కర్తవ్యం..**
**అవార్డులు, రివార్డుల కోసం ఎన్నడు ఎదురుచూడలేదు...**
**తల్లి ఆలననే స్పూర్తిగా చేసుకొని విధినిర్వహణ...**
**ఆయన పేరు వింటేనే నేరస్థులకు దడ...**





భద్రాద్రి కొత్తగూడెం,హ్యూమన్‌రైట్స్,జులై: - తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా చేసుకొని ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీపోలీసింగ్ వ్యవస్థను కొత్తగూడెం టుటౌన్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న తుమ్మగోపిని చూసి ప్రవేశపెట్టిందో ఏమో కాని ఆయన మాత్రం పోలీసుశాఖలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా చేరిననాటినుండి అదేవిధానాన్నికొనసాగిస్తూ సామాన్య ప్రజల ఆదరాభిమానాలతో పాటు దీవెనలు కూడా పొందుతున్నారు. 1998 లో ఎపిఎస్‌పిలోసబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం పొందిన గోపి తొలుత బాధ్యతలు స్వీకరించి పోలీసుఅకాడమీలో ఫ్యాకల్టీమెంబర్‌గా పనిచేశారు. అకాడమీలో సుమారు 10సంవత్సరాలకు పైగా పనిచేసి ఎంతోమందికి శిక్షణ ఇవ్వడంజరిగింది. అకాడమీలో గోపి ద్వారా శిక్షణపొందిన సిబ్బంది విధినిర్వహణలతోపాటు సామాజికసేవాకార్యక్రమాలు నిర్వహించడంపై కూడా అవగాహన పెంచుకున్నారు. వరంగల్‌జిల్లాలోని ఒకమారు మూల గ్రామంలో జనార్ధన్, సువర్ణాదేవిలకు తొలి సంతానంగా జన్మించారు. సామాన్యకుటుంబంలో జన్మించిన ఆయనలో ఉన్నతచదువులు చదివి మంచిఉద్యోగం సంపాదించి తోటివారికి తనకు తోచిన విధంగా సహాయం చేయాలనే సంకల్పం చిన్నతనంలోనే ఆయన మనసులో నాటింది. ఆయనకు మరో ఇద్దరు చెల్లెలు కూడా వీరి చిన్నతనంలోనే తండ్రి జనార్ధన్ చనిపోవడంతో తల్లి ఆలనపాలనలోనే పెరిగారు. ప్రాథమిక విద్య పదవతరగతి వరకు ఖమ్మంజిల్లా తిరుమలాయపాలెం మండలంలోని మాదిరిపురం గ్రామంలో గల మిషనరీస్కూల్‌లో చదివారు. విద్యార్థిదశలోనే తోటివారికి సహాయం చేయాలన్న ఆలోచనతో పనిచేస్తూనే ఇంటర్‌మీడియట్, డిగ్రీ వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీలో పూర్తిచేశారు. అనంతరం పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు జరిగిన పరీక్షలు, ఇంటర్వ్యూలో నెగ్గి 1998లో ఏపీఎస్‌పీ ఎస్సైగా ఉద్యోగం సంపాదించుకున్నారు. పోలీసుఅకాడమీలో అనేకమంది సిబ్బందికి శిక్షణ ఇస్తూ బెస్ట్ ఆల్‌రౌండర్‌గా పోలీసుశాఖ గుర్తింపు ఇవ్వడంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. అకాడమీలో పనిచేస్తున్న సమయంలో రాష్ట్ర డీజీపీలుగా సాంబశివరావు, గోపినాధరెడ్డి, రాజు త్రివేది, రతన్ ల చేతులమీదుగా రివార్డులు అందుకున్నారు. 10యేళ్ళ పాటు అకాడమీలో ఉద్యోగం చేస్తూనే తన తోబుట్టువులైన ఇద్దరు చెళ్ళిల్ల పెళ్లిల్లు కూడా చేయడం జరిగింది. అనంతరం తొలుత 2012లో సివిల్ ఎస్సైగా అప్పటి ఉమ్మడిఖమ్మంజిల్లాలోని పూర్తి గిరిజన ప్రాంతం అయిన మోతుగూడెంలో సివిల్‌పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఆ శాఖ ఉన్నతాధికారులు నియమించారు. ఆ సమయంలో గిరిజన ప్రాంతంలోని ప్రజలతో మమేకమై పనిచేసే అవకాశం లభించింది. 90యేళ్ళుగా గిరిజన వాసులను పట్టిపీడిస్తున్న సమస్యను పరిష్కరించి గిరిజనుల మన్ననలు

పొందారు. అక్కడ ఉన్న ఒక పెద్ద లోయలో నీరుచేరి మురికికూపంగా మారడంతో గిరిజనులు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా బారిన పడి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసి తుమ్మాగోపి ప్రత్యేక చొరవతీసుకొని ఆలోయను పూడ్చటంతో ప్రజలకు ఉపసమనం కలిగించారు. అనంతరం 2012లో వైరాలో సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించారు. ఆసమయంలో వైరా క్రాస్‌రోడ్డులో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను గమనించిన ఆయన క్రాస్‌రోడ్డునుండి అరకిలోమీటర్ దూరంపాటు రోడ్డు మధ్యలో డ్రమ్ములు పెట్టించి డివైడర్‌గా ఏర్పాటుచేశారు దీంతో ఆ ప్రదేశంలో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అరికట్టి ఎంతోమంది వాహనచోదకుల మన్ననలను పొందారు. అలాగే వైరా ప్రధానకూడలిలో ఉన్న కూరగాయలు విక్రయించుకొనేందుకు వ్యాపారులు రోడ్డును ఆక్రమించి ప్రజలు, విద్యార్ధుల రాకపోకలకు సమస్యలు సృష్టించే వారు. ఆ సమస్యలను పరిష్కరించినందుకు అనేకమంది ప్రయత్నించినప్పటికి రాజకీయ ఒత్తిడిల వల్ల అదే పరిస్థితి కొనసాగింది. అయితే సబ్‌ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న గోపి రాజకీయ ఒత్తిడిలను లెక్కచేయకుండా సమస్యను సున్నితంగా పరిష్కరించి ప్రజల అభిమానాలు చూరగొన్నారు. ఆయన చూపిన ఫ్రెండ్లీపోలీసింగ్ విధానం వలన సామాన్యులు సైతం నేరుగా పోలీసుస్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకొని పరిష్కారం పొందేలా అవకాశం కల్పించారు. అంతేగాక సీపీఐఎంఎల్ మావోయిస్టు అగ్రనాయకుడు శ్రీరాముల శ్రీనివాస్‌ను ప్రాణాలకు తెగించి పట్టుకొని పోలీసు ఉన్నతాధికారులు, ప్రజలచే శబాష్ అనిపించుకున్నారు. ఆనాటి రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా "కఠినసేవాపథకం" అవార్డు అందుకున్నారు. వైరానుండి బదిలీపై వెలుతున్న సమయంలో వైరా ప్రజలు తమకుటుంబ సభ్యుడు బయటికి వెల్తుంటే ఎలా తల్లడిల్లిపోతారో అలాగే విలపించిన సంఘటన నేటికి ఆయన మదిలో ఉండిపోయింది. అనంతరం బదిలీపై ఖమ్మం ట్రాఫిక్ వెల్లిన అనంతరం ఖమ్మంలోని బొమ్మనసెంటర్, కూరగాయల మార్కెట్, మయూరీ సెంటర్ లలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం జరిగింది. ఆయా సెంటర్‌లలో నిత్యం వేలాది మంది ప్రయాణికులతో రద్దీగా ఉంటు ప్రమాదాలు జరుగుతూనే ఉండేవి ఆ ప్రమాదాలు నివారించడంలో ఆయన ప్రత్యేక కృషిచేశారు. అలాగే ఫుట్‌పాత్‌లపై ఉండే చిరువ్యాపారులతో నిత్యం ఎదురౌతున్న అనేక సమస్యలను ఎన్నో ఒత్తిడిలను అధికమిస్తూ ఆ సమస్యలను పరిష్కరించి అక్కడి ప్రజల ఆదరాభిమానాన్ని చూరగొన్నారు. ఖమ్మం ట్రాఫిక్‌నుండి రూరల్ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆపోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాలలో కుల, మత, సామాజిక, రాజకీయ పరమైన ఘర్షనలు నిత్యం జరుగుతుండేవి అలాంటి సమయంలో నేరస్తులపై ఉక్కుపాదం మోపి శాంతి భద్రతలను చక్కబెట్టారు. నిత్యం ప్రజలతో మమేకమవుతు అందరికి దగ్గరయ్యారు. ప్రజలు ధైర్యంగా పోలీసుస్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను పరిష్కరించే అవకాశాన్ని కల్పించారు. అనాధలు ఎవరైన చనిపోతే దహనసంస్కారాలకోసం తానే స్వంతంగా డబ్బులు ఇచ్చి అంత్యక్రియలు జరిగేలా చూసేవారు. వరంగల్ క్రాస్‌రోడ్, నాయుడుపేట ప్రాంతాలలో తరచు ప్రమాదాలు జరుగుతున్న వాటిని నివారించేందుకు డివైడర్లు ఏర్పాటుచేయడం వల్ల ఆయా రెండు సెంటర్‌లు ఒక జంక్షన్‌గా ఏర్పాటు అయ్యేందుకు ప్రత్యేక చొరవచూపారు. ఖమ్మంజిల్లా రెండుగా విడిపోయిన సమయంలో ఆజిల్లాలో నూతనంగా ఏర్పడిన రఘునాధపాలెం పోలీసుస్టేషన్‌కు ఎస్సైగా వెల్లారు. ఆమండలంలో తరచు దారిదోపిడి ముఠాలు తిరుగుతుండేవారు. అయితే ఆముఠా సభ్యులతో కొంతమంది విధ్యార్ధులు చేతులు కలిపి తమ జీవితాలను నాశనం చేసుకొనే పరిస్థితి ఉండేది. స్టేషన్ పరిధిలోని ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలో నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రజలతో కలిసి ఆ సమస్యను పరిష్కరించడం జరిగింది. నిత్యం గ్రామాలను పర్యటిస్తూ ప్రజలతో మమేకమై ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా అక్కడికక్కడే ఆ సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారు. పాపటపల్లి గ్రామంలో లైబ్రరీని ఏర్పాటుచేసి కొన్ని వేల రూపాయలు విలువచేసే కాంపిటేటివ్ పుస్తకాలను సేకరించి అందులో ఏర్పాటు చేయించారు. క్రీడా మెటీరియల్ ఏర్పాటుచేసి అనేక మంది విద్యార్ధుల ప్రభుత్వ ఉద్యోగాలు పొందేవిధంగా చేసి తన చిననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో విధినిర్వహణ చేపట్టడంతో పాటు శాంతిభద్రతలు కాపాడుతూ నిందితులకు శిక్షలు పడేలా చేసి బాధితులకు న్యాయం చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరిగిన కొన్ని నిముషాలలోనే ప్రమాద స్థలానికి చేరుకొని 108కోసం ఎదురుచూడకుండా క్షతగాత్రులను తన వాహనంలోనే ఎక్కించుకొని ఆస్పత్రికి తరలించి వైద్యసౌకర్యం అందేలా చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అనంతరం ప్రమోషన్‌పై భద్రాద్రికొత్తగూడెంలోని గుండాలలో సర్కిల్‌ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. గుండాల మండలంలో మావోయిస్టుపార్టీ నక్సల్స్ ప్రభావం ఉండేది. మండలంలో గిరిజన ప్రజల బాధలు చూడలేక అనేక స్వచ్ఛంద సంస్థలను సంప్రదించి వారి సహకారంతో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. నిత్యం వాగులు పొంగి పొర్లుతండడంతో గర్భిణీలకు అత్యవసర సమయాలలో తీసుకెల్లాలన్న చనిపోయిన వారికి దహనసంస్కారాలు చేయాలన్న వాగులు దాటిపోవాల్సిన పరిస్థితి ఉండేది. ఆ పరిస్థితి గమనించిన గోపి స్వచ్ఛంద సంస్థల సహకారంతో వాగు దాటించేందుకు వీలుగా ట్రక్కర్లను ఏర్పాటు చేయించారు. ప్రభుత్వ పాఠశాలలకు, కస్తూరిబా పాఠశాలలకు డిజిటల్ టీవీలు ఏర్పాటుచేయించడంతో పాటు మహిళలకు కుట్టుమిషన్‌లు ఇప్పించి వారి ఆర్ధిక పరిస్థితులను మెరుగు పరిచేందుకు ఎంతగానో కృషిచేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులకు మెడిటేషన్ తరగతులు ఏర్పాటుచేయించి వారిలో దాగివున్న మేధస్సును పెంచుకునేందుకు కృషిచేశారు. గిరిజన యువతీ, యువకులకు సరైన శిక్షణ లేక ఉపాధి పొందలేని పరిస్థితుల వారికి శిక్షణ తరగతులు ఏర్పాటుచేయించి పోలీసుఉద్యోగాలు సాధించుకునేలా చేసి వారిలో స్ఫూర్తి పెంచి వారు భవిష్యత్తులో అత్యున్నత స్థానంలో నిలిచేందుకు తీర్చిదిద్దారు. పేదవిద్యార్ధులకు దుస్తులు, ఆటవస్తువులు అందించారు. ఆయన ఇటీవల కార్మిక ప్రాంతం అయిన కొత్తగూడెం టుటౌన్‌కు సీఐగా బదిలిపై వచ్చారు. నిత్యం ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు నెరుపుతూ శాంతిభద్రతలు కాపాడేందుకు నీతి, నిజాయితీగా వ్యవహరిస్తూ నేరస్తులకు సింహస్వప్నంగా ఉన్నారు. బాధితులకు కుటుంబసభ్యునిగా నిలుస్తూ ఫ్రెండ్లీ పోలీసు అంటే ఈ విధంగా ఉండాలి అనుకునేలా తన బాధ్యతలను నిర్వరిస్తున్నారు. ఇప్పటి వరకు తాను పనిచేసిన ప్రాంతాలలో ప్రజలు తనను తన స్వంత మనిషిగా, గ్రామవాసిగా కుటుంబంలో ఒకరిగా పిలుచుకునే వ్యక్తిగా ఆదరాభిమానం పొందడం గమనార్హం. ఇటీవల అమాయక మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యల సంఘటనలకు స్పందించిన రాష్ట్రపతి రామ్‌నాద్‌కోవింద్ అలాంటి నేరాలకు పాల్పడే వారు ఎంతటి వారైనప్పటికి మరణశిక్షలు తప్పవని చేసిన ప్రకటనలతో సీఐగోపి తన వంతు కర్తవ్యంగా అలాంటి ఆలోచనలతో పాటు నేరాలకు పాల్పడాలన్న వ్యక్తులకు భయం పట్టుకునే విధంగా బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం అందరిని ఆకట్టుకుంది. కాగా తుమ్మాగోపి నీతి నిజాయితీగా పనిచేయడమే కాకుండా బాధలలో ఉన్న ప్రజలకు గ్రామీణులకు సేవలందించిన విధానానికి స్పందించిన హైదరాబాదుకు చెందిన ఏసీఈ డయాసిస్ వారి థియోజికల్ కళాశాల ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్‌ఆర్చ్‌బిషప్ సీహెచ్ విజయ్‌మోహనరావు చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందించారు.


ఈ సందర్భంగా హ్యూమన్‌రైట్స్ సభ్యులతో మాట్లాడుతూ సంస్థ తరుపున ఎలాంటి సామాజిక కార్యక్రమాలు చేసిన నాపరిధిలో తప్పకుండా సహాయ,సహకరాలు అందచేస్తానని తెలిపారు. అందుకు సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. –మొహమ్మద్ నసీర్‌మియా

# యాంత్రిక జీవన సమస్యలకు 'యోగా' చక్కని పరిష్కారం


డాక్టర్ వి కనకరాజు రాజమండ్రి

కాలంతోపాటు ఆధునిక మానవుని జీవితం కొత్తపుంతలు త్రొక్కుతోంది. నూతన ఆలోచనలు,ఆవిష్కరణలు,సౌకర్యాలు మనిషి జీవితాన్ని సుఖమయం చేస్తున్నాయి. తన పరిజ్ఞానంతో ఖండంతరాలను దాటి గ్రహాంతరాలను చేధిస్తున్న మానవుడికి తాను కనుగొన్న సాధనాలు తనకు, పర్యావరణానికి శాపంగా పరిణమిస్తున్నాయి. ఉరుకుల,పరుగుల జీవన విధానం విపరీతమైన దుష్పలితాలకు కారణమౌతుంది. అస్తవ్యస్తమైన ఆహారపు అలవాట్లు అనారోగ్యానికి దారితీస్తున్నవి. ఒక రోగానికి మందు కనిపెడితే వందరోగాలు పుట్టుకొస్తున్నాయి. క్షణం తీరికలేని మనిషి శరీరకంగా,మానసికంగా ఎన్నో ఒడుదుడుకులకు లోనవతూ అనేక జబ్బులకు గురవౌతున్నాడు. ప్రపంచానికి 'విజ్ఞానాన్ని'అందించిన భారతదేశ సంస్కృతి,సంప్రదాయాలు, ఆచారాలు ప్రక్కనబెట్టి సనాతన ధర్మం అందించిన శాస్త్రాలు,సాంకేతికతను నిర్లక్ష్యం చేసి పాశ్చాత్య విష సంస్కృతిని, ఆహారపు అలవాట్లు,ఆచారాలను గుడ్డిగా మనపై రుద్దుకొని,కోలుకోలేని స్థాయికి మనం దిగజారిపోతున్నాం. ప్రపంచం అంతా భారతదేశంవైపు చూస్తుంటే మనం మాత్రం ఇతరులవైపు చూస్తున్నాం. ఏదేశానికి లేని ఒక బలమైన కటుంబ వ్యవస్థ భారతదేశ ప్రత్యేకత. నిర్దిష్టమైన నియమనిబంధనతో కూడిన ఆహారపు అలవాట్లు,ఆచారాలు,పండుగలు,పబ్బాలను ఆచరించిన మనపూర్వీకులు ఎంతో సుఖవంతమైన, ఆరోగ్యకరమైన ఆహ్లాదభరితమైన జీవనాన్ని సాగించారు. కాని నేడు వెలుగులోకి వచ్చిన ఆవిష్కరణాలు,ఆధునిక సౌకర్యాలు, ఆహారపు అలవాట్లు, మానవ సంబంధాలను దెబ్బతీయడమే కాకుండా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. వాతావరణ కాలుష్యం,ఆహార పదార్థాల కల్తీ తదితర అంశాలు ప్రమాదఘంటికలు, మ్రోగిస్తున్నాయి. అంతుచిక్కని వ్యాధులతో మానవుడు కుదేలవుతున్నాడు. సరిగ్గా ఇటువంటి సమయంలో యోగం (యోగా)ను గొప్ప పరిష్కారాన్ని చూపించగల సాధనంగా ప్రపంచం గుర్తించింది. 'యోగము' అనుపదము 'యుజ్'అను సంస్కృతి ధాతువు నుండి పుట్టినది. 'యుజ్' అంటే కలుపుట అని అర్థం. జీవాత్మ,పరమాత్మలను ఏకం చేయడమే 'యోగం' భారతీయ షడ్దర్మనాల్లో యోగశాస్త్రం ప్రధానమైన ధర్శనం. దర్శనం అంటే భగవంతుణ్ణి సాక్షాత్కరింపచేసేది. భగవంతునితో మానవుడి జీవిత్మాయొక్క కలయిక యోగం. పతంజలి మహర్షి రాజయోగాన్ని అష్టాంగయోగంగా శస్త్రీయంగా యోగసూత్రాలు అనే గ్రంథంలో క్రమబద్దీకరించాడు. యోగాతోని విభాగములకు అష్టాంగయోగమని పేరు. యామము,నియమయు,ఆసనము,ప్రాణాయామము,ప్రత్యాహారము,ధారణ, ధ్యానము,సమాధి,అనునవి యోగమునకు ఎనిమిది అంగములు. ఇవి శరీరమునకు సమగ్రమైన ఆరోగ్యాన్ని ,మనస్సుకు స్థిరత్వము, జ్ఞానమునకు స్పష్టత ఏర్పడును. యోగాభ్యాసము చేసిన మన ప్రాచీన ఋషులు ఆహారాన్ని, జలాన్ని,గాలిని త్యజించి కూడా బ్రతక వచ్చని,కుండలినీ శక్తిని మేల్కొలిపి మానవాతీత శక్తులు సంపాదించారనడానికి అనేక సాక్ష్యాధారాలున్నాయి. ఇంతటి మహోత్తరమైన 'యోగా'ను గుర్తించి ఐక్యరాజ్యసమితి జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగాదినోత్సవంగా ప్రకటించడం జరిగింది. దీనికి కృషిచేసిన మన ప్రధాని'నరేంద్రమోడి'నిజంగా అభినందనీయులు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా కోట్లమంది మానసిక శారీరక సమస్యలతో సతమతమౌతున్న వారికి 'దివ్యౌషదంగా' యోగాను మనదేశం అందించింది. పతంజలి మహర్షికంటే ముందు హిరణ్యగర్భుడు యోగాన్ని గూర్చి ఉపదేశించినట్లు యాజ్ఞవల్క్యస్మృతి తెల్పుతుంది.'యోగశ్చిత్తవృత్తి నిరోధ: అని పతంజలి మహర్షి సూత్రీకరించాడు. చిత్తవృత్తులను నిరోధించుటయే 'యోగము'అని అర్థము. చిత్తము అంటే మనస్సు. ఇది ఏదోఒక విషయాన్ని నిత్యం ఆలోచిస్తునే ఉంటుంది. ఆయా విషయజ్ఞానములే చిత్తవృత్తులు. యోగాలో చిత్తవృత్తులు నిరోధించబడతాయి. ఇందులో సంప్రజ్ఞాత సమాదియందు రాజస,తామస వృత్తులు నిరోధించబడి సాత్వికమైన వృత్తులు చూసించును. అసంప్రజ్ఞాత సమాధియందు అన్ని విధముల వృత్తులు నిరోధించబడును. ప్రపంచీకరణ ప్రభావంతో మానవుడు కొన్ని సందర్భాల్లో మృగంగా మారిపోతున్నారు. కోరికలు అనే గుర్రాలకు కళ్ళెం వేయలేక పోవడమే దీనికి కారణం. పతంజలి మహర్షి తన యోగ సూత్రాలతో శారీరక,మానసిక ఆరోగ్య స్థితిలో 5రకాల దు:ఖములను,తొమ్మిది అడ్డంకులను లోపములుగా చెప్పడం జరిగింది. వీటినుండి విముక్తిని కల్గించేదే యోగా.దీనిని అంకిత భావంతో అభ్యసిస్తే మనిషికి శరీరము,మనస్సు,బుద్ధిలోని మలినములు తొలగించబడి ఆత్మ జ్ఞానము ప్రాప్తిస్తుంది.

**'యమ నియమాసన ప్రాణయామ ప్రత్యాహరధారణాధ్యాన సమాధయో ష్టావఙ్గాని'**


MD. Yakoob Pasha Dist. President
MD. Abdul Ghani Dist. Gen.Secretary

## మైనార్టీ జిల్లా అధ్యక్షుడిగా యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ ఘని ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం,హ్యూమన్‌రైట్స్,జులై :– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యందు జిల్లా మైనార్టీ సంక్షేమ సంస్థను కొత్తగూడెం నందు ఏర్పాటుచేసినారు. ఇట్టి సమావేశంలో పాల్గొన్న పలు మండలాలకు చెందిన ముస్లిం సోదరులు అందరు కలసి జిల్లా గౌరవ అధ్యక్షునిగా యూసుఫ్ షరీఫ్ (ఎక్సలెంట్ స్కూల్ మణుగూరు), జిల్లా అధ్యక్షునిగా పాల్వంచకు చెందిన అంజుమాన్ కార్వాన రజా సంస్థ అధ్యక్షులుగా ఉన్న యాకూబ్‌పాష , జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూర్గంపహాడ్‌కు చెందిన అబ్దుల్ ఘని (కో–ఆప్షన్ మెంబర్), వర్కింగ్ ప్రసిడెంట్‌గా డీఎమ్ఐసీ సీఈఓగా ఉన్న ఎండీ.హుస్సేన్‌ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసమావేశంలో 23 మండలాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# మానవహక్కుల కోర్టుల ఏర్పాటుపై మీ వైఖరేమిటీ..? కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన 'సుప్రీం కోర్టు'



న్యూఢిల్లీ,హ్యూమన్ రైట్స్,జూలై :దేశంలోని అన్ని జిల్లాల్లో మానవహక్కుల కోర్టుల ఏర్పాటుపై మీ వైఖరి ఏమిటని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అన్ని జిల్లాలో మానవహక్కుల కోర్టు ఏర్పాటు తప్పనిసరి అని అంటూ దాఖలైన పిటిషన్‌ను 8వ తేది సోమవారంనాడు దేశ అత్యున్నత న్యాయస్థానం విచారించింది. మానవహక్కుల పరిరక్షణ చట్టం కింద ఈ కోర్టుల ఏర్పాటు తప్పనిసరి అని భావించిన సుప్రీంకోర్టు ఇందుకు అనుగుణంగా వ్యవహించేందుకు వీలుగా కేంద్రానికి ఆదేశించింది. చీఫ్ జస్టిస్ అనిరుద్ధ బోస్‌తో కూడిన బెంచ్ దేశంలోని 29రాష్ట్రాల్లో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు (ఎస్.పీపీలు)ను నియమించాలని నోటీసు జారీ చేసింది. మానవహక్కుల ఉల్లంఘన కింద దాఖలైన కేసులను మూడు నెలల్లోగా విచారించేందుకు వీలుగా అన్ని జిల్లాల్లో మానవహక్కుల కోర్టులను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని బెంచ్ స్పష్టం చేసింది. భావికా ఫోర్ అనే న్యాయశాస్త్రం విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై దేశంలోని 29రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాల్లో గల 725 జిల్లా కేంద్రాల్లో నిర్ణీత కాలంలోగా మానవహక్కుల కోర్టులను తక్షణం ఏర్పాటుచేసి,తగినన్ని నిధులు సమకూర్చాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అదే విధంగా దేశంలోని అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్లకు సైతం ఈ మేరకు ఆదేశాలు జారీ చేయాలని సదరు న్యాయ విద్యార్థిని తన పిటిషన్‌లో సుప్రీంను అభ్యర్థించారు. ఇదిలావుండగా, జాతీయ మానవహక్కుల కమీషన్(ఎన్‌హెచ్‌ఆర్‌సి)దృష్టికి 2001నుంచి 2010 వరకు వచ్చిన కేసుల్లో 14,231 మంది పోలీసుల కస్టడీలోనే మరణించగా, 12,727 మంది జ్యుడీషియల్ కస్టడీలో మరణించారు. ఈ అంశాలన్నిటినీ పరిగణలోనికి తీసుకుని దేశవ్యాప్తంగా జిల్లా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మానవహక్కుల కోర్టుల ఏర్పాటుకు స్పందన తెలపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.



జె శ్రీనివాస్ తూర్పుగోదావరి

# పిల్లలకు వాస్తవిక జీవితంపై అవగాహన అవసరం

వాస్తవిక ప్రపంచం గురించి మన పిల్లలకు అవగాహన కలిగేలా తల్లితండ్రులు ఏం చేస్తున్నారు..? ఒక్కమాటలో చెప్పాలంటే మన పిల్లల్ని పబ్లిక్ ట్రాన్స్‌పోర్టులో ప్రయాణించనివ్వం. రోడ్డు ప్రక్కన అమ్మే ఆహార పదార్థాలను తిననివ్వం. తెలుగు సరిగ్గా మాట్లాడనివ్వం. మన భాష మాట్లాతితే మనకు నచ్చదు. వాళ్ళకి పేదరికం అంటే తెలియదు. పనివాళ్ళకు ఆజ్ఞలు జారిచేయడం తప్ప వాళ్ళతో మాట్లాడటం తెలియదు. ఇదేగా మనం మన పిల్లలకు నేర్పేది...? ఈ రోజుల్లో పదేళ్ళ వయస్సున్న పిల్లలు కూడా ఏనాడు ఒంటరిగా షాపుకి వెళ్ళి కిరాణా సామాన్లు కొనుక్కునిరావటం చూడలేదు. ఒక్కసారి మీరు గుర్తుచేసుకొండి. ఏ వయసులో మీరు కిరాణా షాపుకి వెళ్ళారు...? అమ్మ చీటిరాసి ఇస్తే అవన్నీ జాగ్రత్తగా సంచిలో వేసుకొని లెక్కచూసుకొని వచ్చేవారు...! మరి అదే పని మన పిల్లలు చేయలేరా...? మన తల్లితండ్రులకి మన మీద ఉన్న నమ్మకం మనకు మన పిల్లల మీద లేకపోవడం కారణం మన పెంపకం మీద మనకున్న అపనమ్మకం. మన తల్లి తండ్రులకు ఉన్నది తమ పెంపకం మీద ఉన్న నమ్మకం. 500 మీటర్ల దూరంలో ఉన్న ప్రదేశానికి కూడా జిపిఎస్ ట్రాకింగ్ పెట్టుకొని వెళ్తున్నారు. ఎందుకంటే తప్పిపోతారనే భయాన్ని పిల్లలలో మనమే సృష్టించి సొంతంగా ఆలోచించే అవకాశాన్ని కోల్పోయేలా మనమే చేస్తున్నాం. జీవితంలోనూ వృత్తిలోను క్లిష్టపరిస్థితి ఎదురైనప్పుడు వాళ్ళు సమస్యలను ఎలా ఎదుర్కొంటారు...? మనకి మనమే ఒక కృత్రిమ దీవిని సృష్టించి మన తరువాత ఏమి తెలియని వాళ్ళగా పిల్లలను తయారు చేస్తున్నాము. ఇలా కొనసాగితే భవిష్యత్తులో దేశంలో మేధోవలసలు తప్ప మేధావులు పొలరైజేషన్ ఉండదు. అంతెందుకు సమాజంలో మేధావులు తమను తాము మలచుకొని విజేతలుగా ఎదిగినవారు కూడా తమ పిల్లలకు తమ మూలాలు నేర్పడంలేదు. తాము పడిన కష్టం తమ పిల్లలు పడకూడదు అనుకుంటున్నారు. తప్ప తమ విజయానికి కారణమైన అసలు విషయాలను(పడిన కష్టాలను) మరచిపోతున్నారు. అలా అని ఒకడు రిక్షాత్రొక్కి పైకి వచ్చాడని తమన పిల్లవాడిని రిక్షాత్రొకమని అర్థంకాదు. కనీసం ఒక్కసారి రిక్షా ఎక్కించి అది త్రోక్కేవాడి కష్టాన్ని చూపించండి. జీవితంలో రాణించాలన్నా ఆనందంగా,ధైర్యంగా ఉండాలన్న కావల్సింది మంచితనం మాత్రమే కాదు. వాస్తవిక ప్రపంచం మీద అవగాహన. మన మూలాల గురించి జ్ఞానం కలిగి ఉండాలి. మన దేశానికి ఆయువుపట్టు గ్రామాలు. అక్కడున్న మనుషులు వారి జీవిత విధానాలు తెలియపరచి మీ పిల్లలు ఏ రంగంలో నిపుణులు అవ్వాలో తేల్చుకోవలసింది మీరే కాబట్టి మన పిల్లలకు సమాజంలో "వాస్తవిక జీవితాన్ని" అలవాటు చేద్దాం.



శివకుమార్ వర్మ పొత్తూరి, హైదరాబాద్

# ఆసుపత్రి వ్యర్థాల వలన ప్రాణాంతక వ్యాధులు..! పట్టించుకోని అధికారులు


కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై :– ఒక పక్క ఆసుపత్రులు మనుషుల ప్రాణాలను కాపాడుతుంటే, మరో పక్క వివిధ ఆసుపత్రులు వాడిన వ్యర్థాలు సమాజానికి ప్రాణాంతకంగా మారడం మానవ సమాజంలో ఓ పెద్ద విషాదకరమైన అంశం. సరిగ్గా శుద్ధి (ట్రీట్)చేయని,సరైన పద్ధతిలో అంతం చేయని ఆస్పత్రి వ్యర్థాల వల్ల హెచ్ఐవి ఎయిడ్స్ వంటి భయంకరమైన వ్యాధులతో సహా అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు ఘంటాపథంగా చెబుతున్నారు. వివిధ ఆస్పత్రుల వారు నిర్లక్ష్యంగాను, చట్ట విరుద్ధంగానూ పడేసే సిరంజులు, బ్యాండేజీలు, దూది ఉండలు, రక్తం సమూనాలు, ఇంకా ఇతర వస్తువుల వల్ల – టైఫాయిడ్,నీళ్ళ విరోచనాలు, క్షయ,నమోనియా, టెటనస్, కోరింత దగ్గు లాంటి వ్యాధులు బాగా ప్రబలుతాయి. అయినప్పటికీ, ఆస్పత్రి వ్యర్థాలను సరైన పద్ధతిలో డిస్పోజ్ చేయడం అనేది కొంచెం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో అనేక ఆస్పత్రుల వారు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇటీవలి అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ఇది ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం అయినందువల్ల ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలి ఈ సమస్యపై ప్రత్యేకంగా దృష్టి సారించడం మంచిది. ఈ విషయంలో ప్రజలు కూడా బాగా చైతన్యవంతం కావలసిన అవసరం ఉంది.

# సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లో హ్యూమన్ రైట్స్‌పై అవగాహన సదస్సు



హైదరాబాద్,హ్యూమన్ రైట్స్,జూలై :– 6వతేదిన మొయినాబాద్ మండలంలోని తోలుకట్ట గ్రామంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ యాజమాన్యం హ్యూమన్ రైట్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ మరియు తెలంగాణ స్టేట్ ఉమెన్ సెల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి మాలతిలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో స్కూల్ యాజమాన్యం,స్కూల్ సిబ్బందితోపాటు స్కూల్ విద్యార్థిని,విధ్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ సందర్భముగా శ్రీమతి మాలతిలత బాలల హక్కులపై అవగాహనను కల్పించారు. సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న అరాచకాలు జరుగుతున్నాయని వాటిని స్త్రీ తనను తాను రక్షించుకొగలిగే సామర్ధ్యం పెంచుకొవాలని, ఇందుకోసం కరాటే నేర్చుకొని తమని తాము సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి రాజ్యాంగం హక్కులు కల్పించిందని వాటిని ప్రతీ ఒక్కరికి అర్ధమైయ్యేలా , ప్రతీ ఒక్కరూ వారి వారి హక్కులను పొందేలా సంస్థ కృషిచేస్తుందని ఆ క్రమంలో రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో హ్యూమన్ రైట్స్‌పై అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాయింట్ డైరెక్టర్ కొంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# జమాతే ఇస్లామి హింద్ కొత్తగూడెంశాఖ నూతన అధ్యక్షులుగా అబ్దుల్ సమద్



భద్రాద్రి కొత్తగూడెం,హ్యూమన్ రైట్స్,జులై :– భద్రాద్రికొత్తగూడెం జిల్లా జమాతేఇస్లామి హింద్ 2019–2021 సంవత్సరంకు గాను నూతన అధ్యక్షులుగా అబ్దుల్‌సమద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జమాత్ అందించిన సేవలను ఇకముందు కూడా దృఢ సంకల్పంతో సభ్యుల సహకారంతో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రేయోభిలాషులు మిత్రులు, ముస్లిం ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## *SERVICE EXCELLENCE AWARD PRESENTED TO DR.JOHNSON V EDICULA*



Kerala,Human Rights,July:- Kerala State Chairman and National Council Member of Human Rights Protection Council of India(HRPCI) Dr.Johnson Vaalayil Edicula bagged service Excellence award from Bharatheeya Human Rights Protection Council on Yestyerday. Retd DGP Dr. Alexander Jacob Presented Award. Award includes Rs 10000.00 and trophy.

State Chairman of BHRPC Mr. R.Radhakrishna pilla presented appreciation certificate. Mr.A.Gopakumar, Varghese Shaktimangalam presided and Mr. Murali Kudasanad,Adv.M.S.Unnithan, Adv.M. Sunil, Raju Valakkamaatam,were spoke.

Award is recognized for his outstanding service in the field of Social, Charitable, educational, environmental and Human rights activities an social activist for the past 23years.

Dr.Johnson V Edicula is the Secreatary General of Guinness & World Record Holders'Association an Chairman,Minority Cell of National Forum for Social Justice. And also has main role in various organisation. He bagged Best Youth Awards from YWB,Govt of Kerala and NYK, Government of India in 2016. And also food Samaritan Award from Catholic Federation of India.

# మానవత్వం పరిమళించిన వేళ.. డిప్యూటీ కలెక్టర్‌గా సింధు సుబ్రమణ్యం



అమరావతి,హ్యూమన్ రైట్స్,జూలై :– ముఖ్యమంత్రి వై.స.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన దగ్గర నుండి ప్రజల మనోభావాలను గౌరవిస్తూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూనే తన తండ్రితోపాటు మరణించిన వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనుపరిచి, వారి కన్నీటిని తుడిచే విధంగా ప్రేమను పంచుతూ తను చేయ్యగలిగిన సహాయాన్ని చేస్తూ గొప్ప మనస్సుతో మానవత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈసందర్భముగా దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డితోపాటు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఐ.ఎ.ఎస్.అధికారి సుబ్రమణ్యం కుమార్తె సింధు సుబ్రహ్మణ్యంకు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2009 సెప్టెంబర్2న వై.స.రాజశేఖర్‌రెడ్డితోపాటు ప్రమాదంలో మరణించిన ఆయన కార్యదర్శి సుబ్రహ్మణ్యం గురించి అందరికి తెలిసిందే. కారుణ్య నియామకం క్రింద సింధూ సుబ్రహ్మణ్యంకు గ్రూప్ వన్ ఉద్యోగమిస్తూ ఆదేశాలిచ్చిన రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్.




# చాణక్య నీతి...

***విద్యార్థులు వారి జీవితాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఖచ్చితంగా ఇవి పాటించాలి.***

విద్యార్ధి దశ అనేది ప్రతి మనిషికి ఒక టర్నింగ్ పాయింట్. ఏ వ్యక్తి అయితే అది స్త్రీ అయిన పురుషుడైన ఆ దశను జాగ్రత్తగా దాటుతాడో లేక తన ఫ్యూచర్ కోసం ప్రక్క ప్రణాళికలు వేసుకుని చెడు అలవాట్లకు బానిసైపోకుండా మంచిగా తన జీవితాన్ని కాపాడుకుంటూ అడుగులు వేస్తాడో ఆ వ్యక్తి జీవితం ఇతరులకు ఆదర్శవంతంగా ఉంటుంది. నిజానికి ఏ వ్యక్తికి విద్యార్ధి దశ అనేది దేవుడిచ్చిన వరంగా భావించి ఆ విద్యార్ధి దశను పాడుచేసుకుంటుంటారు. నిజానికి ఈ దశలోనే సరైన రీతిలో క్రమపరిచే తల్లితండ్రులు,ఉపాధ్యాయుల మాటలు వారికి కఠినంగా ఉంటాయి. చాలామందికి మంచి చేప్పేవారు, నేర్పేవారు లేకపోవడంవల్ల తమ జీవితాలను పాడుచేసుకుంటుంటారు. ఏవిద్యార్ధి కూడా తన జీవితాన్ని పాడుచేసుకోకూడదనే ఉద్ధేశ్యంతో 'చాణక్య నీతి అనే శీర్షికను' మీకు అందిస్తున్నాము. ఎందుకంటే క్రీస్తు పూర్వము 300సంవత్సరాల క్రితం ఆచార్య చాణక్యుడు ప్రజలకు తన అనుభవంలోనుండి నేర్చుకున్న పాఠాలు.మీకు అందిస్తున్నాము. ఇవి పాటిస్తే మంచిగా జీవితంలో స్థిరపడుటకు పునాదులు వేసుకోవచ్చు. అందుకు ఆచార్య చాణుక్యుడు ఇచ్చిన సూచనలు : **1.శృంగారం పట్ల అసక్తి ఉండదు. 2.మనిషికి శత్రువు-కోపం, 3.దురాశ,4.రుచి,5.అలంకరణ,6.వినోదం,7.నిద్ర మనశ్శాంతి,**

**1.శృంగారం పట్ల అసక్తి ఉండదు :-** విద్యార్ధి దశలో శృంగారం పట్ల అసక్తి కలిగి ఉండకూడదు. ఏ విద్యార్ధి అయితే శృంగారం పట్ల అసక్తి పెంచుకుంటాడో ఆ వ్యక్తి తన జీవితంలో సరైన విద్యాను అభ్యసించలేడు. కారణం అతని మనస్సు శృంగారపైనే ఉంటుంది.

**2.మనిషికి శత్రువు-కోపం:-** ప్రతి మనిషికి శత్రువు కోపమే. ఎందుకంటే కోపం వచ్చిన వెంటనే మనిషిలో ఆలోచన శక్తి,అర్ధంచేసుకొనే శక్తిని కోల్పొతారు.కాబట్టి కోపంనకు దూరంగా ఉండాలి. శాంతంగా ఉండుటకు ప్రయత్నించాలి.

**3.దురాశ :-**దురాశ దు:ఖానికి చేటు అని పెద్దలు చెప్పకనే చెప్పారు.విద్యార్ధులకు ఏ పరిస్ధితులలోను దురాశ ఉండకూడదు. అది మనిషిని తప్పుగా ప్రవర్తించడానికి దారితీస్తుంది.

**4.రుచి:-**విద్యార్ధి జీవితాన్ని ఒక తపస్సులా భావించాలి. కాబట్టి రుచికరమైన ఆహారమును గూర్చి ఆలోచించడం మానేయాలి. ఎందుకంటే అవి మన శరీరా భాగాలను పాడుచేసి ఆనారోగ్యాన్ని కలుగజేస్తాయి.కాబట్టి సంతులిత ఆహారాన్ని మాత్రమే తీసుకొవాలి.

**5.అలంకరణ:-**విద్యార్ధి దశలో ఎప్పుడు కూడా సాధారణ జీవినాన్ని అలవాటు చేసుకోవడం ఉత్తమమైన లక్షణం.కావలసిన దానికంటే ఎక్కువ అలంకరణ చేసుకొనేవారి మనస్సు చదువుపై ఉండదు.

**6.వినోదం:-** వినోదం ఎంత వరకు అవసరమో అంతవరకే మాత్రమే వినోదాన్ని అస్వాదించాలి. అవసరమునకు మించిన వినోదం నష్టానికి దారితీస్తుంది.

**7.నిద్ర మనశ్శాంతి:-** ఆరోగ్యకరమైన శరీరం కోసం నిద్ర ఎంతో అవసరం. దీనివల్ల మనశ్శాంతి లభిస్తుంది.చదువుపై శ్రద్ధ పెరుగుతుంది.అధికనిద్రవల్ల సమయభావం మరియు టైమ్‌కి వెళ్ళలేకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొవలసివస్తుంది.

# వ్యాధినిర్ధారణ పేరుతో రొగుల రక్తం పిండుతున్న క్లీనికల్ ల్యాబ్‌లు

***పారామెడికల్ బోర్డులో సభ్యులు కాకున్నా వ్యాధినిర్ధారణ పరీక్షలు చేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్స్***

***పభ్రుత్వ నిబంధనలు పాటించని కేంద్రాల్రు, నిదమ్రత్తులో డి.ఎం.అండ్ హెచ్.ఓ.సిబ్బంది..!***

భద్రాద్రి కొత్తగూడెం,హ్యూమన్‌రైట్స్,జులై : ప్రైవేటు వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరుతో ప్రజల రక్తం పిండుతున్నాయి. వీరికి కొందరు వైధ్యులు సహకరిస్తూ అవసరం లేకపోయిన రక్త, మూత్ర,స్కానింగ్‌ల పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఆరోగ్యం పై భయంతో మొదట మనము కోలుకుంటే చాలనీ డబ్బుల సంగతి తరువాత అనే ఆందోళనతో వైద్యులు రాసిన పరీక్షలన్ని చేయించుకుంటున్నారు. ఇలాంటి వ్యాధి నిర్ధారణ కేంద్రాల పై తనిఖీ చేయాల్సిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇరుకు గదులలో కాలం చెల్లిన పరికరాలతో నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్‌లను నడుపుతున్నారు. ల్యాబ్‌లు నడపటానికి ప్రభుత్వం కొన్ని నిబంధనలు జారీచేసింది. వీటిని పాటించకుంటే ల్యాబ్‌లను మూసివేసే అధికారం వైద్యఆరోగ్యశాఖ అధికారులకు ఉంది. ప్రతి వైద్య పరీక్షకు సంబంధించిన ఫీజు వివరాలను తప్పకుండా పొందుపర్చాలి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆద్వర్యంలో ఈ ఫీజు ఎంత ఉండాలో అనే విషయం స్థానిక సరిస్థితులను బట్టి ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ల్యాబ్ నిర్వాహకులతో సమావేషమై నిర్ధారిస్తారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారి నిర్ణయించిన ఫీజులు సరిగా ఉన్నాయో లేదా అని పరిశీలన చేసి ఈ సమావేశంలో సూచనలు ఇవ్వాలి. ఈ నిబంధనలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అమలవుతున్నన్నట్లుగా కనబడుటలేదు. ల్యాబ్‌లో వైద్యపరీక్షలు నిర్వహించే వారు డిఎంఎల్‌టీ (డిప్లొమో ఇన్‌ల్యాబ్‌టెక్నిలజీ) అర్హత పొందిన వార్రై ఉండాలి. అంతేకాకుండా వీరు పారా మెడికల్ బోర్డులో సభ్యులుగా పేరు నమోదు చేసుకొని ఉండాలి. బోర్డులో సభ్యులుగా లేనివారితోను నిర్వాహకులు ల్యాబ్‌లను నడుపుతున్నారు. మరి కొన్ని ల్యాబ్‌లయితే కాలం చెల్లిన వైద్య పరికరాలతోనే పరీక్షలను నిర్వహిస్తున్న పరిస్థితి ఉంది. సెకండ్ హ్యాండ్ పరికరాలతోనే పరీక్షలు నిర్వహస్తున్నట్లు తెలుస్తుంది. ఇలాంటి పరికరాలతో వైద్య పరీక్షలు చేసిన సరైన ఫలితాలు రాక ఒక్కొక్కసారి రోగుల ప్రాణాల మీదకు వచ్చే అవకాశం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా నడిపించే ల్యాబ్‌లపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ తనిఖీలు చేపట్టకుండా ఆలసత్వం వహిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జారీచేసిన నిబంధనలను ల్యాబ్ నిర్వాహకులు పాటించాలి. అలా పాటించినపుడు ల్యాబ్‌లను మూసివేసే అధికారం వైద్యఆరోగ్యశాఖ అధికారులకు ఉంటుంది. డీఎంఎల్‌టీ, ఎంఎల్‌టీ అర్హత ఉన్న టెక్నీషియన్లు ఏదైన వైద్యపరీక్ష చేసినట్లైతే అర్హులైన వైద్యులు దాన్ని ధృవీకరించాల్సి ఉంటోంది. ఈ నిబంధన ఎక్కడా అమలు కావట్లేదనే ఆరోపణలు ఉన్నాయి. వ్యాధి నార్ధారణ పరీక్షలు చేసేవారు పారామెడిక్ బోర్డులో సభ్యులై ఉండాలి. డీఎంఎల్‌టీ, ఎంఎల్‌టీ కోర్సుల్లో పీజీ చేసి ఉంటే వ్యాధి నిర్ధారణ పరీక్షలను వారే ధృవీకరించవచ్చు. ఏ వైద్య పరీక్షకు ఎంత ఫీజు అనే వివరాలు తెలిపే బోర్డులు పెట్టాలి. పరీక్షలు చేయడానికి అవసరమైన పరికరాలు, రసాయనాలు భద్రపర్చడానికి అనువుగా ఉండాలి. ల్యాబ్‌లు శుభ్రంగా ఉండాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవతీసుకొని నిర్ధారణ పరీక్షల పేరుతో మోసం చేస్తున్న ల్యాబ్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజానీకం కోరుతుంది.

**మొహమ్మద్ నసీర్‌మియా**

# పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త...!



గౌరవనీయులైన తల్లితండ్రులకు నమస్కారం..! ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి మనందరికి ఒక విషయం తెలియాలి. కాలం ఎప్పుడూ మనకు క్రొత్త క్రొత్త విషయాలు నేర్పిస్తుంది. వాటిని మనం నేర్చుకోవాలి కూడ. ఎందుకంటే మనం చిన్నప్పటి పరిస్థితులు, నేటి తరం పరిస్థితులు మనం చూసినట్లయితే చాల మార్పులు వచ్చాయి. ఎందుకంటే సామాజిక మాధ్యమాలు చాల పెరగడం వలన సమాచారం చాల త్వరితిగతిని అందర్ని చేరుతుంది. అందరికి అందుబాటులో అన్ని టీవి, ఛానల్స్,సోషల్ మీడియా అక్కరకు వచ్చేది,అక్కరకు రానిది అందుబాటులోనికి రావడం వలన అది ఏ మేరకు ఉపయోగించుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి తయారైంది. ఇలాంటి పరిస్థితులలో తల్లితండ్రులుగా మనమందరం సామాజికంగా తీసుకోవలసిన జాగ్రత్తలు పిల్లలకు ఏది మంచి,ఏది చెడు అన్న విషయాన్ని చెప్పగలగాలి. విచక్షణ జ్ఞానాన్ని మనం నేర్పించాలి. ఏది వింటే, ఏది చూస్తే మనకు ప్రయోజనం ఉంటుంది అనే విషయాన్ని పిల్లలకు పదే పదే చెప్పగలగాలి. వారు చేరవలసిన గమ్యం ముందు ఎలాంటి అవాంతరాలు వచ్చిన సమస్యలు వచ్చిన భయపడకుండా వుండాలని ముందుకు సాగాలని చెప్పాలి. వారి ముందు మనం అబద్దాలు ఆడకూడదు. వాళ్ళు అబద్దాలు చెప్పకుండా చూడాలి. ఇతరులకు సహాయం చేయాలి. వారిచేత చిన్నతనం నుండి చిన్న చిన్న సహాయకార్యక్రమాలు చేయిస్తూ ఉండాలి. ప్రకృతిని కాపాడాలని చెప్పాలి, చెట్లను,మొక్కలను పెంచి పోషించడం లాంటి విషయాలు తెలియజేయాలి. మార్కులు సంపాదించుట కంటే మంచి సామాజిక, మానసిక మార్పులను (పాజిటివ్‌గా) తెచ్చుకోనేలా చూడాలి. క్రమశిక్షణ కలిగే జీవితాన్ని మొదటి నుండి కలిగియుండటం వలన చిన్న స్థాయి నుండి చాలా పెద్దస్థాయికి అత్యున్నత స్థాయికి వ్యక్తులు ఎలా చేరుకున్నారో వారి వారి జీవిత కథలు(చరిత్రలు)చెప్పాలి. తరగతి గదిలో తనతోపాటు చదువుతున్న వారితో స్నేహంగా ఉండాలని గొడవలు పెట్టకొకుండా అందరితో కలిసి మెలసి ఉండాలని, కులం,మతంలాంటి విషయాలు ఎప్పుడూ మాట్లాడకూడదు అని అందరూ ఒక్కటేనని చెప్పాలి. కుటుంబ సభ్యులతో అందరితో కలిసి మెలసి వుండాలని, పెద్దలను గౌరవించడం. బంధాలను, అనుభందాలను గురించి వారికి అవకాశం ఉన్నప్పుడు తెలియజేయాలి. తాతయ్య,అమ్మమ్మ,నానమ్మ, పెదనాన్న,పెద్దమ్మ,మావయ్య,అత్తయ్య వరసలను తెలియజేయాలి. డబ్బులు విలువ తెలియజేయాలి. అనవసరం ఖర్చు పెట్టకూడదని,ఎంత కష్టపడితే రూపాయి వస్తుందో తెలియజేయాలి. జాతీయ గీతాన్ని, జాతీయ పతాకాన్ని గౌరవించడం నేర్పించాలి. జాతీయ నాయకులను వారి త్యాగాలను తెలియజేస్తూ మనకు స్ఫూర్తి ఎలా కలిగించారో చెప్పాలి. పదిమందితో కలిసి వుండటం ప్రక్కవారికి సహాయ సహకారాలు అందించడం పెద్దలను గురువులను గౌరవించడం నేర్పించాలి. **– డివిఎస్ మహాలక్ష్మి**

# అమెరికా.. ఇరాన్.. డ్రోన్ యుద్ధం

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా.. ఇరాన్ మధ్య పరిస్థితులు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్నాయి. మొన్నామధ్య గల్ఫ్ జలాల్లో చమురు ట్యాంకర్లపై దాడి.. ఆ తర్వాత అమెరికాకు చెందిన డ్రోన్‌ను ఇరాన్‌ను కూల్చేయడం వంటివి ఉద్రిక్తతకు దారి తీశాయి. అయితే తాజాగా మరోసారి అలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఇరాన్‌కు చెందిన ఓ డ్రోన్‌ను అమెరికా మిలిటరీ కూల్చేసింది. ఈ విషయాన్ని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.అమెరికా నేవీకి చెందిన 'యూఎస్ఎస్ బాక్సర్' నౌక హెర్ముజ్ స్ట్రెయిట్ సమీపంలోని అంతర్జాతీయ జలాల మీదుగా వెళ్తుండగా.. ఇరాన్‌కు చెందిన ఓ డ్రోన్ నౌకకు అతి సమీపంగా వచ్చినట్లు ట్రంప్ తెలిపారు. నౌకకు దాదాపు 1000 గజాల దూరంలో డ్రోన్ తిరగాడిందని, ఎన్నిసార్లు హెచ్చరించినా అక్కడి నుంచి వెనక్కి వెళ్లకపోవడంతో తమ మిలిటరీ అధికారులు దాన్ని కూల్చేసినట్లు చెప్పారు. నౌక, అందులోని సిబ్బంది భద్రతను దృష్టిలో పెట్టుకునే కూల్చినట్లు వెల్లడించారు. అయితే ఈ వార్తలను ఇరాన్ తోసిపుచ్చింది.బి బాలరాజుగౌడ్ హైదరాబాద్

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చండి

**విద్యార్థుల భవితకు పాటు పడండి**

**అధికారులకు కదిరి హెచ్.ఆర్.పి.సి.ఐ ప్రతినిధుల వినతి**

కదిరి,హ్యూమన్ రైట్స్,జూలై :అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం పరిధిలోని మదనపల్లి రోడ్డులో ఉన్న నాగిరెడ్డిపల్లి ఎం.పి.యు.పి.ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటంతో ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు కొంతమంది తమ చదువులు మానేసి ఇంటి దగ్గరే ఉంటున్నారు. మరి కొంతమంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే2019 విద్యా సంవత్సరంలో సగానికి పైగా విద్యార్థులు చదువులు మానేశారు. కారణం విద్యార్థులకు పాఠాలు బోధించే సిబ్బంది కొరత అని విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను కదిరి మున్సిపాల్ కమీషనర్,ఆర్.డి.ఓ అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన ప్రయోజనం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,కడప జిల్లా ప్రతినిధులకు తెలిపారు. స్పందించిన సంస్థ ప్రతినిధులు వెంటనే కమీషనర్ మరియు ఆర్.డి.ఓ.ను కలిసి చర్చించారు. ఇలా అయితే ప్రభుత్వ సంస్థలు అన్నీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను పరిరక్షించి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ హెచ్.ఆర్.పి.సి.ఐ.సంస్థ ఛైర్మన్ టి.నాగరాజు,వైస్.ఛైర్మన్ భరత్ కుమార్,అమర్నాథ్,నబీరసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తికి హక్కు - స్వేచ్ఛ ఉన్నాయి..!

కడప,హ్యూమన్ రైట్స్,జూలై :(బ్యూరో ఇన్‌ఛార్జి రాయలసీమ):- మానవహక్కులు అనేవి మానవులకు సంక్రమించే హక్కులు మరియు స్వేచ్ఛలు. మానవహక్కులు అనేవి ఒక సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. మానవహక్కుల ఉద్యమం 1970లో ప్రారంభమైంది. ఎన్నో దేశాలు దీనిని ప్రపంచ స్థాయిలో ఉన్న చర్చనీయాంశంగా భావించడంతో ఈ ఉద్యమం త్వరితంగా ఒక సామాజిక కార్యశీలత,రాజకీయ శైలిగా రూపుదిద్దుకుంది. మానవ చరిత్రలో ఎక్కువ కాలం హక్కులు స్వేచ్ఛా వంటి భావాలు ఉన్నప్పటికీ వాటిని ఏ స్థాయి వరకు ఆధునిక భావనలో 'మానవహక్కులు'గా చెప్పవచ్చునేది అస్పష్టంగా ఉంది. 19వ శతాబ్ధంలో మానవహక్కులు భానిసత్వం కారణంగా అందరి దృష్టిని ఆకర్షించాయి. దీనిని బ్రిటీష్ రాజ్యంలో బానిసల మార్పిడి చట్టం 1807 మరియు బానిసత్వ నిర్మూలన చట్టం1833 ద్వారా సాధించారు. స్త్రీ హక్కుల ఉద్యమం ద్వారా ఎందరో స్త్రీలకు ఓటు వేసే హక్కు కల్పించింది. మానవహక్కుల సార్వత్రిక ప్రకటనను ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1948లో స్వీకరించింది. మానవులు గౌరవప్రదంగా జీవించడానికి అవసరమైన మౌళిక సదుపాయంతో మానవహక్కులు ఇవి కుల,మత,ప్రాంత,వర్గ,లింగ భేదాలకు అతీతం. దేశంలో మానవహక్కుల పరిరక్షణకు జాతీయ,రాష్ట్ర స్థాయిలో మానవహక్కుల కమీషన్ల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తూ1993లో జాతీయ హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి కొన్ని హక్కులు, స్వేచ్ఛలు ప్రసాదించింది. వాటికి భంగం కల్గినప్పుడు ఎవరైనా హ్యూమన్ రైట్స్‌ను ఆశ్రయించి తమ హక్కులను కాపాడుకోవచ్చు.

**-కొప్పుల విజయ్‌కుమార్,కడప.**

**హ్యూమన్ రైట్స్ పత్రికకు హార్ధిక శుభాకాంక్షలు**

పత్రికా రంగంలో నూతన ఒరవడులు సృష్టిస్తూ.. అవినీతి, అక్రమాలను, ఆరాచకాలను అరికడుతూ, మానవ హక్కులను కాపాడుతూ, హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. ప్రజల ముందుకు వచ్చిన హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రికా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి మా హార్ధిక శుభాకాంక్షలు.

**ఉప్పలవరం గ్రామం డీలర్, మైదుకూరు నియోజవర్గం కడప జిల్లా.**

**హ్యూమన్ రైట్స్ మాస పత్రికకు హార్ధిక శుభాకాంక్షలు**

పత్రికా రంగంలో మేటి హ్యూమన్ రైట్స్ పత్రిక. సమాజంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలను అరికట్టేందుకు, మానవహక్కులను కాపాడేందుకు, మార్కెట్‌లోనికి వచ్చిన హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాస పత్రికకు మా హార్ధిక శుభాకాంక్షలు.

**పుల్లయ్య, తింగాల దెన్ని మైదుకూరు నియోజవర్గం కడప జిల్లా.**

**హ్యూమన్ రైట్స్ మాస పత్రికకు హార్ధిక శుభాకాంక్షలు**

మానవ హక్కులను కాపాడుతూ, హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ..అవినీతి,అక్రమాలకు పాల్పడి,హక్కుల ఉల్లంఘనకు పాల్పడే వారికి దడపుట్టిస్తూ..నిత్యం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిర్భయమంగా వార్తలు రాస్తూ ప్రజల ముందుకు వచ్చిన హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ పత్రికా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి మా హార్ధిక శుభాకాంక్షలు.

**జయరాం(టీచర్)వెంకటాపురం, మైదుకూరు నియోజవర్గం కడప జిల్లా.**

# హెచ్.ఆర్.పి.సి.ఐ.లో ఆయా విభాగాల రాష్ట్ర ఛైర్మలను నియమిస్తూ ఉత్తర్వులు జారి

**మానవహక్కుల పరిరక్షణ అందరి బాధ్యత డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్‌కుమార్**

రాజమహేంద్రవరం,హ్యూమన్‌రైట్స్,జూలై:- మానవహక్కుల పరిరక్షణ అందరి బాధ్యతని ముఖ్యఅతిధిగా పాల్గొన్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్‌కుమార్ అన్నారు. రాజమండ్రిలో హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ కోఆర్డినేటర్ గెద్దం వీర కిషోర్ కుమార్, మరియు జిల్లా ఛైర్మన్ మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర జిల్లా ,నియోజకవర్గ కమిటీల ప్రతినిధుల సమావేశం, మరియు హ్యూమన్‌రైట్స్‌పై అవగాహన సదస్సు జరిగింది. హ్యూమన్ రిసోర్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ సెల్ నేషనల్ ఛైర్మన్ దారపు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మానవహక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థకు సంబంధించిన కొన్ని విభాగాలలో ఛైర్మన్‌లను నియమించారు. శ్రీ.డి.ఎస్.రాజేశ్వరరావును వినియోగదారుల రక్షణ విభాగం స్టేట్ ఛైర్మన్‌గాను , శ్రీ.ధర్నాల కోట వెంకటేశ్వరరావును బాలల హక్కుల పరిరక్షణ విభాగం రాష్ట్ర ఛైర్మన్‌గాను, శ్రీ.డా॥అచ్యుతరామయ్యను ఎపి అండ్ టిఎస్ ఆర్.టి.ఐ.విభాగం సెల్ ఛైర్మన్‌గా నియమిస్తూ నేషనల్ ఛైర్మన్ దారపు నాగిరెడ్డి నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర ప్రతినిధులు హాజరైనారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం - సంతకాల పేరుతో వంకలు చెబుతున్న అధికారులు

మైదుకూరు,హ్యూమన్ రైట్స్,జూలై :మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోగల తాహశీల్దార్ కార్యాలయమనందు కుల,ఆదాయ,నివాస సర్టిఫికేట్ల కోసం విద్యార్థులు వారి తల్లితండ్రులు స్థానిక కార్యాలయం చుట్టూ రోజులు తరబడి పడిగాపులు పడాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ప్రతీరోజు కాళ్ళ అరిగేలా త్రిప్పుతున్నారు తప్ప సంతకాలు చేయడంలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికేట్‌లలో సంతకాలు చేయడంలో జాప్యం చేస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌవుతున్నారు. 2019-2020 విద్యా సంవత్సరానికిగాను ఎంసెట్,నీట్,కౌన్సిలింగ్‌లకు అవసరమయ్యే కుల,ఆదాయ,నివాస సర్టిఫికేట్‌ల కోసం విద్యార్థులు మీ సేవలో దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. గతంలో రెవెన్యూ వారు ఇచ్చిన కుల సర్టిఫికేట్లకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లును చూపిన తాహశీల్దార్ సంతకాలు చేయకపోగ వి.ఆర్.ఒ.ల దగ్గరకు పంపుతున్నారు. వి.ఆర్.ఒలు రిపోర్టు రాసినప్పటికి ఆర్.ఐ. రిపోర్టు కావాలంటూ జాప్యం చేస్తున్నారు తప్ప సర్టిఫికేట్ ఇవ్వడంలేదు. రేషన్‌కార్డు,కుల సర్టిఫికేట్లు కొరకు వారాల తరబడి ఆఫీస్‌ల చుట్టూ త్రిప్పుకుంటున్నారని బాధితులు పేర్కొంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించే ఎం.సెట్, నీట్,కౌన్సిలింగ్‌లకు ఇబ్బందులు పడుతున్నారు. బాధితులతో కొందరు అధికారులు ఇష్టానుసారంగా డబ్బులు తీసుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుకోవాలంటూ బాధితులు వాపోతున్నారు. పనులు మానుకొని తిరుగుతున్నాం. మా కొడుకుకు కుల,ఆదాయ,సర్టిఫికేట్ అవసరమై, ఆఫీసుల చుట్టు తిరుగుతూ పడికాపులు కాస్తున్నాను. సంతకాలు చేయకుండా నిర్లక్ష్యం చూపుతున్నారని బాధితుడు వాపోతున్నాడు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం తగదని చేప్తున్నారు. బాధితుడు అంగంపల్లే దస్తగిరి.

# భగవంతుడు చేసిన సృష్టిలో అద్భుతం మానవశరీరం...!



మనల్ని సృష్టించిన భగవంతుడు మనిషికి ఎంత శక్తి ఇచ్చాడో మీకు తెలియాలని ఈ విషయాలు మీకు అందిస్తున్నాము. సైన్సుపరంగా మానవశరీరంగూర్చి తెలుసుకోవాలి.

మానవుని యొక్క మెదడులో 10కోట్ల కణములు ఉన్నవి. మానవుని కంటిలో 13 కోట్ల చిన్న చిన్న రాడ్ కణములు, 70 లక్షల కోన్ కణములు, 3 లక్షల నరములతో కలపబడి ఉన్నవి. ఒక కన్ను తయారు చేయుటకు 2లక్షల టెలివిజను ట్రాన్స్‌మీటర్లు,2 లక్షల టెలివిజను రిసీవర్లు కావలెను. హార్మోనియంలో 45 కిలు, పియానోలో 88కీలు, **మానవుని చెవిలో 15,000కీలు** ఉన్నాయి. మానవుని శరీరములో1,00,000మైళ్ళ పొడవైన రక్తనాళములు కలవు. ప్రతిక్షణమునకు 20లక్షల కణములు తయారుగుచున్నవి. మానవుని హృదయము నిముషమునకు 72 సార్లు, రోజుకు ఇంచుమించు1,00,000సార్లు, సంవత్సరమునకు 4కోట్ల సార్లు ఎటువంటి విశ్రాంతి లేకుండా కొట్టుకొనుచున్నది. మానవుని జీవిత కాలములో హృదయములోని ఒక చిన్న కండరము 30 కోట్ల సార్లు సంకోచ వ్యాకోచనములు చేయును.

మానవుని శరీరములోని రసాయన పదార్థములన్నీ కొనాలి అంటే 2 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందట. అదే మనిషి చనిపోయాక శరీరాన్ని అమ్మితే 6 రూపాయల 45 పైసలు వస్తుందట. మనిషి నవ్వటానికి శరీరములో 17 కండరములు కోపపడటానికి, 43 కండరములు పనిచేస్తాయట. మనిషి చర్మములో 46మైళ్ళ పొడవైన నాడులు ఉన్నాయి. మనిషి శరీరములో రక్తనాళములు అన్నీ ఒకదానికి ఒకటి జోడిస్తే 1,00,000మైళ్ళు పొడవు ఉండును. మానవుని నాలుకపైన రుచిని తెలుపటానికి 3000రకాల బుడిపెలు ఉంటాయి ఆరోగ్యము కల మనిషి ఒకరోజులో 23000సార్లు శ్వాస పిల్చుకుంటాడు. మనిషి చేతివేళ్ళ చర్మము మీద ప్రతి చదరపు అంగుళానికి 3000 స్వేద గ్రంధులు ఉన్నాయి. మనిషి తలపై సగటున 1,00,000వెంట్రుకలు ఉంటాయి. మానవుని పంటి దవడ 276కేజీల కంటే ఎక్కువ బరువు ఆపగలదు. మానవుని శరీరములో 206 ఎముకలు కలవు. మనిషి జీవిత కాలములో 16,000గాలన్ల నీరు తాగుతాడు. 35000కేజీలు ఆహారం తింటారు. మనిషి జీవితకాలములో గుండె 100 ఈతకొలనులు నింపగలిగిన రక్తము పంపుచేస్తుంది. మానవుని శరీరములో నాలుకయే బలమైన కండరము. మానవుని శరీరములో 100 ట్రిలియను కణములు ఉంటాయి. మానవుని మెదడులో 80శాతం నీరు ఉంటుంది. మానవుని మెదడుకు నొప్పి తెలియదు. మానవుని శరీర బరువులో ఎముకుల వంతు 14శాతం ఉంటుంది. మానవుని వ్రేళ్ళ కొనలకు శరీర బరువును మొత్తము ఆపగల శక్తి ఉంటుంది. మానవుని ఎముకలు బయటికి గట్టిగాను లోపల మెత్తగాను ఉంటాయి. వీటిలో 75శాతం నీరు ఉంటుంది. తుమ్ము గంటకు 100మైళ్ళ వేగముతో ప్రయాణిస్తుంది. చేతి వ్రేళ్ల గోళ్ళు కాలి వ్రేళ్ల గొళ్ల కన్నా 4 రెట్లు తొందరగా పెరుగును. స్త్రీ గుండె పురుషుని గుండె కన్నా ఎక్కువ వేగముగా కొట్టుకుంటుంది. స్త్రీలు పురుషుల కన్నా ఎక్కువ సార్లు కనురెప్పలు ఆర్పుతారు. రక్తము నీరు కన్నా కుడా 6 రెట్లు చిక్కగా ఉంటుంది. మానవుని మూత్రపిండములు నిముషమునకు 1.3 లీటర్ల రక్తమును శుద్ధిచేయును రోజుకు 1.4లీటర్ల మూత్రమును విసర్జించును. స్త్రీ శరీరములో 4.5లీటర్ల రక్తము, పురుషుని శరీరములో 5.6 లీటర్లు రక్తము ఉంటాయి. మానవుని గుండె రక్తమును 9 మీటర్ల ఎత్తు వరకు చిమ్మకలిగిన శక్తి కలిగి ఉంటుంది. మానవుని శరీరములో రక్తప్రసరణ జరగని ఒకే ఒక్క ప్రాంతము కంటిలోని కరోనే. ఒక ఎర్ర రక్త కణమునకు శరీరము మొత్తము చుట్టి రావటానికి 20 సెకన్ల సమయము పడుతుంది. రక్తములోని ప్రతి చుక్క కూడా శరీరము చేత రోజుకి 300సార్లు శుద్ధిచేయబడుతుంది. మానవుని జుత్తు,చేతి గోళ్లు చనిపోయిన తరువాత కూడా పెరుగుతాయి. మనిషి గొంతులో ఉండే హ్యోఇడ్ అనే ఎముక శరీరములోని వేరే ఏ ఎముకతోను అతుకబడి ఉండదు. మనిషి పుర్రె 10 సంవత్సరములకు ఒకసారి మారుతూఉంటుంది. మనిషి మెదడులోని కుడి భాగము శరీరములోని ఎడమభాగమును,మెదడులోని

ఎడమభాగము శరీరములోని కుడిభాగమును అదుపుచేయును. మనిషి ఏమి తినకుండా 20 రోజులు,ఏమి త్రాగకుండా 2 రోజులు బ్రతుకును. మనిషి ముఖములో 14 ఎముకలు ఉండును. మానవుని నాడి నిముషమునకు70 సార్లు కొట్టుకొనును. ప్రతి 7రోజులకు ఒకసారి శరీరములోని ఎర్ర రక్తకణములలో సగము మార్పిడి చేయబడును. ఆహారము నోటిలో నుండి పొట్ట లోపలి చేరటానికి 7సెకన్ల సమయముపడుతుంది. మనిషి శరీరములో75శాతం నీరు ఉంటుంది. మనిషి కంటితో 2.4మిలియను కాంతి సంవత్సరముల దూరము. (140,000,000,000,000,000,000,మైళ్ళ) చూడవచ్చు. దాదాపు528 మెగాపిక్సల్ లెన్స్. ఇంత గొప్పగా మనలను తయారుచేసిన భగవంతునికి ఎల్లప్పుడు కృతజ్ఞత కలిగి మానవత్వమును ప్రదర్శిస్తు పదిమందికి ఉపయోగపడే కార్యక్రమాలుచేస్తూ దేవుడు మనలను సృష్టించినందుకు ఆయన ఆనందపడే విధముగా మనిషి జీవితం ఉండాలి కాని మనిషులను చంపుతూ పాశవికంగా సంతోషపడుతూ,హింసిస్తూ,ఆత్మహత్యలను చేసుకొని, సాటిమనిషిని ప్రేమించకుండా పశువులను ప్రేమిస్తూ, పశువులాంటి మనస్సుతో మానవత్వమును కూనిచేయడం వల్ల మనిషిగా పుట్టుట ఎవరికి ఉపయోగం....? మంచిచేద్దాం...ప్రతి ఒక్కరిని ప్రేమిద్దాం., గౌరవిద్దాం.... ఎందుకు పనికిరాని ఈ మట్టి శరీరముతో చరిత్రలో గుర్తుండే మంచి పనులు చేసి ప్రపంచానికి ఆదర్శంగా ఉందాము.

# ఎ.పిలో హ్యూమన్ రైట్స్ కమిషన్ శాఖ ఏర్పాటు చేయాలి



కడప,హ్యూమన్‌రైట్స్,జులై :– రాష్ట్రంలో హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర శాఖను ఏర్పాటు చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాయలసీమ రీజియల్ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్ కోరారు. ఈనెల 8వ తేదీ సోమవారం కడప ప్రాంతీయ కార్యలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ1993 మానవహక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్21 ప్రకారం రాష్ట్రశాఖను ఏర్పాటు చేయాల్సి ఉన్నా 2004 వరకు ఇది జరగలేదని చెప్పారు. దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన తరువాత 2005లో రాష్ట్రశాఖను హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారని తెలిపారు. అప్పటి కమిషన్ ఛైర్‌పర్సగా జస్టిస్ బి.సుభాషన్‌రెడ్డి,జస్టిస్ రామకృష్ణం రాజు సహాయంతో మానవహక్కుల పరిరక్షణకు విశేష కృషిచేశారన్నారు. రాష్ట్రం విడిపోవడంతో రాష్ట్రశాఖ కార్యాలయం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రశాఖను వెంటనే ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమములోజిల్లా ఛైర్మన్ ఎం.సుకుమార్,జిల్లా మైనార్టి సెల్ ఛైర్మన్ షేక్‌చాన్‌బాష, జిల్లా వైస్ ఛైర్మన్ అశోక్, జిల్లా డైరెక్టర్ సి. లక్ష్మినరసయ్య, ఒంటిమిట్ట మండలం కార్యదర్శి బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మానవహక్కుల కమిషన్ ఏర్పాటుచేయాలి

రాజమహేంద్రవరం,హ్యూమన్‌రైట్స్,జులై :–రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మానవహక్కుల కమిషన్ ఏర్పాటుచేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎ.పి.రాష్ట్రశాఖ కోఆర్డినేటర్ జి.వి.కిషోర్‌కుమార్, కోరారు.ఈ మేరకు ఈనెల శనివారం 6వతేదిన పలువురు నాయకులు ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ సమిత్‌కుమార్ గాంధీని కలిసి వినతిపత్రం అందజేసి ప్రభుత్వానికి పంపాల్సిందిగా కోరారు. 2004లో అధికారంలోకి వచ్చిన దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామి మేరకు 2005లో తొలిసారిగా రాష్ట్ర కమిషన్‌ను ఏర్పాటు చేశారని,2014 తర్వాత అసలు కమిషన్ ఏర్పాటు ప్రయత్నమే గత ప్రభుత్వము చేయలేదని పేర్కొన్నారు. అవినీతి రహిత పాలన కోసం కృషిచేస్తున్న ఎ.పి.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ రాష్ట్రంలో మానవహక్కుల పరిరక్షణ కోసం వెంటనే కమిషన్ ఏర్పాటు చేయుటకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ సెల్ స్టేట్ ఛైర్మన్ డి.ఎస్.రాజేశ్వరరావు, ఛైల్డ్ రైట్స్ సెల్ స్టేట్ ఛైర్మన్ ధర్మాలకోట వెంకటేశ్వరరావు, లీగల్ సర్వీస్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ ఎస్.కె.ఆహ్మద్ ఆలీ,సత్యనారాయణమూర్తి, విశ్వనాధం, అవ్వాల స్టేట్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ ఎం.కృష్ణా, ఆర్.టి.ఐ. సెల్ స్టేట్ ఛైర్మన్ డా॥ఎం.అచ్యుతరామయ్య,హెచ్.ఆర్.పి.సి.ఐ. ప॥గో॥జిల్లా. డైరెక్టర్ ఎం.జాన్ ఇశ్రాయేల్, తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల కమిషన్‌లో ఖాళీ అయిన పోస్టులు భర్తి చేయాలి



హైదరాబాద్,హ్యూమన్‌రైట్స్,జులై :– మానవహక్కుల కమిషన్‌లో సి.ఈ.ఓ. మరియు రిజస్ట్రార్ తదితర పోస్టులు వెంటనే భర్తి చేసి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారించే విధంగా కృషిచేయాలని తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మిపతిరాజు, స్టేట్ ఉమెన్ సెల్ ఛైర్‌పర్సన్ మాలతి లత రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భముగా వనస్థలిపురంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క రాష్ట్ర కమిషన్ ఉందని గత సంవత్సరం సి.ఈ.ఓ.సుబ్రహ్మణ్యం,రిజస్ట్రార్ తదితర అధికారులు పదవి విరమణ అయ్యారని ఆ స్థానంలో ఇప్పటి వరకు ఎవర్ని రాష్ట్ర ప్రభుత్వం వారి స్థానాన్ని భర్తి చేయ్యలేదని అన్నారు. దీనివల్ల తెలుగు రాష్ట్ర ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ దృష్టిసారించి వెంటనే భర్తి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర శాఖ సభ్యులు ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ శ్యామ్, స్టేట్ యూత్ సెల్ ఛైర్మన్ పి.శివకుమార్ వర్మ,తెలుగురాష్ట్రల రిజనల్ ఛైర్మన్ బైపురెడ్డి గిరిబాబు,హ్యూమన్ రిసోర్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ స్టేట్ ఛైర్మన్ ఎ.ఎస్.బాలజీ,స్టేట్ వర్కింగ్ కమిటీ ఉమెన్‌సెల్ ఛైర్‌పర్సన్ రూపరాణి, సునీల్ వర్మ, హ్యూమన్ రిసోర్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ సౌత్ ఇండియా ఛైర్మన్ డా॥టి.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో - జూలై, ఆగష్టు నెల స్పెషల్

1). 15-ı-1909, జూలై 15:- దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి. ఈమె జన్మస్థలం రాజమండ్రి. ఈమె ఆంధ్రయూనివర్శిటీలో రాజనీతి శాస్త్రంలో ఎం.ఎ. 1942లో ఎల్.ఎల్.బి పూర్తిచేశారు. ఈమె సలహా మేరకు అప్పటి ప్రధాని నెహ్రూ కేంద్రంలో సాంఘీకశాఖ ఏర్పాటుచేసారు. 1975లో పద్మ విభూషణ ,1971లో నెహ్రూ లిటరసీ అవార్డు నందుకున్నారు.
2). నేషనల్ కాడెట్ కార్ప్స్(ఎన్.సి.సి) ది.15-7-1948న ప్రారంభించబడింది. యువకులకు సైనిక శిక్షణ నిచ్చి అత్యవసర పరిస్థితులలో సేవల నిమిత్తము సిద్ధంగా ఉంచటం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా 16 డైరెక్టరేట్లు ఉన్నాయి.
3). క్రీ.శ.622 జూలై 16న ఇస్లామిక్ కాల గణనం ఆరంభమైంది. దీనినే 'హిజ్రీ' సంవత్సరం అంటారు.
4). 16-7-1972న భారత పోలీసు వ్యవస్థలో తొలి మహిళా ఐ.పి.ఎస్. అధికారిగా డా.కిరణ్‌బేడి నియమించబడింది.
5). ది.18-7-1930న మొదటి వరల్డ్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. నాలుగు సంవత్సరాలకొకసారి జరిగే ఈ టోర్నిమెంటును ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ అసోసియేషన్(ఎఫ్.ఐ.ఎఫ్.ఎ.)నిర్వహిస్తుంది.
6). 19-7-1993న 'ఇన్‌సాట్'-2బి అనే ఉపగ్రహాన్ని భారత్ ప్రయోగించింది.
7. 20-7-1969న నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ చంద్రునిపై కాలు మోపాడు. ఇతర గ్రహంపై మానవుడు కాలు మోపిన మొదటి సంఘటన ఇది.
8). భారత్‌లో 21-7-1883న భారత్ మొదటి సినిమా థియేటర్ 'స్టార్ థియేటర్' కలకత్తాలో ప్రారంభమైంది.
9)బాలగంగాధర తిలక్ జయంతి. ఈయన23-7-1856లో మహారాష్ట్రలో రత్నగిరిలో జన్మించారు. తిలక్‌మరాఠా అనే ఆంగ్ల పత్రికను నడిపి జాతీయవాద భావాలను ప్రచారం చేశారు.
10)24-7-1932న రామకృష్ణా మిషన్ సేవా ప్రతిష్టాన్ స్థాపించబడింది.
11). 26-7-1856న ఈశ్వర్‌చంద్ర విద్యాసాగర్ గారి మనవి ననుసరించి హిందూ వితంత పునర్వివాహాన్ని లార్డ్ కానింగ్ చట్టబద్ధం చేశాడు.
12). 28-7-1918న మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. జర్మన్ సైన్యాలు ఓడిపోవడంతో 11-11-1918న ముగిసింది. ఈ యుద్ధ కాలంలో వివిధ దేశాలలో 6కోట్ల 35లక్షల మంది సైనికులు సమీకరించబడినారు. ఈ యుద్ధం సుమారు కోటి మంది చనిపోయారు. సుమారు రెండు కోట్లమంది గాయపడినారు. నాలుగు లక్షల కోట్ల రూపాయల ఆస్తి ధ్వంసమైంది.
13). 31-7-1948న 'కలకత్తా స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్' స్థాపించబడింది. భారత్‌లో స్థాపించబడిన మొదటి ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఇది.
14). ఫ్రెండ్‌షిప్ డే (ఆగష్టునెలలో మొదటి ఆదివారం నాడు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు)
15). 4-8-1956న భారతదేశపు తొలి అణురియాక్టర్(ట్రాంబే) పనిచేయటం ప్రారంభించింది.
5-8-1991న మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీలీసేథ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమింపబడింది.
6-8-1986న మొదటి భారతీయ టెస్ట్ ట్యూబ్ బేబీ జన్మించింది. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీని అందించిన వారు డా.ఇందిర హిందూజ ఈ బేబీ పేరు 'హర్ష'.
8-8-1942న బొంబాయిలో జరిగిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సమావేశంలో 'క్విట్ ఇండియా' తీర్మానం ఆమోదించబడింది.
9-8-1945నన జపాన్‌లోని నాగసాకి పట్టణం అమెరికన్ బాంబు దాడికి గురయింది. 80వేల మంది మరణించారు. ఆగష్టు6మరియు9 తేదీలలో జరిగిన బాంబుదాడుల వలన 1945 చివరి నాటికి మూడున్నర లక్షల మంది మరణించారు. బాంబుల ప్రయోగానంతరం రెండు రోజులపాటు వేడి వాయువులతోపాటు నల్లటి వర్షం కురిసింది. ఆ తర్వాత హిరోషిమా,నాగసాకి పట్టణాలను పునర్మించారు. నాగసాకి నేడు నౌకానిర్మాణానికి 'మజ్దా'కార్లకు పేరుపొందింది.
12-8-1919న ప్రముఖ అణుశాస్త్రవేత్త విక్రమ్ సారాభాయి జన్మించాడు. భారత్ అంతరిక్ష వైజ్ఞానికాభివృద్ధికి పునాదులు వేశాడు. ఈయన పేరు మీద విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్‌ను ప్రారంభించారు.
15-7-1769న నెపోలియన్ జన్మించాడు. ఈయన రణరంగ యోధుడు. ఫ్రెంచి చక్రవర్తి,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వాల కోసం 1789నుంచి1799 వరకు జరిగిన ప్రజా పోరాటమే 'ఫ్రెంచి విప్లవం'గా పేరుపొందింది. లిటిల్ కార్పొరల్ అనే బిరుదు ఉన్నది.



**ఒక మంచి మాట**

**మీరు సహాయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కాల్ చేయండి .**
**108కి దారి ఇవ్వండి-అపదలో ఉన్నవారికి సహాయం చేయండి.**
**రక్తదానం చేయండి - ఒక ప్రాణాన్ని కాపాడండి.**
**మీరు చేయగలిగినప్పుడు చేతనైన సహాయం తప్పక చేయండి.**
humanrightsmp2016@gmail.com,For information 9505554666

# ఎం.పి.పి. ఎస్.పి.ఎల్. స్కూల్ విద్యార్థులకు బుక్స్ పంపిణి చేస్తున్న హెచ్.ఆర్.పి.సి.ఐ సంస్థ డెరెక్టర్ జాన్ ఇశ్రాయేలు



కొవ్వూరు,హ్యూమన్‌రైట్స్,జులై :–వాడపల్లి,కొవ్వూరు మండలంలో ఉన్న ఎం.పి.పి.ఎస్.పి.ఎల్. స్కూల్ విద్యార్థిని, విద్యార్థులందరికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప॥గో॥జిల్లా డైరెక్టర్ ఎం.జాన్ ఇశ్రాయేలు జూన్ నెల 26వ తేదీన పుస్తకాలు మరియు పెన్నులు,పెన్సిల్లు పంపిణి చేశారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని మీరందరూ తల్లితండ్రులను, గురువులను,పెద్దలను గౌరవించాలని, రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులను ప్రసాదించిందని చెప్తూ బాలల హక్కులపై పిల్లలకు అవగాహన కల్పించారు. పిల్లలందరూ చక్కగా చదువుకొవాలని



ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యాను అభ్యసించి కలెక్టర్లుగా, డాక్టర్లుగా ఇంజనీర్లుగా మంచి ఉద్యోగాలు సంపాదించి దేశానికి గౌరవ ప్రతిష్టలు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. జిల్లాల్లో ఉన్న ప్రతీ పాఠశాల విద్యార్థులకు హ్యూమన్ రైట్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్.ఎం.ఎం.శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్.ఎస్.మీరా సాహెబ్, స్కూల్ ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించిన జిల్లా అధికారులు



కాకినాడ,హ్యూమన్‌రైట్స్,జులై :– ఈనెల 9వ తేదీ నుండి తూర్పు గోదావరి జిల్లా పోలీసు కార్యాలయం నందుగల కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్.పి.అద్నాన్ నయీం అస్మి, అడిషనల్ ఎస్.పి. ఎస్.వి.శ్రీధర్‌రావు,ఒ.ఎస్.డి. కె.చక్రవర్తి,రంపచోడవరం ఎ.ఎస్.పి.రాహుల్‌దేవ్ సింగ్ వారి సమక్షంలో సాదారణ బదిలీల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల పదోన్నతి పొందిన 45 మంది ఎ.ఎస్.ఐలకు, 264మంది హెచ్.సిలకు వి.ఆర్.లోఉన్న పి.సి.20మందికి కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా జిల్లా వ్యాప్తంగా బదిలీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు స్టేషన్ల వారిగా కాళీల వివరాలు ప్రొజెక్టర్ స్క్రీన్‌పై ప్రదర్శిస్తూ వారు ఎన్నుకున్న పోలీస్ స్టేషన్‌లందు వారిని నియమించడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్.పి.అద్నాన్ నయింఆస్మి మాట్లాడుతూ ఎవరైతే బదిలీలు చేయబడ్డారో మీరు ఎన్నుకొన్న స్టేషన్లలో రిపోర్ట్‌చేసి మీ విధులను సక్రమంగా నిర్వర్తించి డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. బదిలీల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వచ్చిన పోలీసులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఎటువంటి పైరవీలకు చోటు ఇవ్వకుండా, రాజకీయ వత్తిడులు లేకుండా పాదర్శకంగా ఎవరికి కావలసిన ప్రదేశాలను వారే ఎన్నుకొనే విధంగా ఏర్పాటుచేసిన ఈవిధానము ఎంతో బాగుందని ప్రతీ ఒక్కరూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.లు ఎస్.మురళిమోహన్,ఎ.పల్లపురాజు మరియు కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి మొక్కలే...రేపటి మహావృక్షాలు..జిల్లా ఎస్పినయీమ్...సర్పవరం పోలీస్టేషన్లో వనం మనం కార్యక్రమం

కాకినాడ (రూరల్),హ్యూమన్‌రైట్స్,జులై :– నేటి మొక్కలే, రేపటి వృక్షాలని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నయీమ్ అజ్మీ అన్నారు. స్థానిక సర్పవరం పోలీస్ గెస్ట్ హౌస్ ఆవరణలో సర్పవరం సిఐ ఆర్ గోవిందరాజు ఆధ్వర్యంలో 9వ తేది మంగళవారం ఉదయం జరిగిన వనం మనం మొక్కలు నాటే కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ ఆజ్మీ ముఖ్య అతిధిగా పాల్గొని సుమారు 300 మొక్కలు నాటి, వాటికి నీళ్ళు పోసారు. ఈసందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్ ఆదేశాల మేరకు జిల్లా అంతా అన్ని పోలీస్ స్టేషన్లలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల ప్రజల కాలుష్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని, మనిషికి ప్రాణవాయువే మొక్కలు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ రవణమ్మ,ఎస్సైలు గోపాలకృష్ణ,పవన్‌కుమార్,వెంకటరత్నం,స్టేషన్ సిబ్బంది కళ్యాణ్,భవ నారాయణ,బాలాజీ, రాజబాబు,మూర్తి తదితరులు పాల్గొన్నారు.

✴ *ధనవంతుని ఆస్తి వానికి ఆశ్రయపట్టణము, దరిద్రుని పేదరికము వానికి నాశనము చేయును.* ✴

# బిగ్ బాస్ 'షో' అనేది ఒక రియాల్టి అండ్ గేమ్ షో

**పాశ్చత్య దేశాలలో శృంగరానికి అధిక ప్రాముఖ్యత**
**యూరోపియన్ దేశాలలో దీని పేరు బిగ్ బ్రదర్ షో**
**ఇండియాలో దీని పేరు బిగ్‌బాస్**
**ప్రజలను ఎంటర్‌టైన్ చేయడమే ఈ షో ముఖ్య ఉద్ధేశ్యం**
**ఈ షోలో సభ్యులకు అధిక మొత్తంలో పారితోషకం,పాపులారిటి**
**ఈ షో లను ప్రసారం చేసే టివి ఛానళ్ళకు రేటింగ్‌లో మొదటి స్ధానం.**
**ఈ షో నిర్వహాకులకు కోట్లలో ఆదాయం.**




బిగ్‌బాస్ షో అనేది ఒక రియాల్టి అండ్ గేమ్ షో ఇది నిజానికి మనదేశానికి సంబంధించిన గేమ్ షో కాదు ఇది యూరోపియన్ దేశాలకు చెందినది. ఈ షోలను పాశ్చత్య దేశాలలో బిగ్ బ్రదర్ షో లని పిలుస్తారు. ఈ షోలకు దేశంలోనే కాదు ప్రముఖ దేశాలలో ఉన్న సెలబ్రిటీలను సైతం ఈ షోకు పాత్ర దారులుగా పిలుస్తారు. 2007లో హింది సినిమా హిరోయిన్ శిల్పశెట్టి సహితం లండన్‌లో నిర్వహించిన బిగ్ బ్రదర్ షోలో సభ్యురాలంటే ఆశ్చర్యపడనక్కర్లేద్దు. ఇది కేవలం వ్యక్తులు వారి జీవిత విధానాలు వారి యొక్క ఇష్టాలు, జీవనవిధానాలు ఈ షో ద్వారా ప్రజలకు తెలియపరచబడతాయి. దీని ద్వారా ఈ షోలో సభ్యులైన వారి పేరు ప్రతిష్టలు పెరగవచ్చు లేక దెబ్బతినవచ్చు. నిజానికి ఈ షో ప్రపంచ వ్యాప్తంగా నూటికి నూరు శాతం ప్రజలను ఆకట్టుకున్న గేమ్ షో. ఈ షోలో శృంగారం(పాల్గొన్న ప్రతీఒక్కరూ చేస్తారని కాదు దానిపై ఆశక్తి ఎక్కువగా ఉన్నవారు మాత్రమే, శృంగారంలాంటి సన్నివేశాలకు అభ్యంతరం చేప్పవని వాళ్ళకు ఈ అవకాశం),ఆటలకు,భావోద్రేకాలకు ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. ఎవరు ఈ షోలో అలరిస్తారో వారిని ఎక్కువ రోజులు ఉండటానికి బిగ్ బాస్ అనుమతిస్తాడు. ఈ గేమ్ షోలో ఎక్కడ ప్రజలకు బోర్ కొట్టకుండా ప్రతి సన్నివేశాన్ని బిగ్‌బాస్ అనుకూలంగా మార్చుకుంటాడు. అంతేకాదు దీనిలోని ప్రముఖ సిని,పాపులర్ సెలబ్రిటీల ద్వారా ప్రజలను ఆకట్టుకుంటుంటారు. ఈ షోలు ప్రపంచ వ్యాప్తంగా రేటింగ్‌లో మొదటి స్థానం సంపాదించడంతో దీనిపై ప్రపంచ దేశాల కన్ను దీనిపై పడింది. దీనివల్ల నిర్వహాకులకు భారీ మొత్తంలో నిధులు సమకురడం, ఈ షోను భారీ మొత్తంలో స్పాన్సర్ చేయడానికి పెద్ద పెద్ద కంపెనీలు ముందుకు రావడం, ఈ షోలో పాల్గొనేవారు వారి రాష్ట్రాలలో అతి కొద్ధికాలంలోనే ప్రాచుర్యంలోనికి రావడం వాళ్ళకి సినిమా ఛాన్సులు, పేరు ప్రఖ్యాతలు కలగడంతో ఈ షోలకు గిరాకి బాగా పెరిగిపోయింది. ఈ షోలో జరిగే ప్రతీ సన్నివేశం ముందుగా స్క్రిప్టు ప్రకారం జరుగుతుంటుంది. శృంగారం అనేది కొన్ని సందర్భలలో సహాజంగా జరుగుతుంది. ఇద్దరు వ్యక్తులు మనస్సులు ఒక్కటైతే ఈ షోకు మంచి పాపులారిటీ వస్తుంది. లేకపోతే ఇందులో రెచ్చగొట్టి మరీ జంటలను కలిపే ప్రయాత్నాలు జరుగుతాయి. ఈషోలు నిర్వహించే నిర్వహాకులు ఇంక కొంచెం ముందుకు వెళ్ళి అందమైన సెలబ్రిటీలను ఎన్నికొని పిలిచి వారితో కమిట్‌మెంట్‌లు తీసుకొని మరీ ఈ షోలకు ఆహ్వానిస్తారు. ఈ షో కోసం దాదాపు 6 నెలలు ముందు నుండి దీనిపై కసరత్తు చేస్తారు. ఎవరైతే ఈ షో నిర్వహాకులకు అనుకూలంగా ఉంటారో చివరికి వారినే సెలక్ట్ చేసి వారిని షోలోకి పంపిస్తారు. ఇలా జరుగుతున్న దేశాలలో ఇండియా ఒక్క దేశమే కాదు, అమెరికా,న్యూయార్క్,ఆస్ట్రేలియా,బ్రజిల్,లండన్,అల్‌బేనియా,యూరప్,చివరికి ఆఫ్రికా దేశాలు వీటి నిర్వహాణకు పోటీ పడుతున్నాయి అంటే దీనికున్న రాబడి,పాపులారిటీ ఎంతో ప్రతి ఒక్కరూ అంచనా వేయచ్చు.

# బిగ్‌బాస్ సీజన్-3 నిర్వహకులపై శ్వేతరెడ్డి ఫిర్యాదు

**ఈ షో ను తెలుగు టీవీల నుండి వెలివేయాలి.**
**బిగ్‌బాస్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు**
**స్త్రీ కమిట్‌మెంట్ ఇవ్వకపోతే నో ఛాన్సు**
**బిగ్‌బాస్‌ను సంతృప్తి పరచాలి.**
**బిగ్‌బాస్ షో వలన ఎవరు బాగుపడలేదు.**

హైదరాబాద్,హ్యూమన్ రైట్స్,జులై:-బిగ్‌బాస్ సిజన్-3లో ప్రముఖ టివి.ఎంకర్ మరియు జర్నలిస్ట్ శ్వేతరెడ్డి బంజార్‌హిల్స్ పోలీస్ స్టేషన్‌లో బిగ్‌బాస్ నిర్వహకులపై ఫిర్యాదు చేసింది. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ బిగ్‌బాస్ షో పేరుతో అసాంఘీక కార్యకలాపాలు రుగుతున్నాయని, దీని వల్ల ఎవరికి ప్రయోజనం లేదని, ఈషో ద్వారా క్యాస్టింగ్ కౌచ్ జరుగుతుందని, బిగ్‌బాస్‌ను సంతృప్తిపరచాలని, ఎలా సంతోషపరుస్తారు..? అని అసభ్యకరంగా మాట్లాడుతున్నారని శ్వేతరెడ్డి ఆరోపించారు. బిగ్‌బాస్ నిర్వహిస్తున్న 3ముగ్గురు వ్యక్తులు రవికాంత్, శ్యామ్,రఘు తదితరులు ఆమెతో అసభ్యకరంగా మాట్లాడుతూన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిగ్‌బాస్ షో ద్వారా ఉత్తరాది సంస్కృతిని తెలుగు వాళ్ళపై రుద్దుతున్నారని అక్కడ వాళ్ళు ఈ షోలలో శృంగారానికి ప్రముఖ్యత ఇచ్చినట్లుగా ఈ షో పాల్గొనే వారు కూడా శృంగార సన్నివేశాలతో ప్రజలను,నిర్వహకులను సంతృప్తిపరచాలని వారి ఉద్దేశ్యమని శ్వేతరెడ్డి ఆరోపించారు. ఇటువంటి షోలను తెలుగు టీవిలలో ప్రసారం కాకుండా వెలివేయాలని ఆమె డిమాండ్ చేశారు. నాగార్జులాంటి సెలబ్రిటిస్ ఇటువంటి షోలకు ఎంకర్‌గా పనిచేయకూడదని ఆమె అభిప్రాయపడ్డారు.

ఇటువంటి రియాల్టి షో పేరుతో నిర్వహిస్తున్న ఈ బిగ్‌బాస్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని బంజార హిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# మానవ హక్కుల కోర్టులంటే ఏమిటి..? ఎలా ఏర్పడతాయి...?



డాక్టర్ జివిఎన్‌ఆర్ ఎస్ఎస్ ఎస్
వరప్రసాద్ గౌరవ సంపాదకులు

**మానవహక్కుల కోర్టులు:-**మానవహక్కుల ఉల్లంఘనల వల్ల ఉత్పన్నమయ్యే నేరాలను సత్వరంగా విచారించడానికి ప్రతిజిల్లాలోని ఒక సెషన్స్ కోర్టుని మానవహక్కుల కోర్టుగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమ్మతి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా విశదీకరించాలి.

**మానవహక్కుల ఉల్లంఘనల వల్ల ఉత్పన్నమైన నేరాలను విచారించడానికి:-** ఏదైనా సెషన్స్ కోర్టు ఇదివరకే ప్రత్యేక కోర్టుగా గుర్తింపబడినపుడు లేక ఇలాంటి నేరాలను విచారించడానికి అమలులోవున్న వేరే ఇతర చట్టాల ప్రకారం ఏదైనా ప్రత్యేకమైన కోర్టుని ఏర్పాటు చేసినప్పుడు దానికి ఈ నిబంధన వర్తించదు. ఈ నింబంధన ద్వారా వచ్చిన అధికారాన్ని వినియోగించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అనుమతితో రాష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జి.అదనపు మెట్రోపాలిటిన్ సెషన్స్ జడ్జి మేజిస్ట్రేట్ కోర్టులని మానవహక్కుల కోర్టులుగా విశదీకరించారు. ఈ కోర్టులు మానవహక్కుల ఉల్లంఘన వల్ల ఉత్పన్నమైన నేరాలను విచారిస్తాయి. ఆ నేరాల సత్వర విచారణ కోసం వీటిని ఏర్పరిచారు. (జీ.ఓ.ఎం.ఎస్.నెం:46, హోమ్(జనరల్-సి)1వ ఫిబ్రవరి 1996)గెజిట్ నోటిఫికేషన్ నెం.4,హైదరాబాద్ తేది3, ఫిబ్రవరి 1996). **మానవహక్కుల పరిరక్షణ చట్టంలోని సెక్షన్.2(డి)ప్రకారం :-** "భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో పొందుపరచబడిన వ్యక్తి జీవితం స్వేచ్ఛ,స్వాతంత్ర్యం,సమానత్వం,గౌరవం ఇంకా అంతర్జాతీయ ఒప్పందాలలో పొందుపరచబడి భారతీయ కోర్టుల ద్వారా అమలు పరచడానికి అవకాశం వున్న హక్కులన్నీ మానవహక్కులే. ఈ నిర్వచనాన్ని గమనించనప్పుడు మనకు అర్థమైన విషయం ఏమిటంటే, మానవహక్కులు అనే విషయం చాలా విస్తృతమైంది. అంటే మానవహక్కుల ఉల్లంఘనకి ఎవరైనా కూడా పాల్పడవచ్చు. కానీ మానవహక్కుల జాతీయ కమిషన్ అధికారం ఈ చట్టప్రకారం నియంత్రించబడింది. సంబంధిత సెక్షన్12(ఎ)ఏమి చెప్తుందో తెలుసుకుందాం. "మానవహక్కుల ఉల్లంఘన కమిషన్ దృష్టికి వచ్చినప్పుడు కమిషన్ తనకు తానుగా గానీ, బాధితులుగానీ, బాధితుల తరుపున ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు గానీ కమిషన్ విచారించవచ్చు. ఈ నిబంధన ప్రకారం మానవహక్కుల ఉల్లంఘన లేక దానికి ప్రేరేపణ లేక వాటిని నిలుపుదల చేయడంలో నిర్లక్ష్యం చేసిన పబ్లిక్ సర్వేంట్స్ చర్యల్ని మాత్రమే కమిషన్ విచారిస్తుంది. ఈ నింబధన కమిషన్ అధికార పరిధిని నియంత్రించింది. మన రాష్ట్రంలో మానవహక్కుల కమిషన్ని ఈ మధ్యనే ఏర్పాటుచేశారు. ఈ కమిషన్ కూడా సెక్షన్ 28 ప్రకారం ఈ విషయాలనే విచారించాల్సి వస్తుంది. అంటే రాష్ట్ర కమిషన్ కూడా మానవహక్కుల ఉల్లంఘనలకి పాల్పడ్డ, ప్రేరేపించిన,వాటిని నిలుపుదల చేయడంలో నిర్లక్ష్యం చేసిన పబ్లిక్ సర్వేంట్స్ చర్యల్ని మాత్రమే విచారిస్తుంది. మానవహక్కుల కోర్టులు మానవహక్కుల ఉల్లంఘనల వల్ల ఉత్పన్నమయ్యే నేరాలను విచారిస్తాయి. ఈ నేరాల సత్వర విచారణ కోసం ఈ కోర్టులని ఏర్పాటుచేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోర్టులను ఏర్పాటుచేయాలి అని మాత్రమే చట్టం నిర్దేశిస్తుంది. ఈ కోర్టులను ఏర్పాటు చేయడం కూడా రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టా ఇష్టాలతో ముడిపడి వున్నది. మానవహక్కుల అర్థం చాలా విస్తృతమైంది. ఈ కోర్టుల పరిధి విషయంలో స్పష్టత లేనందువల్ల దాదాపు అన్ని నేరాలు ఈ కోర్టుల పరిధిలోకే వస్తాయి. ఈ కోర్టులు కేసుల భారంతో నిండి పోయే అవకాశం లేకపోలేదు. ఈ కోర్టుల ఏర్పాటు మానవహక్కుల ఉల్లంఘనల వల్ల ఉత్పన్నమయ్యే నేరాలని సత్వరంగా విచారించడం. సెక్షన్ 30 ప్రకారం తన అధికారాలని వినియోగించి సెక్షన్ కోర్టుని మానవహక్కుల కోర్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. మానవహక్కుల ఉల్లంఘన కోసం ప్రత్యేకమైన ఏజన్సీలు ఏర్పాటు కానంతవరకు పోలీసులు వాటిని దర్యాప్తు చేయాల్సిందే.

**ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్:-** మానవహక్కుల కోర్టులలో పనిచేయడానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ని నియమించడమో లేక నిర్దిష్టం చేయడమో రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి ఉంటుంది. ఏడు సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసిన వ్యక్తిని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించాల్సి ఉంటుంది.

# ప్రాంతీయ పత్రికల సమస్యలు పరిష్కరించాలి



విజయవాడ,హ్యూమన్‌రైట్స్,జూలై :-ప్రాంతీయ పత్రికల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కార్యదర్శి తుమ్మా విజయకుమార్‌రెడ్డిని కలిసి ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకులు సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ ప్రాంతీయ పత్రికలు ప్రస్తుత పరిస్థితుల్లో రెగ్యులర్గా పత్రికలు ముద్రించి పంపిణి చేస్తూ ఎన్నో ఆర్ధిక ఇబ్బందులకు గురవుతున్నాయని,ప్రాంతీయ పత్రికల మీద ఆధారపడి వేలాది మంది కుటుంబాలు జీవిస్తున్నాయని వారందరిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతీయ పత్రికలకు చేయూత అందించాలని వారు కోరారు. రాష్ట్ర పత్రికా సంపాదకుల సంఘాన్ని అక్రిడిటేషన్ కమిటిలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసే అన్ని కమిటీలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే అన్ని కమిటీలలోను స్థానం కల్పించాలని ఈసందర్భముగా వారు కోరారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎ.పి.ఎస్.ఎస్.రాష్ట్రఅధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కుర్మాప్రసాద్‌బాబు,నందిగంకోటేశ్వరరావు, కార్యదర్శి పట్నాల సాయికుమార్,సహాయకార్యదర్శి జి. శ్యాంబాబు, కోశాధికారి రవిశేఖర్,కార్యవర్గసభ్యులు సిహెచ్.శ్రీనివాసరావు,ఎడిటర్లు ఖాసీం,మనోలేఖ సాగర్‌బాబు, ప్రజాప్రవాహం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల గ్రీవెన్స్‌కు అనూహ్య స్పందన ఆర్జీలు స్వీకరించిన జేసి

నెల్లూరు,హ్యూమన్‌రైట్స్,జూలై :- నెల్లూరు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అవుట్‌సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్-2 ఎస్తేరు సాధన హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనల మేరు ప్రతీ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. శుక్రవారం నెల్లూరులోని డి.ఆర్.డి.ఎ. కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల గ్రీవెన్స్ జరిగింది.

# చంద్రయాన్-2 రాకెట్ ప్రయోగాన్ని తిలకించేలా ఇస్రో ఏర్పాట్లు

నెల్లూరు,హ్యూమన్‌రైట్స్,జూలై :-నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుండి జరిగే రాకెట్ ప్రయోగాలు సామాన్య ప్రజలు కూడా తిలకించేందుకు ఏర్పాట్లు చేసిన విషయం తెలిసిందే. 5వేల నుండి 10వేల మంది వరకు కూర్చొని రాకెట్ ప్రయోగాన్ని తిలకించేలా గ్యాలరీని నిర్మించారు. తాజాగా చంద్రయాన్-2 ప్రయోగాన్ని తిలకించే వారి కోసం శుక్రవారం సాయంత్రం 6గం॥లనుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఇస్రో వెల్లడించింది.

# తెలంగాణలో సంచలనం రేపిన హాజిపూర్ హత్యలు

**శ్రావణి,మనీషాల హత్యకేసుల నిందుడు శ్రీనివాస్‌రెడ్డి**
**ఎవరీ శ్రీనివాస్‌రెడ్డి...?**

ఒరంగల్,హ్యూమన్‌రైట్స్,జూలై :-తెలంగాణలో సంచలనం రేపిన హాజీపూర్ హత్యల కేసులో పోలీసులు పురోగతి సాధించారు.శ్రావణి,మనీషాలను హత్యకేసులో అనుమానితులను అదుపులోనికి తీసుకున్నారు. హాజీపూర్ గ్రామానికి చెందిన పాత నేరస్తుడు శ్రీనివాస్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. శ్రావణి హత్య కేసులో అతని విచారిస్తున్న క్రమంలోనే మనీషా హత్య కూడా వెలుగులోనికి వచ్చింది. మనీషాపై అత్యాచారం చేసి చంపేసినట్లు పోలీసులు ముందు నిందుతడు అంగీకరించినట్టు తెలస్తోంది. అతడు ఇచ్చిన వాగ్మూలం ఆధారంగా మనీషా మృతదేహాన్ని పాతిపెట్టిన బావిలోనే మనీషా మృతదేహాన్ని పోలీసులు వెలికితీసారు. కీసరలో ఏసి మెకానిక్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్,కర్ణాటక,హైదరాబాద్‌లో పలు కేసులు ఉన్నాయి. హాజీపూర్ నుంచి ప్రతిరోజు కీసరకు వెళ్ళే క్రమంలో అమ్మాయిలను ట్రాప్ చేసివుంటాడని అనుమానిస్తున్నారు. నెలరోజుల వ్యవధిలోనే ఇద్దరు అమ్మాయిలను అతడు హత్యచేసినట్టు పోలీసుల ప్రాధమికంగా నిర్ధారణకు వచ్చారు. అతడు ఇంకా ఎన్ని దారుణాలకు పాల్పడ్డాడనే విషయాలు తెలుసుకునేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. మరోవైపు గ్రామస్తులు దాడి చేస్తారన్న భయంతో అతడి కుటుంబ సభ్యులు హాజీపూర్ వదిలిపారిపోయారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో భారీగా భద్రతా దళాలను మోహరించారు. అయితే శ్రీనివాస్‌రెడ్డి అరెస్టను పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు. నెలపది రోజుల క్రితం కాలేజికి వెళ్ళి తన కూతురు తిరిగిరాలేదని మనీషా తండ్రి మల్లేష్ తెలిపారు. పరువుపోతుందన్న భయంతో బయటికి చెప్పలేదని, తన కూతురు హత్యకు గురవుతుందని, ఊహించలేదని కన్నీటి పర్యంతమయ్యాడు. మనీషా తన నాలుగో కూతురని,హంతకుడిని కఠినంగా శిక్షించాలని అన్నాడు. తానొక వ్యక్తిని ప్రేమించానని, అతడిని పెళ్ళిచేసుకుంటానని తన కుటుంబ సభ్యులతో మనీషా చెప్పిందని తర్వాత ఆమె కనిపించకపోవడంతో ప్రేమికుడితో వెళ్ళిపోయివుంటాదని అందరూ భావించారు. శ్రీనివాస్‌రెడ్డి కారణంగా తమ గ్రామానికి చెడ్డపేరు వచ్చిందని హాజీపూర్ వాసులు వాపోయారు. మొదటి నుండి అతడికి నేర చరిత్ర ఉందని వెల్లడించారు. ఖచ్చితంగా అతడే ఈ రెండు హత్యలు చేసివుంటాడని అన్నారు. గతంలో హత్యకు గురైన ఆంధ్రా ప్రాంతానికి చెందిన మహిళను కూడా అతడే చంపివుంటాడన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. కర్నూలులోనూ శ్రీనివాస్‌రెడ్డిపై హత్య కేసు నమోదైందని తెలిపారు. బైకు దొంగతనాలకు కూడా పాల్పడినట్టు చెప్పారు.

**టి.కిరణ్, మీడియా ఇన్‌ఛార్జి,తెలంగాణ**

# మహిళలపైనా గృహ హింస కేసు పెట్టచ్చు : సుప్రీం



న్యూఢిల్లీ,హ్యూమన్ రైట్స్,జూలై:- గృహహింస చట్టం క్రింద మహిళలను కూడా ప్రాసిక్యూట్ చేయవచ్చునని శనివారం సుప్రీం కోర్టు పేర్కొంది. గృహ హింస చట్టంలోని సంబంధిత నిబంధన నుంచి అడల్ట్ మేల్ (మగ) అనే పదాన్ని కోర్టు కొట్టివేసింది. తనపై గృహ హింసకు పాల్పడినట్టు ఆరోపిస్తూ ఒక మహిళపై మరో మహిళ కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపింది. 2005 నాటి గృహ హింస చట్టంలోని సెక్షన్ 2(క్యూ)కింద పురుషులపై మాత్రమే ఫిర్యాదు చేసే అవకాశమున్నది. కాని న్యాయమూర్తులు కురియన్ జోసఫ్,రోహిన్‌టన్ ఎఫ్ నారిమన్‌లు గురువారం తీర్పునిస్తూ ఈ నిబంధన చట్టం లక్ష్యాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. గృహ హింసకు పాల్పడేవారిలో మహిళలు కూడా ఉంటారన్నారు. ఈ నిబంధన వలన మహిళల హక్కులకు ప్రభావవంతంగా రక్షణ కల్పించాలన్న లక్ష్యం దెబ్బతింటుందని ధర్మాసనం తెలిపింది. పురుషుడు ముందు ఉండకుండా, తన స్థానంలో మహిళను ఉంచుతాడని పేర్కొంది. 2015లో బోంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు గతవారం(శనివారం) రూలింగ్ ఇచ్చింది. మహిళలపై కూడా ఫిర్యాదు చేయవచ్చునని చట్టంలో ఉన్న విషయాన్ని హైకోర్టు పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం గృహ హింస కింద మహిళలను కూడా ప్రాసిక్యూట్ చేయవచ్చునని రూలింగ్ ఇచ్చింది.

# జగన్‌పై విశాఖలో కత్తితో దాడి చేసిన శ్రీనివాస్ బెయిల్ రద్దు

కాకినాడ,హ్యూమన్ రైట్స్,జూలై:- ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్మోహన్‌రెడ్డిపై విశాఖ ఎయిర్‌పోర్టులో కత్తితో దాడి చేసిన శ్రీనివాస్ బెయిల్ రద్దు చేసిన ఏపి హైకోర్టు. అతని బెయిల్ రద్దు చేయాలంటూ గత నెల 20వ తేదిన పిటిషన్ దాఖలు చేసిన ఎన్.ఐ.ఎ. శ్రీనివాస్ బెయిల్ ఇవ్వడంవల్ల కేసుని తప్పుదోవ పట్టిస్తున్నాడని, సాక్ష్యులని ప్రభావితం చేస్తున్నారని ఆరోపించిన ఎన్.ఐ.ఎ. ఎన్.ఐ.ఎ వాదనతో ఏకీభవించిన హైకోర్టు.

# వైద్య ఆరోగ్యశాఖలో బదిలీల నిలుపుదలను విరమించుకోవాలి: రీజినల్ ఛైర్మన్ విజయ్‌కుమార్


## ఉద్యోగులు కోరుకున్న స్థానంలో ఖాళీగా ఉంటే అక్కడికే పోస్టింగ్ ఇవ్వాలి

## హెచ్.ఆర్.పి.సి రాయలసీమ కొప్పుల విజయ్‌కుమార్

## స్పందించిన అధికారులు,బదిలీలకు గ్రీన్ సిగ్నల్, ఉత్తర్వులను తాత్కలికంగా నిలిపివేస్తున్న ప్రకటన

కడప,హ్యూమన్ రైట్స్,జూలై:- వైద్య ఆరోగ్యశాఖలో నాలుగు క్యాడర్లకు చెందిన 282 మంది ఉద్యోగుల బదిలీలు రద్దు చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ఆ శాఖ ఉన్నతాధికారులు వెంటనే విరమించుకోవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాయలసీమ రిజనల్ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన కడప జిల్లా హెచ్‌ఆర్‌పిసి ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10,11వ తేదిల్లో కడపలోని వైద్య ఆరోగ్యశాఖ రీజినల్ డైరెక్టర్ ప్రాంతీయ కార్యాలయంలో నాలుగు జిల్లాల ఉద్యోగులకు బదిలీల కౌన్సిల్ నిర్వహించారు. అయితే ఈ కౌన్సిలింగ్‌లకు నాలుగు జిల్లాల నుండి వచ్చిన ఉద్యోగులకు సరైన మౌళిక వసతులు కల్పించకపోగ ఉద్యోగులు కాళీగా ఉన్న స్థానాలకు తమకు అవకాశం ఇవ్వాలని రిక్వేస్టు పెట్టుకున్న వారికి ఇక్కడ పోస్టింగ్ ఇవ్వకపోవడం రాజకీయంగా మారిందన్నారు. 227 స్టాఫ్ నర్సులు,36మంది హెడ్‌నర్సులు,18 మంది హెల్త్ పబ్లిక్ టీచింగ్, ఒకరు నర్సింగ్ సూపరింటెండెంట్‌లు కలిపి మొత్తం క్యాడర్‌లకు చెందిన 282 మంది ఉద్యోగులకు వారికి ఇచ్చిన స్థానాల్లో ఉద్యోగులను బదిలీ చేయాలన్నారు.కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలను రద్దు చేయడమంటే ఉద్యోగులను వేదించడమేనని ఆయన పేర్కొన్నారు.జూలై 18న బదిలీల కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేస్తూనట్లు వైద్యశాఖ అధికారులు ప్రకటించారు. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ రాయలసీమ రీజినల్ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరడంతో బదిలీల కౌన్సిలింగ్‌కు గురువారం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్‌రెడ్డి బదిలీల కౌన్సిలింగ్‌ను యధావిధిగా కొనసాగించాలని గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. డిమాండ్‌కు స్పందించిన వైద్యఆరోగ్య శాఖ అధికారులకు,రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయసలహాదారు ఎన్.అంజాద్ అలీఖాన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# భారతదేశానికి కేంద్రం (నడిబొడ్డు) నాగ్‌పూర్



ఒంగోలు,హ్యూమన్ రైట్స్,జూలై:- మనం ఏదైనా తెలియని ప్రదేశానికి,నగరానికి వెళ్ళాలనుకుంటే ఎంత దూరం,ఎలా వెళ్ళాలి..? అని గూగుల్‌సెర్చ్ చేస్తాం. ఎన్ని మైళ్ళు, ఎన్ని కిలోమీటర్లని లెక్కలేస్తుంటాం. అలా చేయాలంటే ముందుగా జీరో మైలురాయినుంచే కదా లెక్కించాలి. అలా లెక్కలేయాలంటే మనదేశానికి జీరో మైలురాయి ఎక్కడుందో తెలుసుకోవాలిగా...ఇది మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉంది. దీన్ని బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో 1907లో ఏర్పాటుచేసారు. దీనికి చిహ్నంగా అక్కడ ఓ స్తంభాన్ని నిర్మించారు. అలాగే నాలుగు దిక్కులను సూచించే విధంగా ఇక్కడ నాలుగు గుర్రాల బొమ్మంటాయి. బ్రిటీష్ వారి పరిపాలనా కాలంలో వారు నాగ్‌పూర్ దేశానికి కేంద్రంగా భావించేవారు. అందుకే ఈ ప్రదేశంలోనే జీరో పాయింట్ మైలురాయిని ఏర్పాటుచేశారు.

# పంచ్ డైలాగులు మీ పిల్లల జీవితాలను ప్రశ్నార్థకంగా మారుస్తుందా...?



డా॥. టి. జగన్మోహన్,
సైకాలజిస్ట్, హైదరాబాద్

తల్లి దండ్రులుగా ఉన్న ప్రతీ ఒక్కరూ నేను చెప్తున్న ఈ విషయం ఖచ్చితంగా ఒప్పుకోవాల్సిందే. మన పిల్లలు సినిమాల నుండి చెడు నేర్చుకునేవి ఎక్కువ, మంచివి తక్కువ. సినిమా క్యారెక్టర్ ఏదైనా కావచ్చు. కానీ దాని ప్రభావంనకు ఈ సమాజం బలి. ప్రతి సినిమా పంచ్ డైలాగులకు ప్రధాన్యత నిస్తుంది. ఇదే మన పిల్లలకు ఒక జబ్బుగా ప్రతీ ఒక్కరిలో సంక్రమిస్తుంది. మనం ఖర్చు పెట్టే ఒక్క వంద,రెండు వందల రూపాయల టిక్కెట్టుకి ఒక వ్యక్తిత్వం,లేదా ఒక వ్యక్తి బలైపోతున్నారు. సినిమా చూసి ప్రతీ ప్రేక్షకుడికి తనకు తెలియకుండానే ఆ జబ్బులు సంక్రమిస్తుంది. అవి ఎలా వెంట వస్తాయో,దాని ప్రభావం తీవ్రత ఎంత చూపుతుందో మీరు తెలుసుకుందాం..!

**మన పిల్లలు బట్టీ పెట్టి నేర్చుకున్న సినిమా పంచ్‌డైలాగులు :-** నేను ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను, నేను మాట్లాడేటప్పుడు నీ చెవులు మాత్రమే వినాలి, నాకు నేనే రాజుని,నాకు నేనే మంత్రిని, ఎవ్వడు కొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో వాడే పండుగాడు, నేను ఎవ్వడినో తెలుసుకుని మాట్లాడు, నాకు ఎవ్వరూ నీతులు చెప్పొద్దు, నాకు ఇంకొకరి సలహా తీసుకొనే అవసరంలేదు, నా దగ్గరికే అందరూ రావాలి, పక్కవాడు ఎలా వున్నా పర్వాలేదు, నేను సీతయ్యను ఎవ్వడి మాట వినను, అంతా నా ఇష్టం. (ప్రతీ సినిమాలో ఆకర్షణీయమైన ఒక జబ్బుకి సంబంధిమైన పంచ్ డైలాగు ఉంటుంది.)దీనినే మా సైకాలాజిస్ట్ అసోసియేషన్ ఒక జబ్బుగా గుర్తించింది.

**నారసిస్టిక్ పర్సనాలిటీ డిసార్డర్ - (ఎన్.పి.డి) వ్యక్తి యొక్క లక్షణాలపై చర్చ:- స్వభావము:** స్వీయశోషిత,స్వీయ - భావన, స్వీయ కేంద్రీకృత,స్వీయ సంబంధించి, తనని తానూ దేవుడిగా భావించేవాడు. వారి చేష్టలు:- స్వీయ ప్రశంసలు, విపరీతంగా అభిమానింపబడే కోరిక, భజన మండలి, అధికార దాహం, ఇతరులను అవమాన పర్చడము, లోకాధిపతినన్న గర్వం, అందరి మీద చిన్న చూపు చూడడము, కుటుంబసభ్యులను, స్నేహితులు అకారణంగా లెక్క చేయకపోవడం తరుచూ ఇతరులను దూషించడము, జీవితంలో ఏ అవకాశం వచ్చిన నేనే ముందుండాలి. నా కన్నా ముందు ఎవ్వరు ఉండకూడదు, ఎవ్వరు ఎంత మంచి పని చేసినా, దానికి తగిన గుర్తింపు తనకే దక్కాలని ఆరాటపడేవాడు, ఏ చిన్న పనైనా తనకు తెల్సిన తరువాత అందరికి తెలియాలి, నా నాయకత్వంలో లోపం ఉండదు, తన తప్పుని ఎప్పుడూ ఒప్పుకొకపోవడం, ప్రతి చిన్న విషయానికి గుర్తింపు, ప్రశంస, హహకారాలు కోసం ఆర్భాటం, సొంత డబ్బా ఎక్కువ, ఇతరులను దయ కరుణ ప్రేమ విషయాలలో నిర్లక్షంగా చూడడం, అసహనం,ఆగ్రహం,అసూయా తదితర లక్షణాల తీవ్రత కలిగి వుండడం. సమాజం గురించి ఏ మాత్రము లెక్కచేయకపోవడం,కనీసం విలువలు లెక్కచేయకపోవడం. **కారణాలు:-**గారాబం,శృతిలేని సంసారం, కుటుంబంలో ఎవ్వరి గురించి ఎవ్వరికి పట్టింపులేకపోవడం, ఒకే కొడుకు లేదా ఒకే కూతురు, డబ్బు, పరువు, ప్రతిష్ట,ప్రాముఖ్యతతో అసాధరణమైన విలాసంగా పెరుగుదల, ఒంటరిగా నేర్చుకొవడం,పైకి రావడం, అన్ని రకాల స్వేచ్ఛ.జీవితం, ఉచితంగా దొరకడం, తరుచూ గుర్తింపుకై కలత చెందడం,స్వేచ్ఛకై ఆరాటపడటం,.**దీని కారణాలు:-** కుటుంబపరంగా కానీ, పెరిగిన వాతావరణంలో కాని కావచ్చు. **వయసు్స:-** 12 లేదా 14 సంవత్సరాల నుండి పిల్లల్లో ఇది పెరగవచ్చు. **ప్రభావాలు:-** చదువు,ఆట,పాట,పోటీలు,సత్సంబంధాలు, సంబంధాలు కోల్పోవడం, పనివాళ్ళతో, కుటుంబంలో,స్నేహితులతో, చిన్న చూపు, నేనే పెద్ద, గొప్ప, ఉత్తమము అన్న భావనతో తోటి వాళ్ళతో సహకరించకపోవడం,.**సహాయకచర్యలు:-** ఒక కౌన్సెలర్ సర్యవేక్షణలో వుండడము. **చికిత్స:-** సపోర్టు గ్రూప్, కౌన్సిలింగ్ సైకాలిజీ,ఫామిలీ థెరఫీ,(మెడిసిన్ తక్కువ, కేర్ ఎక్కువ)

**తల్లితండ్రుల పాత్ర:-** ఆధ్యాత్మికంగా భక్తి భవనలు పెంపొందించడము, ఆటపాటలతో గ్రూప్‌లో కలవడం, తరుచూ బంధు మిత్రులతో కలవడము, నేను అన్న భావననుండి మనము అన్న సమగ్రత భావము పెంచడము, అందరు సమానులే అన్న సహృదయం,ప్రపంచం అంతా ఒక్కటే అన్న ఆలోచన శక్తి, ఒకరికి ఒకరు అవసరము అన్న మంచి ఆలోచన కలిగి ఉండడమే.

## మనిషికి సమయమనం ఎంతైన అవసరము

ఒకపాము వడ్రంగి దుకాణంలోకి దూరి, అక్కడ ఉన్న రంపంపై నుండి ప్రాకినప్పుడు పాముకు స్వల్పంగా గాయమైందట. వెంటనే పాము కోపముతో రంపమును గట్టిగా కరిచింది. ఈసారి పాము నోటిలో పెద్ద గాయమై రక్తం వచ్చిందట. పాముకు అసలేమి జరుగుతుందో తెలియక,రంపం తనపైన దాడి చేస్తుందనుకొని, వెంటనే రంపమును గట్టిగా చుట్టుకొని,తన బలమంతా ఉపయోగించి, రంపమునకు ఊపిరి అందకుండా చేసి చంపివేయాలని నిర్ణయించుకొని చివరికి తన ప్రాణం మిదికి తెచ్చుకొందట. మనము కూడా కొన్ని సమయాలలో ఆలోచన లేకుండా, ఆవేశంలో మనకు కష్టం కలిగించిన వారిపై ఇలానే స్పందించి, చివరకు మనమే ఆపదలకు గురి అవుతాము. అవతలి వ్యక్తికి అసలు జరిగినదానికి సంబందంలేదని తెలుసుకొనే లోపు జరగవలసిన నష్టం జరిగిపోతుంది. జీవితంలో ప్రశాంతంగా ఉండాలంటే కొన్నిసార్లు అనవసరమైన కొన్ని పరిస్థితుల్ని,మనుషులను,వారి ప్రవర్తనను, వారి మాటలను, అసూయలను మరియు ద్వేషాలను పట్టించుకోకుండా ఉండాలి. కొన్ని సార్లు అసలు రియాక్ట్ కాకపోవడమే ఆరోగ్యానికి మంచిది.

## మంట కలిసిన మానవత్వం.....

ఫోన్ గణ గణ మోగింది...! జ్యోతి అనే ఆమె పరుగు పరుగున ఫోన్ దగ్గరికి వెళ్ళింది. ఆమె మనసు చాలా ఆందోళనగా ఉంది.'నమస్కారం అండి ' అట్నుంచి ఎవరిదో గొంతు...! నమస్కారం...!చెప్పండి" జ్యోతి బదులు ఇచ్చింది. మీరు కుక్క తప్పిపోయింది అని పేపర్‌లో ప్రకటన ఇచ్చారు కదా...! "అవునండి..!మీకు కనబడిందా...! ఎక్కడ కనబడింది...? మీరు ఎవరు..? ఎక్కడ ఉంటారు..? మీదగ్గర ఉందా...? ఎలా రావాలి...? అది లేక ఇంట్లో అందరం అన్నపానాలు లేకుండా ఉన్నాము. దయచేసి ఎక్కడ ఉన్నారో చెప్పండి ఇప్పుడే బయలుదేరి వచ్చేస్తాం.."ఇంచుమించు ఏడుపు గొంతుతో ఆదుర్ధాగా అడిగింది జ్యోతి.మేము వృద్ధాశ్రమం నుండి మాట్లాడుతున్నామండి. మీరిక్కడ మొన్న వదిలి వెళ్ళిన మీ అత్త మామలను చూడడానికి మీ కుక్క నిన్న సాయంత్రం వచ్చి ఇక్కడే ఉండి పోయింది"...............................

**నీతి ఏమిటో ఎవరికి వారే ఆలోచించి తెలుసుకోండి....!**


# వార్డెన్ నిర్లక్ష్యంతోనే పిల్లలకు అస్వస్థత

## హాస్టల్‌లో వంటలు బాలేదని విద్యార్థులు ఫిర్యాదు

## పట్టించుకోని ప్రిన్సిపల్.

కడప,హ్యూమన్ రైట్స్,జూలై:– ఏపి గిరిజన గురుకుల పాఠశాలలో వార్డెన్ శ్రీనివాస్‌రావు నిర్లక్ష్యంతోనే విషహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని వెంటనే ఆ వార్డెన్‌పై కేసు నమోదు చేయాలని రాయలసీమ రీజనల్ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కడప జిల్లా సంస్థ సభ్యుల బృందంతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ విద్యార్థులపై బాధ్యత లేకుండా వ్యవహరించారన్నారు. వంటలు బాగలేదని విద్యార్థులు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేస్తే విద్యార్థులను భయపెట్టినట్టు తమ దృష్టికొచ్చిందన్నారు. 55మంది విద్యార్థులు హాస్టల్‌లో పెట్టిన విష ఆహారాన్ని తిని అస్వస్థతకు గురి అయితే అతని మీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తన విధుల పట్ల బాధ్యత లేకుండా ప్రవర్తించిన శ్రీనివాసరావును సస్పెండ్ చేయకపోతే హెచ్.ఆర్.సి.లో కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఛైర్మన్ షేక్, చాన్‌బాషా, న్యాయసలహాదారులు ఎన్.అంజద్‌అలీఖాన్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

# దేశాన్ని శరణార్థుల రాజధానిగా మార్చలేం






ఢిల్లీ: అసోంలో జాతీయ పౌరసత్వ జాబితా(ఎన్ఆర్సీ) రూపకల్పనకు విధించిన జులై 31 గడువును పొడగించాలంటూ కేంద్రంతో పాటు ఆ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రపంచంలో భారత్‌ను శరణార్థుల రాజధానిగా మార్చలేమని ఈ సందర్భంగా కేంద్రం వ్యాఖ్యానించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయి నేతృత్వంలోని ధర్మాసనం ఈ అంశంపై వాదనలు స్వీకరించింది. ఎన్ఆర్సీ ముసాయిదా నమూనాల పరిశీలనకు సమయం ఇవ్వాలని కేంద్రం కోర్టును కోరింది. బంగ్లాదేశ్ సరిహద్దు గ్రామాల్లోని లక్షలాది మందిని స్థానిక అధికారులు అక్రమంగా జాబితాలో చేర్చారని ఆరోపించారు. ఈ విషయంలో తుది గడువును ఎట్టిపరిస్థితుల్లోనూ పొడిగించేది లేదని గతంలోనే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పౌరులను చేర్చడం, తీసివేయడం, వ్యక్తుల ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవడం వంటి అంశాల్లో అసోం ఎన్ఆర్సీ సమన్వయకర్తకు ధర్మాసనం పూర్తి స్వేచ్ఛ కల్పించింది. అసోం ఎన్ఆర్సీ తొలి ముసాయిదా జాబితాను డిసెంబర్ 31, 2017, జనవరి 1, 2018లో ప్రచురించారు. మొత్తం 3.29 కోట్ల దరఖాస్తులు రాగా.. అందులో 1.9 కోట్ల మందిని మాత్రమే జాబితాలో చేర్చడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. గత ఏడాది జూలై 30న విడుదల చేసిన జాబితాలో దాదాపు 40 లక్షల మందిని తొలగించారు. అయితే ఇది తుది జాబితా కాదని జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం సూచించింది.


**– దారపు నాగిరెడ్డి సైకాలజిస్ట్ రాజమండ్రి**

# భారతపౌరులారా..! ఉద్యమబంధవులారా..!
# భారతరాజ్యాంగము



అవతారిక (ప్రియాంబుల్)లేక (ప్రస్తావన,పీఠిక అని కూడా అనవచ్చు)భారతదేశ ప్రజలమగు మేము భారతదేశమును సార్వభౌమ్య (సర్వసత్తాక),సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యముగ ఏర్పరచుకుని, అందలి పౌరులెల్లరకు సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయమును ఆలోచనాపరమైన, భావప్రకటనకు సంబంధించిన మరియు ఏదేని విశ్వాసమునకు, ఆరాధనకు సంబంధించిన స్వేచ్ఛను అంతస్థులోనూ, అవకాశములలోనూ సమానత్వమును కలిగియుండునట్లును, వారందరిలో పరస్పరం వ్యక్తి గౌరవమును, జాతి ఐక్యత మరియు అఖండతలను చేకూర్చగల సౌభ్రాతృత్వము నెలకొనులాగుననూ ప్రవర్తించుటకు సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకుని,రాజ్యాంగ సభయందు ఈ రాజ్యాంగమును ఒప్పందమును అంగీకరించి, అధి శాసనము చేసుకుని,మాకు మేముగా వ్రాసి ఇచ్చుకున్నది. ఈ అవతారికను, ప్రతి ఉద్యమకారుడు, ప్రతికార్యకర్త విధిగా కంఠస్తంచేయవలెను. భారతదేశంలోవున్న పవిత్ర మతగ్రంథములైన మహాభారతం,భగవద్గీత,రామాయణం,ఖురాను,బైబిల్ కన్న పరమ పవిత్ర గ్రంథము భారతరాజ్యాంగమే..!అందుచేత భారత రాజ్యాంగమును విధిగా గౌరవించవలెను, అట్లు గౌరవించని ఏ పౌరుడైననూ ఈ దేశములో నివసించుటకు అర్హుడుకాడు. **డా.అచ్యుతరామయ్య మల్యాల సమాచారహక్కు చట్టం విభాగం రీజనల్ ఛైర్మన్(ఏపి అండ్ టిఎస్)**

# కులభూషణ్‌పై పాక్ చర్యను తప్పు పట్టిన న్యాయమూర్తులు



నావికా దళంలో పనిచేసి రిటైరై వ్యాపారం చేసుకుంటున్న కుల్‌భూషణ్ జాధవ్‌పై భారత గూఢ చారిగా కేసు బనాయించి మూడేళ్లుగా నిర్బంధించడమే కాదు... ఆయన నేరాలు రుజువయ్యా యంటూ 'నిర్ధారించి' మరణశిక్ష కూడా విధించిన పాకిస్తాన్ చర్యను అందరూ ఊహించినట్టే ది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం తప్పుబట్టింది. ఆయన్ను కలవడానికి భారత దౌత్య అధికా రులను అనుమతించాల్సిందేనని తేల్చిచెప్పడంతోపాటు కుల్‌భూషణ్ మరణశిక్షను పునస్సమీక్షించ మని సూచించింది. 16మంది న్యాయమూర్తుల్లో చైనాకు చెందిన న్యాయమూర్తితోసహా 15మంది పాకిస్తాన్ చర్యను తప్పుబట్టడం అసాధారణం. నైతికంగా పాక్‌కు ఇది కోలుకోలేని దెబ్బ. ఈ తీర్పును గుర్తించి, గౌరవిస్తే అది పాకిస్తాన్‌కే మంచిది. కుల్‌భూషణ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు లేవని 2016లో అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్ విదేశీ వ్యవహారాల సలహాదారు సర్తాజ్ అజీజ్ తనంత తానే బయటపెట్టారు. కానీ ఆ తర్వాత ఆ ప్రకటనను వెనక్కి తీసుకున్నారు. పైగా కుల్ భూషణ్ ఉదంతాన్ని వెల్లడించడానికి పాకిస్తాన్ ఎంచుకున్న సమయం కూడా అనేక అనుమానాలకు తావిస్తుంది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఉన్న వైమానిక దళ స్థావరంపై జరిగిన ఉగ్రదాడిపై ఇరు దేశాల ఉమ్మడి దర్యాప్తు ప్రారంభం కాబోతున్న సమయంలో కావాలని ఈ గూఢచర్యం ఉదంతాన్ని పాకిస్తాన్ తెర మీదికి తీసుకొచ్చింది. పరస్పరం శత్రుత్వం ఉన్న రెండు దేశాల్లోని పౌరులు అవతలి దేశం వెళ్లడానికి ప్రయత్నిం చినప్పుడు సహజంగానే వారిపై నిఘా ఉంటుంది. వారేం చేస్తున్నారో, వారి కార్యకలాపాల స్వభావం ఎటువంటిదోనన్న ఆరా ఉంటుంది. ఆ దేశంలో ప్రవేశించడానికి తగిన అనుమతులున్నా ఇవి తప్పవు. ఇలాంటివి ఏమీ లేకుండా పట్టుబడితే ఇక చెప్పనవసరం లేదు. ఆచూకీ కూడా దొరక్కుండా ఖైదు చేయడం లేదా ప్రాణం తీయడం చాలా సులభం. పాకిస్తాన్ జైళ్లలో గూఢచారుల ముద్ర పడి పలువురు భారతీయులు మగ్గుతున్నారని, అలాగే 1971 యుద్ధకాలంలో పట్టుబడిన పలువురు జవాన్లు అక్కడి జైళ్లలో ఉన్నారని మన దేశం ఆరోపించడం, దాన్ని పాకిస్తాన్ తోసి పుచ్చడం రివాజుగా సాగుతోంది. పైగా కుల్‌భూషణ్ ఉదంతంలో అనేక అనుమానాలున్నాయి. ఆయన్ను బలూచిస్తాన్‌లో గూఢచర్యానికి పాల్పడుతుండగా అరెస్టు చేశామని పాకిస్తాన్ చెబు తోంది. కానీ వ్యాపార పనుల నిమిత్తం ఇరాన్‌లో ఉండగా అక్కడి పాక్ ఏజెంట్లు కుల్‌భూషణ్‌ను అపహరించుకుపోయారన్నది మన దేశం ఆరోపణ. ఆయన కుటుంబసభ్యులు చెబుతున్న అంశా లను బట్టి చూసినా ఆయనను ముందే అపహరించిన సంగతి వెల్లడవుతుంది. అంతకు మూణ్ణెల్ల ముందే కుల్‌భూషణ్‌తో తమకు సంబంధాలు తెగిపోయాయని, ఆయన ఉన్నట్టుండి ఫోన్‌కు అందు బాటులో లేకుండా పోయారని కుటుంబసభ్యులు చెప్పారు. కుల్‌భూషణ్ ఉదంతంలో పాకిస్తాన్ చెబుతున్నది విశ్వసించడానికి మొదటినుంచీ దాని చేతలే అడ్డొస్తున్నాయి. ఈ విషయంలో ఆ దేశం ప్రవర్తన పూర్తి అనుమానాస్పదంగా ఉంది. ఎవరి కార్యకలాపాలపైన అయినా సందేహాలున్నప్పుడు అదుపులోనికి తీసుకోవడం, ప్రశ్నించడం సర్వ సాధారణం. కానీ వేరే జాతీయుణ్ణి అరెస్టు చేసినప్పుడు పాటించాల్సిన కనీస నిబంధనలు వియన్నా ఒడంబడికలో స్పష్టంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆ ఒడంబడికలోని 36(1)(సి) అధికరణ ప్రకారం వేరే దేశం నిర్బంధంలో ఉన్నవారిని కలిసి మాట్లాడటం, వారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం దౌత్య అధికారుల హక్కని స్పష్టంగా చెబుతోంది. వాటిని సక్రమంగా పాటించి ఉంటే పాకిస్తాన్ వాదనకు ఎంతో కొంత బలం ఉండేది. బలూచిస్తాన్‌లో భారత్ గూఢచర్యానికి పాల్పడుతున్నదని, అక్కడ విధ్వంసకర కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నదని ఎప్పటినుంచో ఆరోపిస్తున్న పాకిస్తాన్‌కు ఈ కేసు ఎంతో అక్కరకొచ్చేది. కానీ కుల్‌భూషణ్ ఉదంతంలో ఎన్ని కంతలున్నాయో దానికే బాగా తెలుసు. అందుకే అపహరించుకుపోయిన మూడునెలలకుగానీ ఆ సంగతిని బయటపెట్టలేదు. ఆ తర్వాతనైనా ఆయన్ను కలవడానికి భారత దౌత్య అధికారులను అనుమతించలేదు. పైగా తనపై వచ్చిన ఆరోపణలన్నిటినీ ఆయనే అంగీకరించాడంటూ ఒక వీడియో విడుదల చేసింది. నిర్బం ధంలో ఉంచి, ఎవరినీ కలవనీయకుండా కట్టడి చేసి, బెదిరించి భయపెట్టి తీసుకున్న ఈ ఒప్పుదల ప్రకటనకు గడ్డిపోచ విలువైనా ఉంటుందా? ఈ వీడియోలో 'అనేకమంది మరణానికి దారితీసిన ఉగ్రవాద కార్యకలాపాలతో భారత్‌కు సంబంధం ఉన్నద'ని కుల్‌భూషణ్‌తో చెప్పించారు. కానీ నిర్దిష్టంగా ఒక్కటంటే ఒక్క ఉదంతం ప్రస్తావనైనా అందులో లేదు. పైగా సైనిక కోర్టు ఆయనపై రహస్య విచారణ నిర్వహించి మరణశిక్ష విధించిన తీరు కూడా హాస్యాస్పదం. న్యాయవాదిని నియమించుకోవడానికి, తనకు జరిగిందేమిటో వివరించి న్యాయం కోరడానికి ఆయనకు అవకాశ మీయకుండా నిర్వహించిన విచారణకు విశ్వసనీయత ఏముంటుంది? అసలు గూఢచారిగా పొరుగు దేశంలో కార్యకలాపాలు నడపడానికి వెళ్లే వ్యక్తి తన దేశానికి సంబంధించిన పాస్‌పోర్టును దగ్గర ఉంచుకుంటాడా? సాధారణంగా ఎవరినైనా వేరే దేశంలో గూఢచర్యం చేయడానికి పంపినప్పుడు గూఢచార సంస్థలు ఆ దేశం తాలూకు పాస్‌పోర్టును సమకూరుస్తాయి. లేదా మరో దేశం పాస్ పోర్టును సంపాదించి ఇస్తాయి. తాజా తీర్పు వల్ల కుల్‌భూషణ్‌కు విముక్తి లభిస్తుందని భావించడం కష్టమే. ఈ తీర్పు ఆసరాతో అంతర్జాతీయంగా పాకిస్తాన్‌పై మన దేశం మరింత ఒత్తిడి పెంచాలి. ఇలాంటి కేసులో సత్ఫలితాలు రావాలంటే రాజకీయ పరిష్కారమే మార్గం. ఇరు దేశాలమధ్యా జరిగే చర్చలే అందుకు దోహదప డతాయి. భారత్‌లో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తూ ఇలా తప్పుడు ఆరోపణలతో ఎదురుదాడి చేయడం వల్ల వీసమెత్తు ప్రయోజనం ఉండదని పాకిస్తాన్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. కుల్‌భూషణ్ ఉదంతం వల్ల అంతిమంగా తన ప్రతిష్టే దెబ్బతిన్నదని అది తెలుసుకోవాలి. అమెరికా పర్యటనలో

ఉన్న పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎట్టకేలకు నిజాన్ని అంగీకరించారు. తమ దేశంలో ఇంకా 30వేల నుంచి 40వేల మంది ఉగ్రవాదులు ఉన్నారని బహిరంగంగా ప్రకటించారు. గత ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోవడం వల్లే వాటి కార్యకలాపాలు హెచ్చుమీరాయన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన యునైటెడ్ స్టేట్స్ పీస్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాలు బయటపెట్టారు. ముష్కరులంతా అఫ్ఘానిస్థాన్, కశ్మీర్ ప్రాంతాల్లో శిక్షణ పొంది దాడులకు పాల్పడుతున్నారన్నారు. 2014లో తాలిబన్లు చేసిన దాడిలో దాదాపు 150 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయినప్పుడే..దేశంలో ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలను ఏమాత్రం అనుమతించొద్దని నిరయం తీసుకున్నా మన్నారు. ఈ మేరకు అన్ని పార్టీలు కలిసి కార్యాచరణ రూపొందించా యన్నారు. కానీ చిత్తశుద్ధి లోపించిన గత ప్రభుత్వాలు దాన్ని అమలుచేయ లేకపోయాయని తెలిపారు. తన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉగ్రసంస్థల నిర్వీర్యం కోసం చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు.అంతకు ముందు జరిగిన మరో కార్యక్ర మంలో దేశంలో దాదాపు 40 ఉగ్రవాద సంస్థలు ఉండేవని ఇమ్రాన్ వెల్లడించారు. వాటి విషయంలో పాక్ ప్రభుత్వం ఎప్పుడూ వాస్తవాలను బహిర్గతం చేయలేదని.. అమెరికాకు అబద్ధాలు చెబుతూ వచ్చిందని అంగీకరించారు. "ఉగ్రవాదానికి వ్యతిరే కంగా మేం అమెరికాతో కలిసి యుద్ధం చేశాం. కానీ, పాక్ ప్రభుత్వం అమెరికాకి వాస్తవాలు చెప్పలేదు. ఎందుకంటే పాక్ గత ప్రభుత్వాలు తమ నియంత్ర ణలో ఉండేవి కావు. అప్పట్లో దాదాపు 40 ఉగ్రవాద సంస్థలు పాక్ కేంద్రంగా పనిచేస్తు న్నాయి. అసలు దేశం ఎలా మనుగడ సాగిస్తుందనే చర్చ జరిగింది. ఉగ్రవాదంపై పోరాడాలని అమెరికా కోరింది. కానీ, మేం మాత్రం మా ఉనికి కోసం పోరాడాం" అని అమెరికా కాంగ్రెస్ సభ్యురాలు షీలా జాక్సన్ ఏర్పాటు చేసిన సభలో ఇమ్రాన్ తెలిపారు. గత కొన్నేళ్లుగా అమెరికా-పాక్ మధ్య సంబంధాలు ఆశించిన స్థాయిలో లేవని.. ఇకపై వాటి పునరుద్ధరణకు కృషి చేస్తామని ఇమ్రాన్ చెప్పుకొచ్చారు. తాలిబన్లతో చర్చల విషయంలో అమెరికాకు సహకరిస్తామని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బిశ్వభూషణ్



రాజమహేంద్రవరం,హ్యూమన్‌రైట్స్,జూలై:- ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు తాత్కలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ ఆయన చేత రాజ్‌భవన్ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోపాటు మంత్రులు,సి.ఎస్.ఎల్వీ సుబ్రహ్మణ్యం,ప్రతిపక్షనేత చంద్రబాబు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌బాబు,పలువురు ముఖ్య అధికారులు, ఎమ్మెల్యేలు,రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

**వివరాల్లోకి వెళ్తే :-**1934ఆగస్టు3న ఒరిస్సాలో పరశురాంహరిచందన్ దంపతులకు జన్మించారు. బి.ఎ.హానర్స్‌లో పట్టాపొంది, ఎల్.ఎల్.బిలో పట్టభద్రులైనారు. అటుతరువాత న్యాయవాదిగా పనిచేస్తు అవినీతి,అన్యాయాలపై ఉద్యమిస్తూ, సామాజిక,రాజ్యాంగ హక్కులపై అవగాహన కల్పించేవారు.న్యాయవాదిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న బిశ్వభూషణ 1971 బారతీయ జనసంఘలో ప్రవేశించి రాజకీయలలోనికి అడుగుపెట్టారు.1977లో జనతాపార్టీ నుండి ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికల్లో విజయంపొంది ఎమ్మెల్యేగా పనిచేశారు. బి.జె.పి పార్టీ నుండి 1980 నుండి 1988వరకు ఒరిస్సా బి.జె.పి అధ్యక్షునిగా పనిచేశారు.అటుతరువాత చిలికా శాసనసభ నుండి 1990లో జనతాదళ్ పార్టీ నుండి పోటీ చేసి రెండవసారి శాసనసభకు ఎన్నికైనారు.తర్వాత భువనేశ్వర్ అసెంబ్లీ స్థానానికి మారి 3సార్లు బిజెపి శాసనసభ్యుడిగా ఎన్నికైనారు.సంకీర్ణ ప్రభుత్వంలో న్యాయ,రెవెన్యూ,ఫిషరీస్‌లలో మంత్రిత్వశాఖలను నిర్వహించారు. జాతీయ రాజకీయాలలో చురుకైన పాత్రపోషించారు. రాష్ట్రీయా స్వయంసేవక్ సంఘ్‌తో సుదీర్ఘంగా అనుభంధం కలిగివున్నారు. బిజెపిలో క్రియాశీలకంగా ఉంటూనే పలు రచనలు చేశారు. అవినీతిపై పోరు, మొక్కల పెంపకంపై ప్రత్యేకమైన ఆశక్తి కలిగిఉండేవారు. కవిత్వమంటే ఎక్కువ మక్కువున్న హరిచందన్ ఒరియాలో ఎన్నో పుస్తకాలు రచించారు. చారిత్రక ప్రదేశాలంటే ఆయనకు ఎంతో మక్కువ. అనూహ్యంగా ఎవ్వరూ ఊహించకుండానే ఈయన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పీఠాన్ని అధిరోహించారు.

# కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధం : ట్రంప్



భారత్,పాక్‌ల మధ్య అణుయుద్ధంరాదని పాక్‌ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ తేల్చిచెప్పారు. భారత్ తన అణ్వాయుధ సమీకరణ నిలిపివేస్తేనే, తాము కూడా ఆపేస్తామని ఆయన స్పష్టంచేశారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్ళు అవుతున్నా...కాశ్మీర్ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్ సమస్యను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోలేమని ఆయన చెప్పారు. కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ఇమ్రాన్ స్వాగతించారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. మంగళవారం ఆయన ట్రంప్‌తో భేటి అయ్యారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో నాటి పాక్ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ కాశ్మీర్ సమస్యపై ఓ తీర్మానం చేసేందుకు అంగీకరించారని, ఆ తరువాత ఈ విషయాన్ని పట్టించుకోలేదని ఇమ్రాన్ తెలిపారు. కాశ్మీర్ సమస్యను పరిష్కరించేందుకు అమెరికా కీలకపాత్ర పోషిస్తుందని, ట్రంప్ పాత్ర కీలకంగా ఉంటుందని ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు. 130కోట్లమందికి సంబంధించిన కాశ్మీర్ సమస్యపై చర్చిస్తున్నామని, ఒకవేళ శాంతి కుదిరితే ఇరుదేశాలకు లాభాలే ఉంటాయని ఆయన పేర్కొన్నారు. శాంతియుత మార్గంలో కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకోవాలని తాను ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణాలో మల్కాజిగిరి కోర్టు సంచలన తీర్పు - కసాయి కొడుకుకి జైలు శిక్ష

హైదరాబాద్,హ్యూమన్‌రైట్స్,జూలై :- మల్కాజిగిరి కోర్టు సంచలనం తీర్పు తెలంగాణాలో సంచలన తీర్పునిచ్చింది. తల్లిని వేధించిన కసాయి  కొడుకుకి జైలు శిక్ష. తండ్రి చనిపోయిన తరువాత ఇల్లు కోసం తల్లిని వేదించిన కొడుకు అమిత్. వేధింపులు తట్టుకోలేక కొడుకుపై 2015లో నెరేడ్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి. విచారణ జరిపి అమిత్ మరియు అతని భార్యకు 2సంవత్సరాలు జైలు శిక్ష మరియు 10వేలు జరిమాన విధించిన మల్కాజిగిరి కోర్టు కన్న కొడుకే కోడలితో కలిసి తనను వేధిస్తున్నాడని అంతేకాకుండా నాఇంటి నుంచి నన్ను వెళ్ళగొడుతున్నారంటూ 70 సంవత్సరాల వృద్ధురాలు 2015 సంవత్సరంలో నేరేడ్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పట్లో తల్లి ఫిర్యాదు మేరకు కొడుకు అమిత్‌కుమార్ మరియు కోడలు శోబిత లావణ్యలపై నేరుడ్మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ మేరకు విచారణ జరిపిన కోర్టు ఈ రోజు వారిద్దరికి రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమాన విధించింది. నేరుడ్మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని హిల్ కాలనీలో నివాసం ఉండే ప్రేమ కుమారి 70 సంవత్సరాల వృద్ధురాలికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె, 2013 సంవత్సరంలో భర్త చనిపోయాడు. భర్త చనిపోకముందే పిల్లల వివాహాలు జరిపించాడు. ఎవరికి వారు వేరు కాపురాలు ఉంటున్నారు. భర్త చనిపోవడంతో పెద్ద కుమారుడు నుంచి తల్లికి వేధింపులు మొదలయ్యాయి. ముషీరాబాద్‌లో నివాసం ఉండే పెద్దకుమారుడు అమిత్‌కుమార్ భార్యతో సహా ఇంట్లోకి బలవంతంగా బయటకు పంపేందుకు రకరకాల ప్రయత్నాలు చేశాడు. అనారోగ్యంతో బాధపడుతున్న తల్లిని భార్యతో కలిసి కృరంగా హింసించడం మొదలుపెట్టారు. ఇది భరించలేని తల్లి2015 సంవత్సరంలో నేరేడ్మెట్ పోలీసులను ఆశ్రయించగా అప్పట్లో పోలీసుల కేసు నమోదు చేశారు. నాలుగు సంవత్సరాలు పాటు కోర్టులో నడిచిన కేసు ఈ రోజు తన తీర్పును వెల్లడించింది. పెద్ద కుమారుడు అమిత్‌కుమార్ మరియు కోడలు శోబిత లావణ్యలకు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు చెరో రూ॥10వేల రూపాయల జరిమానా కూడా విధించింది. ఈతీర్పును ప్రజలు స్వాగతిస్తున్నారు.

**ఇది కనీపెంచిన తల్లి దండ్రులను వేధించే పిల్లలకు గుణపాఠంగా చెప్పుకోవచ్చు.**

## ఆంధ్ర, తెలంగాణలో విలేఖరులు కావలెను

తెలుగు రాష్ట్రాలలో ఉన్న పాఠకులకు హ్యూమన్‌రైట్స్ సంబంధించిన అనేక వార్తా విశేషాలను అందిస్తూ, ప్రజల మన్ననలను పొందుకుంటున్న హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల పరిరక్షణ మాస పత్రికలో పనిచేయుటకు విలేఖరులు కావలెను.తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల వారీగా విలేఖరులు కావలెను.

**వివరాలకు :- హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాస పత్రిక ఎడిటర్ 8886614444**

## నెల్లూరులో జూదంపై ఉక్కుపాదం 11మంది అరెస్ట్

నెల్లూరు, హ్యూమన్‌రెట్స్,జూలై:- నెల్లూరు నగరంలో చిన్న చిన్న పనులు చేసుకునే వారే టార్గెట్‌గా కొనసాగుతున్న సింగిల్ నంబర్ లాటరీపై పోలీసులు దృష్టిసారించారు. రూపాయికి 8రూపాయిలు ఇస్తామని నమ్మించి కార్మికుల వద్ద నుండి లాటరీ పేరుతో కొనసాగుతున్న ఈ దోపిడీకి పోలీసులు అడ్డుకట్ట వేస్తున్నారు. చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో సింగిల్ నెంబర్ లాటరీ నిర్వహించే 11మందిని బుధవారం అరెస్ట్ చేశారు. ఎక్కువగా ఆటోడ్రైవర్లు,కూలీ పనులు చేసేవారిని ఆకర్షించి ఈ జూదంలోకి దించుతున్నారు. సింగిల్ నెంబర్ లాటరీపై నిఘా ఉంచిన చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సి.ఐ.శ్రీనివాసన్ దాని నిర్వహకులకు ముచ్చమటలు పోయిస్తున్నారు.

## నెల్లూరులో నకిలీ విలేకరులు 8 మంది అరెస్ట్

నెల్లూరు, హ్యూమన్‌రెట్స్,జూలై: -తాము విలేకరులమంటూ కొందరు, ఎస్పీ కార్యాలయం నుండి వచ్చిన పోలీసులమని కొందరు కలిసి అసాంఘిక కార్యాకలాపాలు నిర్వహించే వారిని బెదిరించి నగదు గుంజే ముఠాను నెల్లూరులోని దర్గామిట్ట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. వారితో పాటూ వ్యభిచార గృహం నిర్వహిస్తున్న మరో 4గురిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపించారు. జర్నలిజంతో సంబంధంలేని ఆ వ్యక్తులు వివిధ ఛానళ్ళ పేరుతో లోగోలు తయారుచేసి వ్యభిచార గృహంలోకి వెళ్ళి బెదిరించి 70వేలు వసూలుచేశారు. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలైనారు.

### మన పత్రిక

**హుమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ** అనే ఈ పత్రిక మనందరిది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జరుగుతున్న అన్యాయాలు, విధ్వంసాలు,దాడులు,మానభంగాలు,ఆరాచాకాలు,కులవివక్షతకు సంబంధించిన వార్తలు మీకు తెలిసిన వెంటనే మాకు తెలియజేయండి. మీ సమస్యలను మేము ప్రభుత్వం మరియు హుమన్ రైట్స్ కమీషన్ మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకొని వెళ్ళడమే కాక ఈ పత్రికలో వాటిని ప్రచురించి న్యాయం జరిగేలా కృషిచేస్తాము.

### రచనలకు ఆహ్వానం

హుమన్ రైట్స్‌పై వ్యాసాలు, కవితలు, కార్టున్లు,కథలు, ఆలోచింపచేసే కథనాలు, మరియు ప్రజలను చైతన్యవంతులను చేసే రచలనలకు ఆహ్వానము....(మా చిరునామా , కవర్ పేజీ చివరి పేజీలో క్రింద చూడగలరు)....మీ ఎడిటర్.

### పాఠకులకు గమనిక

ఈ పత్రికలో ప్రచురించే ప్రకటనలు, ప్రకటనల్లోని అభిప్రాయాలకు, మా ఈ పత్రికకు, యాజమాన్యానికి ఎలాంటి సంబంధం గాని, బాధ్యత గాని లేదు. ప్రకటనలను ప్రకటనలుగానే చూడగలరు. -ఎడిటర్

**గమనిక:** హుమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాస పత్రిక కేసులు తూ॥గో॥జిల్లా కోర్టు పరిధిలో మాత్రమే పరిష్కరించుకోవాల్సి ఉంటుంది -ఎడిటర్.





ఆంధ్రప్రదేశ్ లో హ్యూమన్ రైట్స్ కమీషన్ ను ఏర్పాటు చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో
రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ శ్రీ [illegible] గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది





HUMAN RIGHTS PROTECTION COUNCIL OF INDIA

HUMAN RIGHTS




ఆంధ్రప్రదేశ్ లో హ్యూమన్ రైట్స్ కమీషన్ ను ఏర్పాటు చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో
రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్ళడం జరిగినది













ఘనంగా జులై 21 ఆదివారం తణుకులో జరిగిన

హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహనా సదస్సు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY TALLURI PRASANNA KUMAR,
PRINTED & PUBLISHED AT TIMES PUBLICATIONS,#2-4-26, CHINDANAVARI STREET, PERRAJUPETA,KAKINADA-4,E.G.DIST,A.P. EMAIL: HUMANRIGHTSMP2016@GMAIL.COM